

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక
ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY
25 నయాపైసలు
15-5-57



"శాంతహే, ముక్తహే, హే అనంతపుణ్య
కరుణాఘన, కరాధరణీతల కళంక శూన్య."

బుద్ధజయంతి: వైశాఖ పూర్ణిమ [మే13]

సంవత్సర చందా
రు. 12-0-0
విడిపత్రిక 25న.పై.



సచిత్రవారపత్రిక
Founder : K. NAGESWARA RAO

సంపుటము 51
సంచిక 37
15-5-57

హేవిళంబి వైశాఖ బహుళ ద్వితీయ బుధవారం

విషయానుక్రమణిక



ముఖచిత్రం:
గౌతమీ పిక్చర్స్
"వేగుచుక్క"లో రాజసులోచన

బుడుగు టపా!

"బడిలో వడెయ్యి నన్ను" అని ఓరోజు బుడుగు అడిగేసరికి, బడి మూసేశాంగా అన్నారు మేష్టారు.

ఇప్పుడు బుడుగేం చేస్తున్నాడని అడుగుతూ చాలమంది 'బుడుగులూ', 'బాబాయిలూ', 'సీతలూ' ఉత్తరాలు వ్రాస్తున్నారు.

"రేపో, మాప్రోజులుకో" జవాబు ఇస్తానంటున్నాడు బుడుగు. ఆ జవాబు రాసిపెట్టడానికి ఎవరో ఒకర్ని వెతుక్కోవాలి కదూ మరి? అందుకే కొంత వ్యవధి. ఈలోపుగా బుడుక్కి వచ్చిన ఉత్తరాలలో కొన్ని వారపత్రిక పాఠకులకు పై వారంనుంచీ అందజేస్తాం.

వచ్చేవారమే మరొకటి!!

పనిదొరకని కుర్రవాడూ, పెళ్ళికాని ఆడపిల్లా ఈనాడు అందరికీ బరువే అంటారు..........

నేటి సమాజంలో నిరుద్యోగి స్థితినీ, అవివాహిత స్థితినీ నిరూపించే రేఖాచిత్రం. పై వారం ఆంధ్ర వారపత్రికలో చదవండి.

1857 మే, 10

"సిపాయిల తిరుగుబాటుకు ఒక ముఖ్య కారణము చెప్పుము," అని పరీక్షా పత్రంలో ప్రశ్న వేస్తే,

"ఇంగ్లీషువారు మన సిపాయిలకు తుపాకి తూటాల మొనలకు ఆవుకొవ్వును పంది కొవ్వును పూసి వాటిని కొరికి ఉపయోగించమని అడిగిరి. అందుకు సిపాయిలు ఒప్పుకొనక తిరుగుబాటు చేసిరి" అని సమాధానం రాస్తే, విద్యార్థికి మార్కులు పడేవి. ఇలా సంపాదించిన మార్కులతో భారతీయులు తెల్లదొరతనానికి క్లార్కులుగా పనిచేసేవారు.

అది సిపాయిల తిరుగుబాటు కాదనీ, భారత ప్రథమ స్వాతంత్ర్య సమరమనీ ఎవరో కొద్దిమందికి తప్ప, ఎవరికీ తట్టనే లేదు. తమ దొరతనాన్ని సమర్థించుకోడానికి తెల్లజాతి చరిత్రకారులు రాసిన చరిత్రనే ఆరోజుల్లో అందరూ నమ్మారు. ఇంగ్లీషువారు భారతదేశాన్ని పరిపాలించడం స్వలాభంకోసం కాదనీ, కేవలం వెనకబడి ఉన్న భారతీయుల్ని ఉద్ధరించడానికి, నాగరికత నేర్పడానికీ మాత్రమే అనీ ఇంగ్లీషు చరిత్రకారులు రాస్తే 'అవును నిజమే' అని ఆరోజుల్లో చాలామంది నమ్మారు. తమ పరిపాలనను సమర్థించే చరిత్ర పుస్తకాలనే బ్రిటిష్ ప్రభుత్వం పాఠశాలల్లో పఠనీయంగా చేసింది. అవి చదువుకుని అదే అసలు చరిత్ర అని మనపూర్వులు అనుకున్నారు.

ఆశ్చర్యమేమిటంటే, ఆరోజుల్లో అప్పటివారు అనుకుంటే అనుకున్నారు; కాని ఇప్పటికీ అదే అసలు చరిత్ర అని వాదించేవారు కొందరున్నారు. తెల్ల దొరతనం వెళ్ళిపోయి ఒక దశాబ్దమైంది. భారత ప్రథమ స్వాతంత్ర్య సమరం జరిగి శతాబ్దమైంది. ఇప్పటికీ తెల్లదొరతనం వలన కలిగిన లాభాలను వల్లెవేస్తూ కూర్చునే మేధావులున్నారంటే ఆశ్చర్యమే. నిజానికి రెండు వందలేళ్ళ బ్రిటిష్ పరిపాలన తరవాత కూడా దానివలన చాలెడు "లాభాలు" కలిగిన తరవాత కూడా, "వెనకబడి ఉన్న" భారత దేశం వెనకబడే ఉంది.

ఈ కారణం చేతనే మన పూర్వచరిత్రను, ముఖ్యంగా బ్రిటిషు పరిపాలన చరిత్రను తిరగ రాసుకోవలసిన అవసరం ఏర్పడింది. కేవలం సామ్రాజ్యవాద దృక్పథంతోగాని, కేవలం జాతీయ దృక్పథంతోగాని కాకుండా, సాధ్యమైనంత యథాతథంగా చరిత్రను లిఖించవలసిన సమయమాసన్నమైంది. భారత ప్రభుత్వం ఇందుకు పూనుకోవడం ముదావహమైన విషయం.

ఈ కార్యక్రమంలో ఒక భాగంగా, నూరేళ్ళ కిందట జరిగిన ప్రథమ విప్లవాన్ని గౌరవిస్తూ భారత ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు 15 వ తేదీ నుంచీ ఉత్సవాలు జరుపబోతోంది. నూరేళ్ళ కిందటి ఆ సంఘటనలను సిపాయిల తిరుగుబాటుగానే కాక, భారతజాతీయ ప్రథమ స్వాతంత్ర్య సమరంగా పరిగణించి ఆనాటి జాతీయ వీరులను గౌరవించబోతోంది.

జాతీయోద్యమం

ఈ మే నెల 10 వ తేదీకి ఆ సమరం ప్రారంభమై నూరేళ్లవుతుంది. 1857 మే 10 వ తేదీన మీరట్‌లో సిపాయిలు బ్రిటిషు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటు నెమ్మదిగా జాతీయోద్యమంగా విస్తరించింది. హిందువులు, ముస్లిములు అనే మతభేదం లేకుండా, బెంగాలీలు మహారాష్ట్రులు, తదితరులు అనే ప్రాంతీయభేదం లేకుండా ఈ ఉద్యమం సాగింది. జాతీయోద్యమం అంటే దేశంలో ఉన్న యావన్మందీ ఉద్యమంలో పాల్గొన్నారని అర్థం కాదు. అలా అందరూ పాల్గొంటే అనాడే ఆ ఉద్యమం జయించి ఉండేది. అయినప్పటికీ ఉద్యమము నడానికి తగినంత సమష్టి సంఘటనతో ఆ విప్లవం సాగిందనడంలో సందేహం లేదు కాని సుసంఘటితమైన బ్రిటిషు ప్రభుత్వాన్ని కూలద్రోయ దగినంత పటిష్ఠంగా, ఏకోన్ముఖంగా ఉద్యమం కొనసాగనందున అది విఫలం కాక తప్పలేదు. విఫలమైనంత మాత్రాన అది జాతీయోద్యమం కాకపోదు.

రివరెండ్ రాబర్ట్ మీక్ అనే ఒక రచయిత రాసిన దాని ప్రకారం "తిరుగుబాటు మొదట అనుకున్నట్లు పాక్షికమూ, స్థానికమూ కాదనీ, బ్రిటిషు ప్రభుత్వాన్ని పడగొట్టడానికీ, క్రైస్తవులను, క్రైస్తవమతాన్ని తరిమివేయడానికీ బాగా ఆలోచించి సమగ్రంగా విస్తృతంగా జరిపిన కుట్ర ఫలితమనీ" తెలుస్తుంది. విప్లవం జరపడానికి, యూరపియన్లను వధించడానికి ఒక ముహూర్తం నిర్ణయించబడిందనీ, కాని దానికిముందే మీరట్‌లో అనాలోచితంగా తిరుగుబాటు ప్రారంభం కావడంవల్ల కుట్ర అంతా బయటపడి యూరపియన్లు ముందే జాగ్రత్త పడ్డారనీ, పై రచయిత రాశాడు. దీనివల్ల ఈ తిరుగుబాటు విస్తృతమైన జాతీయోద్యమమని స్పష్టమవుతుంది.

సిపాయిలు తిరుగుబాటు చేయడానికి బ్రిటిష్ చరిత్రకారులు ఎన్నికల్లబొల్లి కారణాలు చెప్పినా అసలు కారణం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూలద్రోయాలనే కాంక్ష భారతీయులలో తీవ్రంగా వ్యాపించడమేనని ఎన్ని చారిత్రకాధారాలైనా చూపించవచ్చును. కనీసం ఒక బ్రిటిష్ చరిత్రకారుడు మాలిసన్ అనే అతడు ఈ యథార్థాన్ని అంగీకరించాడు: "1857 నాటి భారతీయుల తిరుగుబాటు" అనే గ్రంథంలో ఆయన ఇలా వ్రాశాడు:

"కొవ్వుపూసిన తూటాలను సిపాయిలకివ్వడం అంటూ జరిగితే, ఎక్కువ మందికి ఇవ్వలేదన్నది స్పష్టం. అటువంటి తూటాలను ఇంకా ఇవ్వకముందే, వాటిని నెపంగా చేసుకుని, ఎవరి తండ్రులు తాతలు ముత్తాతలు భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని నిర్మించడంలో సహాయం చేశారో వారే ఇంత భయంకరంగా తిరగబడడానికి ఏదో గుప్తమైన ప్రబలమైన కారణం ఉంటుంది...పరిస్థితినిబట్టి చూస్తే ఏవో ఇతరేతర కారణాలవల్ల ఈ ప్రజలకు వ్యక్తిగతమైన ద్వేషం కాక జాతివ్యాప్తమైన ద్వేషం, శత్రుత్వం కలిగిందని నాకు తోస్తుంది..."

ఆ "ఇతరేతర కారణాలను" కర్నల్ మాలిసన్ స్పష్టంగా పేర్కొనకపోయినప్పటికీ, వాటిని ఊహించడం కష్టం కాదు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని తరిమివేయాలనే మహాసంకల్పంతోనే ఆనాటి స్వాతంత్ర్య యోధులు కత్తి పట్టి రణరంగంలోకి ఉరికారు. ఆ కాలాన్ని బట్టి, పరిస్థితులనుబట్టి సామాన్యప్రజానీకంలో ఇప్పటంత స్పష్టంగా జాతీయ భావాలకు ఆకారం ఏర్పడిఉండకపోవచ్చు. ఆ ఉద్యమం తాత్కాలికంగా విఫలమైనప్పటికీ, దాని ప్రభావం సమసిపోలేదు. తరువాత కాలంలో ఆ స్వాతంత్ర్యోద్యమమే మరొక రూపంలో మళ్ళీ తలెత్తి, క్రమంగా విజృంభించి సామాన్య ప్రజానీకందాకా వ్యాపించి విజయవంతమైనది. ఒకప్పుడు తీవ్రంగా, మరొకప్పుడు మందంగా సాగినప్పటికీ, విరామం అనేది లేకుండా సాగిన భారత స్వాతంత్ర్య సుదీర్ఘ సమరం 1857లోనే ప్రారంభమైంది. ఆ ప్రారంభ సంరంభంలో పాల్గొన్న యోధులను ఈనాడు సంస్మరించడం ప్రతి భారతీయుని పవిత్ర కర్తవ్యం. ★

ఝాన్సీ లక్ష్మి

రావెళ్ల హనుమంతరావు

1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం గుర్తుకురాగానే, ప్రతి ఒక్కని హృదయంలోనూ మహారాణి ఝాన్సీ లక్ష్మీబాయి పేరు విద్యుల్లతవలె ధగధగ మెరుస్తుంది!

ఆమె భారత జాతి హృదయసింహాసనాన్ని శాశ్వతంగా అధిష్ఠించిన దివ్యతేజో విలసితమూర్తి. ఆనాడు విప్లవోద్యమానికి ఎంతో ఉత్తేజం కల్గించిన వీరరమణి. లోకమోహనమైన రూపము; శత్రుభయంకరమైన ధైర్యసాహసాలు, వయస్సునకు మించిన అద్భుత ప్రజ్ఞ కలిగిన ఈ వీరనారీమణి, తిరుగుబాటు ప్రారంభం కాగానే డాలు, బల్లెము చేబూని, ఉత్తమాశ్వము నెక్కి యుద్ధరంగంలో ప్రవేశించింది. పురుష దుస్తులు ధరించి, పురుషుల నతిక్రమించెడి శౌర్యంతో, ఆయుధ ధారిణి అయి యుద్ధం చేసింది.

ఆమె పవిత్ర చరిత్ర స్మరించి యుద్ధరంగంలో ఆమె అమోఘ సాహస కృత్యాలను గుర్తుకు తెచ్చుకొని అనేకమంది వీరయువకులు, వీరయువతులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు.

బాల్యము

1835, నవంబరు 16 న ఝాన్సీ లక్ష్మీబాయి, మోరోపంత్ తాంబే, అను మహారాష్ట్ర బ్రాహ్మణవీరునికి జన్మించింది. తల్లి పేరు భాగీరథీబాయి. సార్థకనాముడగు "బలవంతరావు" ఈమెకు తాత. వీరి వంశీయులంతా పీష్వాల సైన్యములో గొప్పగొప్ప సరదారులుగా పనిచేసి తమ అవక్రపరాక్రమాలతో చక్రవర్తులను మెప్పించుతూండే వారు.

చిన్నతనంలో ఈమె పేరు మనూబాయి. ఈమె మూడవఏటనే తల్లి చనిపోయింది; అందుచేత తండ్రివెంట తిరుగుతూండేది.

బాజీరావు దత్త పుత్రులైన నానా సాహేబు, రావుసాహేబులుకూడా బాలురే అయినందున ఈ వీరత్రయం నానావిధ వీర క్రీడలందారి తేరుతుండేవారు. ప్రాచీన శిక్షావిధానాన్ని అనుసరించి వీరు సమస్త యుద్ధకళల నభ్యసించారు. ఖడ్గప్రహారములో ఝాన్సీ లక్ష్మి అసమానపాండిత్యం గడించింది. అశ్వారోహణం, కందకాలను లంఘించడం, సైన్యవ్యూహాలను అతిచతురతతో అర్ధచంద్రాకారంలోను, ధనురాకారంలోను తయారుచేయడం మొదలగువాటిని చిన్నవయస్సులోనే నేర్చుకున్నది. ఈ సమయంలో ఝాన్సీరాజ్యంనుంచి తాత్యా దీక్షితుడను జ్యోతిష్కుడు బాజీరావు దర్శనమునకు వచ్చాడు.

మోరోపంతు తనకుమార్తె జాతకచక్రాన్ని జ్యోతిష్కునకిచ్చాడు. అతడా జాతకం జూచి "ఈమె ముందు ముందు రాజ్యలక్ష్మిని బడయగలదు" అని చెప్పాడు. ఈ సంగతి ఝాన్సీరాజ్యము ఏలుతున్న మహారాజా గంగాధరరావుకు తెలియ చేశాడు. 1842 లో మహారాజా గంగాధర రావు, మనూభాయిలకు అతివైభవంగా వివాహం జరిగింది.

ఝాన్సీరాజ్యం మొదటినుంచి వీరులకు పుట్టినిల్లు. అయినా దేశమంతటితో బాటు ఝాన్సీరాజ్యం పైన కూడా ఆంగ్లేయులకు కొంత అధికార మేర్పడింది. ఝాన్సీరాజ్యం పై సంపూర్ణాధికారం గంగాధరరావుకే వుండినప్పటికి మహారాజా ఖర్చుపై కొంత ఆంగ్లేయ సైన్యం ఝాన్సీరాజ్యంలో వుండాలనే షరతు పెట్టారు. దీనికి గంగాధర రావు సుమారు మూడులక్షల రూపాయలు ప్రత్యేకించాడు.

అప్పటికి ఖజానాలోవున్న ముప్పయి లక్షల రూపాయలు, తదితర సర్వాధికారాలు గంగాధరరావుకు వశపరిచారు. గంగాధర రావుకు పట్టాభిషేకం అతి వైభవంగా జరిగింది. మహారాజా గంగాధరరావు బుద్ధిశాలి; పరాక్రమవంతుడు; రాజకీయ దురంధరుడు. అతని పరిపాలనవల్ల త్వరలోనే ఝాన్సీలో లక్ష్మీబాయితో పాటు ధనలక్ష్మి రాజ్యలక్ష్మి కూడా దిన దినాభివృద్ధి చెందసాగినవి. ధనాగారాలు, రత్నభాండారాలు పూర్వ వైభవంతో విలసిల్లినవి.

అశ్వికదళం పెంపొందింది. మదపుటేనుగు లనేకం తెప్పించబడ్డాయి. చతురంగ బలాలతో రాజ్యం కట్టుదిట్టం అయింది. మరఫిరంగుల తయారీకి నాలుగుకర్మాగారాలు ఏర్పడినవి.

ఇలావుండగా మహారాణి లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించడం, మూడు నెలలు నిండకపూర్వమే ఆ బాలుడు చనిపోవడం, జరిగింది. గంగాధరరావుకు ఇదొక గొడ్డలిపెట్టుగ పరిణమించింది. పుత్రవియోగ దుఃఖం అతడు భరించలేకపోయాడు. విచారంతో మనోవ్యాధితో కృంగి, కృశించి పోయాడు. గంగాధరరావుకు బ్రతుకుమీద ఆశ సన్నగిలింది.

తన రాజ్యంలోవున్న పెద్దలందరిని పిలిపించాడు. తనకుటుంబానికి చెందిన వాసుదేవ వల్కార్ అనువానికి ఆనందరావనే కుమారుడున్నాడు. అతడిని దత్తత చేసుకోవాలనే కోరిక తనకున్నట్లు తెలియ చేశాడు. వెంటనే దత్తతహోమానికి తగిన ఏర్పాట్లుచేశారు. ఆనందరావుకప్పుడయిదేండ్ల వయస్సు. దత్తతసమయంలో ఆనందరావుకు దామోదరరావు అని నామకరణం చేశారు. దత్తత మహోత్సవాన్ని తిలకించడానికి ఇంగ్లీషు అధికారులుకూడా వచ్చారు.

1853 నవంబరు 21 న గంగాధరరావు స్వర్గస్థుడయ్యాడు. అప్పటికి ఝాన్సీవయస్సు 18 సంవత్సరాలు. దామోదరరావు దత్తతను గవర్నర్ జనరల్ అంగీకరించలేదు. ఆంగ్లేయ ప్రభుత్వాధికారులు 1854 మార్చి 2 న ఝాన్సీరాజ్యాన్ని బ్రిటిష్ సామ్రాజ్యంలో కలిపివేసుకుంటూ ఒక ప్రకటన చేశారు.

"...ఇదం క్షాత్రం"

పుత్రశోకం, భర్తృవియోగం, రాజ్యనాశనం—లక్ష్మీబాయి కన్నో కష్టాలు దాపురించాయి. ఝాన్సీ రాజ్యాన్ని బ్రిటిష్ పొలిటికల్ ఏజెంటు పరిపాలిస్తున్నాడు. పొలిటికల్ ఏజెంటు ఆజ్ఞానుసారం లక్ష్మీబాయి ఝాన్సీ కోటవిడిచి పట్టణంలోనున్న రాజమహాలులో నివసించవలసి వచ్చింది.

ఝాన్సీ రాజ్యంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గండ్రగొడ్డలి తన పనిని ప్రారంభించింది. ఝాన్సీ సైన్యాన్ని తొలగించడం,

వారి స్థానంలో తెల్ల సైన్యాన్ని ఏర్పరచడం రోజులలో జరిగిపోయింది.

ఇంత జరుగుతూన్నప్పటికీ, ఝాన్సీ లక్ష్మీబాయి ఆంగ్లేయులు సత్యప్రియులని నీతిమంతులనీ మొదట నమ్మింది. తనకింకా ఏదో న్యాయం కలుగుతుందని విశ్వసించింది. అందుచేతనే ఉమేష్‌చంద్రబెనర్జీ అనే వకీలును, మరొక యూరపియన్ అధికారిని లండన్ నగరానికి పంపించింది. కోర్టు ఆఫ్ డైరెక్టర్లవద్ద, తన తరఫున నివేదికనిచ్చి వాదించమన్నది. వీరికి 60,000 రూపాయలు ఇచ్చింది. కోర్టుఆఫ్ డైరెక్టర్లుకూడా ఝాన్సీ రాజ్యాన్ని దిగమింగడానికే నిశ్చయించుకున్నారు.

ఝాన్సీ లక్ష్మికివున్న చిట్టచివరి ఆశ గూడా అడియాశ అయింది! ఇదంబ్రాహ్మ్యమిదంక్షాత్రం" ఆమెలో బ్రాహ్మణతేజం, క్షాత్రతేజం రెండూ దినదినాభివృద్ధి జెందుతూ వచ్చాయి. స్వరాజ్య సంపాదనాభిలాష ఝాన్సీ హృదంతరాళంలో రేయింబవళ్ళు జాజ్వల్యమానంగా ప్రజ్వలించ సాగింది. అట్లా అని వెంటనే తిరుగుబాటు ప్రారంభించలేదు. ఆంగ్లేయుల బలం అపారం. అందుచేత ఆమె క్షాత్రతేజాన్ని తాత్కాలికంగా తగ్గించుకుంది.

ప్రతిరోజూ ప్రాతఃకాలం బ్రాహ్మీముహూర్తాన మేల్కొని నాలుగ్గంటలయ్యేసరికి స్నానాదికాలు పూర్తిచేసుకునేది. ఎనిమిది గంటలవరకు పూజాగృహంలో పూజలు చేసేది. తరువాత, రాజమందిరం చేరి గుర్రపుస్వారీజేయడం, తిరిగి స్నానం, భోజనము, విశ్రమించడం, రామకోటి వ్రాయడం రాత్రి 8 గంటలవరకు పురాణం వినడం ఇదీ కార్యక్రమం.

ఇవే నిత్యకృత్యములుగా ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం గడచిపోతోంది. ఇట్టి సమయంలో దత్తతపుత్రుడైన దామోదరరావుకు ఉపనయనం జేయవలసి వచ్చింది. దామోదరరావు పేరనున్న ధనంలో ఒక లక్ష రూపాయలు ఉపనయనం ఖర్చులకిమ్మని ఆంగ్లేయాధికారుల నడిగింది. వారందు కంగీకరించలేదు. పుండుమీద కారం జల్లినట్లుగా లక్ష్మీబాయి హృదయం భగ్గుమని మండింది.

కాలచక్రం తిరిగిపోతోంది. రెండు సంవత్సరాలు గడచిపోయాయి. పారతంత్ర్య బాధలనుభవించుతూన్న భారతీయులకు దినమొక యుగంగా వుంది. డల్‌హౌసీ మాత్రం రాజ్యాలు కలుపుకోడానికి కాలం చాలక పరితపిస్తున్నాడు. అతడు 1856లో ఇంగ్లండుకు వెళ్ళిపోయాడు, గవర్నరు జనరలుగా లార్డ్ కానింగ్ వచ్చాడు.

దేశంలో అన్ని మూలలా ఆంగ్లేయుల పట్ల అసంతృప్తి ప్రజ్వరిల్లుతోంది. హిందూ-మహమ్మదీయ సైనికులకు ఆవు కొవ్వు, పందికొవ్వులతో తయారు చేయబడిన తూటాల నిస్తూన్నారు. వాటిని నోటితో కొరికి వాడవలసి వస్తున్నది.

సంస్థానాధీశులు, జమీందారులు, సైనికులు, ప్రభుత్వోద్యోగులు, వర్తకులు, రైతులు, చేతివృత్తుల వారు ఇత్యాది అన్ని వర్గాలలోనూ, బ్రిటిష్ ప్రభుత్వంపై ద్వేషాగ్ని ప్రజ్వరిల్ల సాగింది. బెంగాలులో విప్లవం బయలు దేరింది. ఒక దాని తరువాత మరొకటిగా సైన్యస్థావరాలన్నింటినీ స్వాధీన పరచుకుని దేశమంతా విప్లవ జ్వాలలను రగుల్కొల్పింది బెంగాల్ సైన్యమే. గ్వాలియరు, కోటా, భోపాలు, మాళ్వా, జోధపూరు, మధ్యపరగణాలకు చెందిన సిపాయిలనేక మంది విప్లవ సైనికులుగా మారిపోయారు. ఢిల్లీ, మీరట్, రోహిల్‌ఖండ్, ఆగ్రా, కాశీ, అలహాబాద్-పాట్నా, నాగపూరు-అజ్మీరు మొదలుగాగల ప్రదేశాలలో సిపాయిలు - ప్రజలు స్వతంత్ర సైన్యంలో కలసిపోయారు.

స్వతంత్ర సాధనకు వివిధ ప్రాంతాలలో వున్న భారతీయ సైనికులు ఎర్ర కలువ పూవులతో ప్రజలు గోధుమ రొట్టెతో ప్రమాణాలు చేసి, శపథం పట్టారు. అందరూ తిరుగుబాటుకు కావలసిన ప్రయత్నాలు చేసుకున్నారు. 1857, మే 31న తిరుగుబాటు లేవదీయాలని సంకల్పించుకున్నారు. హైదరాబాదు, మైసూరు, బరోడాలలోని సైనికులు మాత్రం తిరుగుబాటుకు దూరంగా వున్నారు.

తిరుగుబాటు దేశమంతటా ఒకేసారి జరగలేదు. మీరట్‌లో 1857, మే 10న తిరుగుబాటు ప్రారంభమైంది. అక్కడ విప్లవకారులు బ్రిటిష్‌వారి నందర్ని హతమార్చారు. వెంటనే ఢిల్లీకి బయలుదేరారు. అయోధ్య, రోహిల్‌ఖండ్, బుందేల్‌ఖండ్, సాగర్, నర్మదా రాష్ట్రాలలో ప్రజాసామాన్యమంతా విప్లవ పోరాటంలో పాల్గొన్నారు. పశ్చిమ బీహారు, పాట్నా, ఆగ్రా, మీరట్ ప్రాంతాలలో సిపాయిలు, ప్రజలంతా ఒకేసారి తిరుగుబాటు చేశారు.

ఈ విప్లవ వార్త దేశమంతటా తెలిసిపోయింది. ఝాన్సీరాజ్యానికిగూడా తెలిసింది. అక్కడ బెంగాలు కాల్బలదళము, అశ్వికదళాలు వున్నవి. ఒక ఫిరంగిశాల వున్నది. ఈ సేనలకు ముఖ్యాధికారి "కెప్టెన్ డన్‌లప్" అనే ఆంగ్లేయుడు. 1857 మే 30 వరకు అక్కడ ఎలాంటి విప్లవ చిహ్నాలూ లేవు. ఆంగ్లేయాధికారులు చాలా జాగ్రత్తగా వుంటూన్నారు. అలావుండగా జూన్ 4న, ఝాన్సీలో విప్లవ పోరాటం ప్రారంభమైంది. ఝాన్సీలో కూడా విప్లవ పతాక ఎగురవేయబడింది.

కోటలో యుద్ధసామగ్రిఖజానాలో ధనం అంతా విప్లవ వీరుల స్వాధీనమైపోయింది. కోట రక్షించే సైనికులంతా విప్లవంలో చేరిపోయారు! ఆంగ్లేయులు తమ డేరాలు వదలివేసి పట్టణానికి పారిపోయారు. పై అధికారులకు తెలియజేసి మరికొంత తెల్ల సైన్యాన్ని తెప్పించుకున్నారు. మరసటి రోజు ఆంగ్లేయ సైనిక ముఖ్యాధికారులు డన్‌లప్‌తో సహా కవాతు స్థలానికి వెళ్ళారు. అక్కడ వున్న 12వ పటాలం సిపాయిలు వారిని తుపాకులతో కాల్చి చంపివేశారు.

ఝాన్సీ సైన్యాధికారి డన్‌లప్ హతుడైన తరువాత, విప్లవకారులు మరింత విజృంభించారు. అనేకమంది ఆంగ్లేయులను చంపి

చేశారు. ఆంగ్లేయ సామ్రాజ్య రవి ఝాన్సీలో అస్తంగతుడయ్యాడు. ఆంగ్లేయుల ప్రభ అక్కడ అప్పటికి అంతరించింది. ఉత్సాహంతో, ఉద్రేకంతో, ఉప్పొంగిపోతూన్న విప్లవకారులు ఉరుకులు – పరుగులతో ఢిల్లీ దిశగా బయలు దేరారు.

రాణీ లక్ష్మి

మహారాణి లక్ష్మీబాయి ఝాన్సీ ప్రదేశమంతటినీ తన స్వాధీనంలోకి తీసుకుంది. ఝాన్సీలో వున్న గొప్ప గొప్ప సరదారులను, జాగీరుదారులను తదితర పెద్దలను పిలిపించి, రాజమహాలులో పెద్ద దర్బారు చేయించింది. దివాన్ జవాహర్ సింహ్, దివాను దిలీప్ సింహ్, దివాన్ రఘునాథ సింహ్ మొదలైన సరదారులంతా వచ్చి లక్ష్మీబాయికి ప్రణామం చేశారు.

బ్రిటిష్ వారు నాశనంచేసిన కోటలోని పాతఫిరంగుల నన్నింటిని లక్ష్మీబాయి తిరిగి బాగుజేయించింది. వాటిని కోట బురుజులపై కెక్కించింది. గుండ్లు తయారుజేసే కార్ఖానా ఒకటి ఏర్పాటు చేయించింది. ఒకనాటి ప్రాతఃకాలం మహారాణి దివాన్ జవాహర్ ను పిలిపించి, అతడి ముంజేతికి రణకంకణం కట్టి సేనాధిపతిగా నియమించింది.

లక్ష్మీబాయిగూడా యోధవేషం ధరించింది. శిరోవేష్టమును జుట్టి, పటకాకు కత్తి వ్రేలాడగట్టింది. కంఠసీమలో ముత్యాల హారం ధరించింది. కోటబురుజుల పైకెక్కి పీష్వాల కాలంనాటి ప్రాచీనజెండా ఎగుర వేసింది. మహారాణి లక్ష్మీబాయి అతి చాకచక్యంతో ఝాన్సీరాజ్యం పరిపాలించుతోంది. రాజ్యంలో శాంతి ఏర్పడింది. రాజ్యభారం పైబడనంతవరకు ఆమె గుణగణములేవీ అంతగా బహిర్గతం కాలేదు. ఇప్పుడామె అద్భుత సద్గుణ సంపత్తి సమస్త లోకానికీ వెల్లడైంది.

బ్రిటిష్ ప్రభుత్వాధినేతలు ఝాన్సీరాణిని ఓడించవలెనని, పాశ్చాత్య రణభూములందు పేరెన్నికగన్న యుద్ధకళావిశారదుడగు "సర్ హ్యూగ్' నకు సైన్యాధిపత్యం ఇచ్చి తమ ప్రచండసైన్యాలను ఝాన్సీ పైకి పంపించారు. బొంబాయి, హైదరాబాదు కాల్బలదళాలు, అశ్వదళాలు, భోపాలసైన్యం, మదరాసు సైన్యం ఇవన్నీ సర్ హ్యూగ్రోజ్ కు సాయంగా వచ్చాయి.

సర్ హ్యూగ్రోజ్, జనరల్ విట్లాక్ ల నాయకత్వాన బయలుదేరిన ఆంగ్లేయ ప్రభుత్వ సేనావాహినులు మెల్లిదిగా నర్మదానదికి ఉత్తరభాగానవున్న ప్రదేశం అంతటినీ స్వాధీనం చేసుకున్నాయి. తరువాత ఝాన్సీ పైకి దండయాత్ర సాగించాయి.

1858 మార్చి 19 నాటికి ఝాన్సీ కి 14 మైళ్ళ దూరంలోగల చంఛనపురమను గ్రామానికి ఆంగ్లేయసైనికాధికారులు చేరుకున్నారు. మరుసటిరోజు ఉదయం 7 గంటలకే హ్యూగ్రోజ్ తన సేనను తీసుకొని ఝాన్సీ సమీపానికి చేరుకున్నాడు.

ఝాన్సీ యుద్ధము

స్వజాతి విద్రోహులగు హైదరాబాద్, మైసూరు, బొంబాయి, మదరాసు రాజ్యాధికారులు, వారి సిపాయిలు ఇంతకు పూర్వం నుంచి ఆంగ్లేయులకు సాయం చేస్తూనే వున్నారు. ఇప్పుడు ఝాన్సీయుద్ధం వచ్చే సరికి మహారాజా సింధియా, టెహర్-టీకమ్ గఢ్ మొదలైనరాజులు ఆంగ్లేయులకు సర్వ విధాలా సాయంజేయసాగారు. ఈ సమయంలో లక్ష్మీబాయి తానే సేనాధిపత్యం వహించింది. స్త్రీలనేకులు రాణితోబాటు నడుములు బిగించారు. 24 మార్చి ఉదయం "ఘనగర్జన" అనే ఫిరంగి కాల్చబడింది!

తరువాత భయంకరసంగ్రామం జరిగింది. ఇరువైపులావున్న యోధులంతా తమ తమ యుద్ధచాతుర్యం ప్రదర్శించారు. ముప్పయి, నలభై శేర్ల బరువున్న ఫిరంగిగుండ్లు కణ కణ మండుతూ అగ్నిగోళాలవలె ఝాన్సీ కోట నుంచి శత్రువులమీదికి ప్రేల్చబడ్డాయి. ఆంగ్లేయులు తమదగ్గరవున్న దూరదర్శినీ యంత్రముతో కోటలోని విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. కోటలోని మంచినీటివసతులపై గుండ్లవర్షం కురిపించసాగారు. ఏప్రిల్ 3-వ తేదీనాటికి, ఝాన్సీని స్వాధీనంచేసుకోవాలనే కృతనిశ్చయంతో ఆంగ్లేయులు కోటను నాలుగువైపులా ముట్టడించారు. కోటపై గుండ్లవర్షాన్ని కురిపించారు. కోట ప్రధాన ద్వార రక్షకుడగు కుంవర్ ఖుదాబక్ష్, ప్రధానఫిరంగుల కధిపతియగు గులాం గౌస్ ఖాన్ అను సర్దారులు చనిపోయారు. తెమ్మదిగా ఝాన్సీకోట శత్రువశమైంది.

మహారాణీ ఝాన్సీలక్ష్మీబాయి వెంటనే పురుష వేషము ధరించింది. ఆ రాత్రే దత్త పుత్రుడైన దామోదరుని వీపుకుకట్టుకొని, కోటగోడమీదనుంచి ఏనుగుపైకి దూకింది. తరువాత తన ప్రాణతుల్యమగు "వెల్లగుర్రం" ఎక్కి పయనం సాగించింది. ఆమె వెంట 15 మంది సిపాయిలు మాత్రమే వున్నారు. వారు "కాల్పి" వైపు వెళ్ళారు. కాల్పికి వెళ్ళిన తరువాత, రాణి లక్ష్మీభాయి, రావుసాహెబు తాంతియాతో పేలు కలసి మాట్లాడుకున్నారు. చాందానవాబు, శాహగఢరాజు బానాపూరురాజు తదితర విప్లవనాయకులు-కాల్పిలో వున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ సేనావాహినులు కాల్పినిముట్టడించాయి. విప్లవకారులొక్కసారిగా ఆంగ్లేయసైన్యంపై బడ్డారు. ఇరుపక్షాలమధ్యా భయంకరమైన యుద్ధం జరిగింది. చివరకు విప్లవకారులకే అపజయం కల్గింది. మే 24 న కాల్పి ఆంగ్లేయుల వశమైంది.

రావుసాహెబు, చాందానవాబు, తాంత్యాతోపేలు ముందు చేయవలసిన కర్తవ్యాలనుగురించి దారీ తెన్నూ కనుపించక పోవడంతో ఏమి చేయడానికీ తోచక దీర్ఘాలోచనలతోనూ, నిరుత్సాహంతోనూ కాలాన్ని గడుపుతున్నారు. ఆంగ్లేయులు అదేపనిగా తరుముకువస్తున్నారు. ఈ సమయంలో కాలాన్ని వృధాచేయడం పొరబాటని గుర్తించిన లక్ష్మీబాయి వారితో ఇలా అన్నది:

"గతచరిత్రలో శౌర్య, ప్రతాపాలు

(12-వ పేజీ చూడండి)



భాగ్యశాలిని

౧

"అమ్మా! ధర్మంతల్లీ!"

శ్రావస్తీనగరంలో రత్నవర్ధన శ్రేష్ఠిభవంతి ప్రాంగణంలో నిలబడిన ఒక బిచ్చకత్తె అలాగే రెండు, మూడు మారులు గొంతెత్తి పిలిచింది.

"భోజనాలవేళ ఇప్పుడు బిచ్చం వెయ్యడానికి వీలులేదుపో!"

గట్టిగా కసిరికొట్టాడు భవంతి వీథి గుమ్మంలో నిలబడిన ద్వారపాలకుడు.

నిజానికప్పటికి రత్నవర్ధన శ్రేష్ఠి భవంతిలోని వారందరు సుష్టుగా భోజనాలు ముగించారు.

శ్రేష్ఠి ప్రాసాదం పైఅంతస్తులో సుఖంగా హంసతూలికా శయ్యకానుకుని కూర్చుని ఆ బిచ్చకత్తెవైపలవోకగా చూచాడు.

ద్వారకుపాలకుడు బిచ్చకత్తెవైపు గుర్రుమిచూచి మళ్ళీ గట్టిగా కసిరాడు. తిరిగి ఆమె అతన్ని బతిమాలుకుంది:

"మా ప్రాణాలకీ మాయదారి కొటకం దాపరించరించడం మూలాన మేమిలాగపట్టెడన్నంకోసం పాకులాడవలిసిన అవస్థపట్టింది బాబూ! లేకపోతే మేమింతగా ప్రాధేయపడతామా? మేమెప్పుడైనా మీ గుమ్మంముందు నిలబడి ఇలాగ దేవురించామా? ...పోనీ ఈ పసివాళ్ళకైనా పట్టెడన్నం పెట్టించండి!"

పసివాళ్ళనిద్దరినీ ముందుకు నెట్టి ద్వారపాలకుని వైపతిజాలిగా చూసింది భిక్షుకి. దానితో అతడు తన అధీకారానికి గట్టి దెబ్బ తగిలిందని అహంకరించాడు:

"ఇన్నిమారులు చెప్పినా నామాట కెదురుగుండా నిర్భాగ్యురాలు!"

అనుకుని ఆమె మీద విరుచుకు పడ్డాడు:

"నీకు కాదూ! చెప్పేదీ? పో! పో!

భవంతి ద్వారం దభాలున మూసివేసి లోపలికి వెళ్ళిపోయాడా ద్వార పరిచారకుడు.

"పోనీలే! బాబూ! ఇంత మాత్రానికింత కోపమెందుకు నాయనా! వెళ్ళిపోతానులే!

ఒక్క చిరునవ్వు నవ్వి ఆమె ఆపసివాళ్ళనిద్దరినీ వెంట బెట్టుకొని మిట్ట మధ్యాహ్నం మండుటెండలో మరి ఒకభవంతి ద్వారం దగ్గిరికి వెళ్ళిపోయింది.

శ్రేష్టిభవంతి పైఅంతస్థులో ఆపసోపాలు పడుతూ ఆమె చిరునవ్వునవ్విన తీరు తలుచుకుని కొంచెం మనసపడ్డాడు.

సామాన్యంగా యాచకులు మెడపట్టుకుని గెంటేనా చూరుపట్టుకుని వేళ్ళాడతారు. ఒకపటాన మరి విడిచిపెట్టరు! ముష్టి వెయ్యకపోతే అనేకవిధాల శాపనార్థాలు పెట్టందే మరి అక్కడనించి కదలరు.

తీరాపీ అవి గడ్డు కరువుగోజులు. ఆపిల్లలిద్దరు ఆకలితో నకనక లాడుతున్నారు. అయినా ఆబిచ్చకత్తె పరుషంగా పల్లెత్తు

ప్రాచీన గాథాలహరి

పి. గణపతిశాస్త్రి

మాటయినా అనలేదు. పైగా లీలగా ఒక్క చిరునవ్వునవ్వి అక్కడినించి వెళ్ళిపోయింది.

ఆధోరణి చూచి ముష్టెత్తు కోవడం ఆమెకంతగా అలవడలేదని శ్రేష్ఠి గ్రహించుకొన్నాడు. ఆమె వెళ్ళిపోయాక ఆపసివాళ్ళిద్దరికీ పట్టెడన్నం పెట్టించాలని అనుకోకపోలేదు. అంతలోనే పరిచారకుడు దభాలున ఆ భవంతి తలుపుమూసివెయ్యడము, ఆమె వెంటనే అక్కడినించి వెళ్ళిపోవడము జరిగిపోయాయి.

శ్రేష్ఠి ఉసూరుమని ఒక వేడి నిట్టూర్పు విడిచి పెట్టాడు:

"దేశంలో ద్వాదశ వర్షక్షామమే పట్టుకున్నట్టుంది. ఎంతమందికని ముష్టి వెయ్యగలం! మేము మాత్రం సంసారులం కామా!

ఇంతకీ ఎవరి ప్రారబ్ధాని కెవరు కర్తలు! అంతా ఆపరమేశ్వరలీల!"

మనస్సులో ఒకమారు పరమేశ్వరధ్యానం చేసుకుని ఆవిధంగా సమాధాన పడ్డాడు శ్రేష్ఠి.

అయినా అతని మనస్సులో చూచాయగా కొంచెం కించ కలగకపోలేదు. సింహద్వారపాలకుణ్ణి పిలిచి నెమ్మదిగా అడిగాడు:

"ఇందాకా నీవు పంపించి వేసిన ఆ బిచ్చకత్తె నెక్కడో కొంచెం లీలగా చూచినట్టే ఉందే!"

"అవును బాబూ! ఈ అమ్మ ఈ ధన్యనే బిచ్చానికి బయలుదేరింది. పూర్వం మన పశువుల కొట్టంలో పనిచేసిన పెద్ద గొల్లకూతురు సుప్రియ. తెల్లారి లేచింది మొదలు ఊరంతా ముష్టివాళ్ళే! ఎంతమందికని ముష్టి వెయ్యగలం!"

"అవునుగాని ఆ పసివాళ్ళెవరు?"

"ఎవరో దిక్కు మొక్కు లేకుండా వీధులమ్మట తిరిగే పసివాళ్ళు నిద్దరిని వెంట బెట్టుకుని ముష్టికి బయలుదేరి ఉంటుంది. తనొక్కత్తే వస్తే ముష్టి వెయ్యరని భయమేమో!"

"పోనీ పట్టెడన్నం పడవేయించలేకపోయావా? చేత్తో లేదంటే పోయేదిగా."

"ఎంతమంది కని వెయ్యగలం బాబూ! తెల్లవారింది మొదలు పొద్దస్తమానము ఒకటే కాకిగోల!"

"నిజమే మరి! పైగా ఈ ఏడాది ఈ వల్లమాలిన కరువొకటి వచ్చిపడింది! ఎంతమందికని వెయ్యగలం!"

అంటే అంటనట్టుగా నిట్టూర్చాడు శ్రేష్ఠి. అప్పటికి తన మీద విరుచుకు పడబోయే నింద తప్పిపోయిందిగదా, అని చల్లచల్లగా అక్కడినించి జారుకున్నాడు పరిచారకుడు. శ్రేష్ఠి మళ్ళీ నిట్టూర్చాడు.

రత్నవర్ధనుడు శ్రావస్తీనగరంలో అంతటా బాగా పేరుమోసిన పెద్ద శ్రేష్ఠి. రత్న వ్యాపారంలో రెండుచేతులా డబ్బు గడిం

భాగ్యశాలిని

వాడు. కలిగిన నలుగురు కొడుకులు చేతి కందివచ్చి అతనికి చేదోడు వాదోడుగా ఉన్నారు. భవంతి అంతా మనమలతోను మునిమనమలతోను కలకల లాడుతూంది. శ్రేష్ఠి అన్ని విధాలా అదృష్టవంతుడే! అతని కేలోటులేదు. కాని పాపం అతని కెప్పుడు సుఖం మనేది లేదు. ఎప్పుడు ఏదో ఒక బెంగ, దిగులుపట్టుకుని పీడిస్తూంటాయి.

ఆ నలుగురు కుమారుల్నీ తనంతటి గొప్ప వారిని చెయ్యాలని అతనికొక తహతహ. ఇంతా కష్టపడి ఆర్జించిన ఈ ఐశ్వర్యం అంతా ఏ క్షణంలో ఏమైపోతుందో ఇంకొక బెంగ! పైగా ఆ కరువురోజుల్లో శ్రావస్తీ నగర పరిసరాల్లో బందిపోటుదొంగలు కొందరు విచ్చలవిడిగా తిరుగుతున్నారని ఒక కబురు వ్యాపించింది. అది విన్నప్పటినుంచీ అతనికింక నిద్రపట్టడమే గగనమైపోయింది. ఒకవేళ తెల్లవారవేళ కొంచెం కొడి కునుకుపట్టినా బందిపోటు దొంగలు భవంతిలో పడి తన ధనాలన్నీ దోచుకుపోతున్నట్టు కలవచ్చేది! గడిచిన రాత్రి అంతా అతనికొక్క కునుకు పట్టలేదు.

ఆ దిగులుతో తనివాని ఆవేద లేవో ఆలోచిస్తూ సతమతమైపోతున్న శ్రేష్ఠికి సుప్రియ పెదవులపై మెరిసిన చిరునవ్వు విచిత్రంగా స్ఫురించింది.

"ఇంత ఉన్నవాళ్ళకు ఈ దిగుళ్ళెన్ని! లేనివాళ్ళలాంటి వాళ్ళైనా చూచి హాయిగా నవ్వుకుంటారు! వాళ్ళకేం!"

అలాగ ఏదేదో ఆలోచిస్తూ ఏదో [illegible]. ఆ చింతాభారంతో అతని కెలాగో అలాగ ఒక చిన్న కును[illegible] పట్టింది.

2

మిటమధ్యాహ్నం దాటింది. [illegible] పనివాళ్ళిద్దరికినీ వెంటబెట్టుకొని తన [illegible] కానికి తిరిగివచ్చింది.

అది శ్రావస్తీనగర పరిసరంలో ఒక [illegible] మర్రినీడలో కట్టిన కుటీరం. సుప్రి[illegible] ఆకుటీరంలో ప్రవేశిస్తూనే తండ్రికి, [illegible] వాళ్ళకు ఇంత అన్నంపెట్టి మిగిలిం[illegible] తానుతిని మర్రినీడలో రాలిన పండు[illegible] లలో మేనువాల్చి హాయిగా ని[illegible] ఆమె తండ్రి అంతకుపూర్వమే [illegible] ఒకమూల కునికిపాట్లు పడుతు[illegible] న్నాడు. పనివాళ్ళిద్దరు మర్రి[illegible] రులు వేస్తున్న కుకపిల్లలతో [illegible] లాడడం మొదలుపెట్టారు.

[illegible]

అతడంతకు పూర్వం రత్నవర్ధనుని గోష్ఠంలో పనిచేస్తూ తనకున్న చిన్నకొండ్ర కొస్తా దున్నుకుంటూ కాలక్షేపం చేసేవాడు. క్రమంగా పెద్దతనం పైబడినకొద్దీ అతనికా కొట్టంలో పనిచెయ్యడం బాగా బరువనిపించింది. కొంతకాలంనించీ ఆ పని మానేసి తనకున్న కొండ్ర దున్నుకుంటూ కాలక్షేపం చేశాడు. కాని అనావృష్టితో ఆ కొండ్ర కూడా బీడుపడిపోయింది.

ఇక గత్యంతరం లేకతత్వాలు పాడుకుంటూ శ్రావస్తీ నగరవీధుల్లో యాయవారం ప్రారంభించాడు. మండు వేసగి చండ్ర నిప్పులు చెరగడం ప్రారంభించేసరి కతని శరీరంలో మిగిలిన జవసత్వాలన్నీ ఉడిగిపోయాయి. క్రమక్రమంగా కాలు కదపలేని స్థితి గూడా ఏర్పడింది. ఆ పరిస్థితులలో ఇక సుప్రియ ఒకత్తే అతనికండగా నిలిచింది.

ఆమె కప్పటికి పదేనిమిదేళ్ళు నిండాయి. ఆ పిల్లనొక అయ్యచేతుల్లో పెట్టి సుఖంగా ఈ లోకయాత్ర చాలించాలని తండ్రి సంకల్పం. కాని అఏటి కాటకం వల్ల అతని కాపూట గడవడమే గగనమై పోయింది. పెళ్ళిమాట తలపెట్టడానికిక వ్యవధి ఎక్కడిది? అతడు మంచం పట్టడాని కదికూడా ఒక కారణమే.

కాని చిన్నప్పటి నించీ సుప్రియకా చింతలేవీ పట్టనేలేదు. తల్లి ఆమెకు బాగా చిన్నతనంలోనే ఇహలోకయాత్ర చాలించింది. అప్పటి నించీ తండ్రే ఆమె నల్లారుముద్దుగా పెంచి పెద్దదాన్ని చేశాడు.

సుప్రియ ఎప్పుడు కలకలలాడుతూ నవ్వుతూ పేలుతూంటుంది. ఎప్పుడైనా ఒకప్పుడైశ్వర్య భోగభాగ్యాలు చవి చూచిన వారికి తమ భవిష్యత్తును గురించిన మథన బయలుదేరడం సహజం. నిత్య దరిద్రుల కటువంటి చింతకే ఆస్కారంలేదు. వారొక విధమైన కష్టభూయిష్ట జీవితాలకలవడతారు. అందుచేత ఉన్నంతలోనే కొంత తృప్తి పడడం వారికలవడుతుంది. భవిష్యత్తులో ఎదురొక్కబోయే ఆపదల భీతివల్ల వారికి వర్తమానమే సుఖంగా ఉన్నట్టు స్ఫురిస్తుంది.

నిత్య సంతోషిత్వము, ఇరుగు పొరుగుల మీద ఒకింతజాలి సుప్రియకు సహజంగా అలవడ్డాయి. శ్రావస్తీ నగరంలోను, ఆ పరిసరాలలోను క్షామదేవత వికట తాండవం విజృంభించినా ఆమె ఎన్నడు బెంగటిల్లిపోలేదు.

ఒకనాడామె భిక్షాటనానికివెళ్లి తిరిగి వస్తూంటే మధ్యే మార్గంలో దిక్కు, మొక్కు లేని ఇరువురనాథ బాలకులు తటస్థపడ్డారు. వారిని చూడగానే ఆమె ఎంతో అప్యాయంగా తనతోకూడా తోడుకుపోయింది. కన్న తల్లిలా కాపాడింది. తనకు దొరికినంతలో కొంత తండ్రికి ఆ పసివారికి పెట్టి, మిగిలిన దానితోనే తృప్తి పడింది.

శ్రావస్తిలో ఆనాటి కానాటి కరువెక్కువై పట్టణ పరిసరాలన్నీ శ్మశాన ప్రాయంగా మారిపోయాయి. అయినా సుప్రియ గుండెధైర్యం కోలుపోలేదు. భిక్షుకుల ముఖాలలో దరిద్రదేవత నిత్యము తాండవిస్తూంటుంది. కొంచెం పెట్టి పుట్టినవారు వారిని చూస్తూనే దూరదూరంగా తొలగిపోవడాని కిదీ ఒక కారణమే! సుప్రియముఖ మెప్పుడు చిరునవ్వులు చిలకరిస్తూండడం వల్ల ఏదోవిధంగా ఆమెకు కొంచెం భిక్షాన్నం దొరికేది. అసలు పేరేమయినా నిత్యము కలకల లాడుతూండడం వల్లనే ఆమెకు సుప్రియ అనే పేరేర్పడింది. క్రమక్రమంగా అదే ఆమె పేరుగా స్థిరపడింది.

వేసవి బాగా విజృంభించిన కొద్దీ శ్రావస్తిలో అన్నాతురుల హాహాకారాలెక్కువైనాయి. ఆ మండుటెండ ధాటికి తాళలేక చెటమీది పక్షులలాగే ఎండుటాకుల్లా నేల మీద రాలి పడ్డాయి.

ఆ భీకర క్షామంలో బంధుప్రేమ కూడా విడిచి అందరూ ఆత్మప్రాణ సంరక్షణ తాపత్రయంలో పడ్డారు.

ఇక ఆ సమయంలో దిక్కు మొక్కు లేని దీనుల మాట పట్టించుకునే వారెవరుంటారు.

శ్రావస్తిలో కొందరు శ్రీమంతులు, దర్మాత్ములు కలిసి కొంతకాలంవరకు అన్నారుల హాహాకారాలు తగించారు. కాని క్షామ పీడతతగ్గే సూచన లేవీ కనిపించలేదు. ఆకలి బాధ కోర్వలేక కొందరు ప్రాణాలరచేత బట్టుకుని దేశాంతరాలువెళ్లి పోయారు. మరి కొందరు మధ్యేమార్గంలోనే ప్రాణాలు విడిచారు. మిగిలినవారు జీవచ్ఛవాలుగా జీవించారు. క్రమక్రమంగా ఆ దుర్భర క్షామపిడ ఇరుగుపొరుగు రాజ్యాలకు కూడా పాకింది.

ఆ విషమఘట్టంలో ప్రాణాలరచేత పెట్టుకొని క్షణమొక యుగంగా గడుపుతున్న శ్రావన స్తీనగర పౌరులకొక చల్లనివార్త చెవిని పడింది. శాక్యసింహుడు, గౌతమబుద్ధుడు శిష్యసమేతంగా శ్రావన స్తికి విచ్చేయనున్నాడన్న వార్త చల్లని జల్లులా పట్టణం అంతటా వ్యాపించింది.

ఆ మహామహుని పాదధూళి సోకినంతనే శ్రావస్తిలో సకలారిష్టాలు వాటంతటఅవే తొలిగిపోగలవని కొందరెంతో సంతోషించారు. మరి కొందరు 'దైవకృతాని కెంతటివారయితే మాత్రం ఏమి చెయ్యగలరు!' అని చప్పరించేశారు.

3

ఆనోట ఒనోట వ్యాపించిన బుద్ధదేవుని ఆగమన ఆవార్త వినగానే సుప్రియముఖంలో ఒక్కమారుగా వేయి చిరునవ్వులు విరిశాయి.

అంతవరకు ఆమెకా మహాపురుషుని పేరు మాత్రమే చెవినిపడింది. అంతేగాని సందర్శన భాగ్యం ఎన్నడు లభించలేదు. శ్రావస్తీ నగరంలో గౌతముని రాకనుగురించిన వింత వింత గాథలెన్నో వ్యాపించాయి. చివరి కొకనాడు గౌతముడు శ్రావస్తి కనతి దూరంలో ఉన్న పంచవటిచ్ఛాయలో విడిదిచేశాడన్న వార్త సుప్రియ చెవిని పడింది.

ఆనాటి సాయంకాలం శ్రావస్తి శ్రావస్తి అంతా పంచవటివైపు నడిచిపోతున్నట్టే కనిపించింది. రాజులు, రాజబంధువులు రథాల మీద, గజాందోళికాది వాహనాల మీద తథాగతుని సందర్శనభాగ్యం పొందాలనే తహతహతో తొందర తొందరగా వెళ్ళిపోతున్నారు. కొందరా మహావ్యక్తి కర్పించాలని చిత్రవిచిత్రమైన కానుకలెన్నో తీసుకు పోతున్నారు. వాహన భాగ్యంలేని సామాన్యజనం కేవలం కాలినడకనే సాగిపోతున్నారు.

వారందరినీ చూస్తూంటే సుప్రియ తాను కూడా బుద్ధుని సందర్శనభాగ్యం పొందాలని ఎంతో ఉబలాటపడింది. తనతోబాటెలాగైనా తండ్రినికూడా తీసుకుపోవాలని ప్రయత్నించింది. కాని అతని రుగ్మతవల్ల అది కొనసాగలేదు.

ఇక మిగిలినవారు పసిపిలలు. సుప్రియ వారిద్దరికీ ఆమాట చెప్పింది. పిల్లలిద్దరు ఏదో ఉత్సవం చూడబోతున్నామనే ఉత్సాహంతో ఎగిరి గంతేశారు.

సుప్రియ ఎంతో కష్టపడి ఎక్కడో ఒక పోకదొన్నె సంపాదించింది. దానినిండా మేకపాలు పిండి దానిమీద లేత లేత మర్రి ఆకొకటి మూతవేసింది. ఆ దొన్నె ఎంతో జాగ్రత్తగా చేతోపట్టుకుని నెమ్మది నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ పంచవటివైపు బయలుదేరింది. ఆ పసిపిల లిద్దరు ఆమె అడుగులలో అడుగులు వేసుకుంటూ వెంట వెంటనే నడిచివెళ్ళారు.

దారిలో సుప్రియ కొకటే మథన! తానిచ్చిన ఆమేకపాలాయన అప్యాయంగా స్వీకరిస్తాడా? అసలా జనసమ్మర్దంలో తా నాయన పాదసన్నిధికి చేరుకోగలదా?

అసలు నిరుత్సాహపడడమనేది ఆమె కలవాటేలేదు. గుండెధైర్యంచిక్కబట్టి అలాగే ముమ్ముందుకు సాగిపోయింది.

సుప్రియ కెదురుగా జనం తండోపతండాలుగా మూగి ఒక రొకరిని తోసుకుంటున్నారు. ఆమెకిక అడుగే పడలేదు!



భాగ్యశాలిని



ఆ పిల్లల నిద్దరినీ వెంటపెట్టుకుని ఆయన నొక్కమారు సందర్శించడమెలాగకీ ఉత్కంఠతో సుప్రియకు కళ్లమ్మట నీళ్ల పర్యంతం అయింది.

అప్పటికి సూర్యాస్తమానం అయింది. సందర్శనానికి వచ్చినవారంతా మళ్లీ తిరుగు ముఖాలు పట్టారు. క్రమక్రమంగా జనం పలచబడ్డారు.

కొంచెం చీకటి పడింది. నల్లనల్లని మర్రి నీడలో పండువెన్నెల పాలవెల్లువలా ప్రవహించింది. అప్పుడు బుద్ధదేవుని చుట్టూ పరివేష్టించి కూర్చున్నవారంతా చాలావరకు పలచబడిపోయారు. అంతా కలిసి రెండు మూడు వందమంది కంటె ఎక్కువ ఉండరు.

అంతవరకు ఎక్కడో ఒక మూలమూల నిలుచున్న సుప్రియ పసివారి నిద్దరినీ వెంటబెట్టుకొని నెమ్మదిగా బుద్ధదేవుని సమీపానికి వెళ్ళి సాష్టాంగ నమస్కారం చేసింది. పసివారిద్దరి చేత సాష్టాంగ నమస్కారాలు చేయించింది. తానెంతో భద్రంగా దొన్నెలో సేకరించిన మేకపాలెంతో భక్తిగా ఆయన పాదాలమ్రోల సమర్పించింది.

గౌతమబుద్ధుడవి స్వీకరించినట్లుగా కొంచెం తల పంకించి చిన్న చిరునవ్వు మెరిపించాడు. సుప్రియ కంతటితో పూర్తిగా సంతృప్తి కలిగింది. బుద్ధదేవుని పాదాల కవతలి దూరంగా కూర్చుని నిశ్చల దృష్టితో ఆ తేజోమూర్తి వైపే చూచింది. ఆక్షణంలో ఆమె హృదయంలోని ఆనంద సాగర తరంగాలానంద బాష్పాలలో వెల్లువలై ప్రవహించాయి.

సుప్రియబుద్ధదేవుని కెదురుగా కూర్చున్న పౌరసభ్యుల నందరిని పరిశీలించి చూచింది. వారిలో చాలా మంది ఆమెకు చిరపరిచితులే! మొట్టమొదటగా రత్నవర్ధన శ్రేష్ఠి ముఖం ప్రత్యక్షమయింది. ఇంకొ కొంచెం దూరంలో శ్రావస్తిలో గొప్ప కృషీవల స్వామిగా ప్రసిద్ధికెక్కిన క్షీరస్వామి ప్రత్యక్షమయ్యాడు. అటుపిమ్మట బుద్ధదేవుని కెదురుగా శ్రావస్తీ నగర దండనాయకుడు చండసేనుని ముఖం కనిపించింది. ఇంకా సుప్రియ గుర్తెరిగిన శ్రావస్తీనగర పౌరులెందరెందరో తలవని తలంపుగా అక్కడ ప్రత్యక్షమయ్యారు.

ఏదైనా ధర్మ ప్రసంగం ఉపక్రమించే ముందొక అరగడియ వరకు గౌతమ బుద్ధుడు కేవలం మౌనమే అవలంబించడం ఒక పరిపాటి. ఆ విషయం శ్రావస్తీవాసులందరు అంతకు పూర్వమే విన్నారు. అందుచేత సదస్యులంతా తథాగతుని ధర్మప్రసంగాని కెదురు చూస్తూ నిశ్చల దృష్టులతో బుద్ధదేవుని పెదవుల కదలిక నిరీక్షిస్తూ కూర్చున్నారు.

అంతవరకు ఆకల్లాడని మర్రికొమ్మల్లో పక్షుల కలకల రవాలప్పుడప్పుడే మేల్కొన్నాయి. పాలవెన్నెల చల్లని ప్రవాహంలో ఆ పరిసరమంతా అపూర్వానంద డోలికలలో ఓలలాడింది.

ఆ క్షణంలో సదస్యుల హృదయాలలో

జీవుల జననమరణాలను గురించీ, దైనందిన ధర్మాధర్మాలను గురించీ, చిత్రవిచిత్రమయిన స్వర్గాది లోకాలను గురించీ ఎన్నెన్నో జిజ్ఞాసలావిర్భవించాయి. గౌతమబుద్ధుడందరిముఖాలు ఒకక్షణం సేపతి నిశితంగా పరిశీలించి చూచాడు.

౪

ఇంకొకక్షణంలో గౌతమబుద్ధుని పెదవులలవోకగా విడివడ్డాయి.

"నాయనలారా! నాకీవేళ శ్రావస్తిలో అంతటా అన్నార్తుల హాహాకారాలే వినిపిస్తున్నాయి!"

గౌతమబుద్ధుని పెదవులనుండి ఒకవేడి నిట్టూర్పు వెలువడింది. సదస్యులందరు శ్రావస్తివైపు దృష్టులుసారించి చెవులురిక్కించి శ్రద్ధగా విన్నారుకాని వారికి శ్రావస్తిలో అన్నార్తుల హాహాకారాలేవీ వినిపించలేదు. మరి గౌతబుద్ధదేవుని కెలాగ వినిపించాయి! ఆయనకేదో దివ్యదృష్టి ఉన్నదేమోనని వారంతా ఎంతో ఆశ్చర్యపడ్డారు! తిరిగి గౌతమముని గభీరవాణి మారు మోగింది:

"మీరంతా వారందరికీ పట్టెడన్నం పెట్టించే మార్గమేదైనా ఆలోచించండి! పాపం! ఎంతమంది క్షుధార్తులాకలి బాధకోర్వలేక అల్లలాడిపోతున్నారో! నాయనా! ఈ విషయమేమైనా ఆలోచించారా?"

సదస్యులలో శ్రద్ధాళువులనేకులు గౌతమదేవుని పాదధూళి సోకగానే శ్రావస్తిలో వ్యాపించిన క్షామపీడఅంతా ఒక్కక్షణంలో హరించుకుపోగలదని అనుకున్నారు!

అసలావిషయమే తలపెట్టని శ్రీమంతులు కొందరామహాత్ముని ముఖతః ధర్మసూక్ష్మాలేవో తనివితీరావిని తరించాలని నిరీక్షిస్తూ కూర్చున్నారు!

అంతేగాని అక్కడ కూర్చున్నవారెవరికీ అంతవరకు ఆ జిజ్ఞాసే బయలుదేరలేదు! అందుచేత వారెవరికీ ఆ ప్రశ్నకేమని సమాధానం చెప్పాలో తెలియలేదు. అందురు ఒకరొకరి ముఖాలకేసి చూస్తూ కూచున్నారు. అంతలో బుదదేవుని గభీరవాణి మళ్ళీ ప్రతిధ్వనించింది.

"నేనింత దూరంనుంచి ఇక్కడికి వచ్చినది ప్రత్యేకం దీనికోసమే!"

తిరిగీ ఆ కరుణామూర్తి పెదవులనుండి ఇంకొక వేడి నిట్టూర్పు వెలువడింది. కొంతమంది శ్రీమంతులిక ఆనాడు తమతత్త్వజిజ్ఞాసలు తెలుపుడు చేసుకునే అవకాశమే లేదని చల్లచల్లగా తమ భవంతులకు జారుకున్నారు.

మరి కొంతమంది సభామధ్యంలో నించి లేచి వెళ్ళడానికి వీలులేక, మరి గత్యంతరం లేక, ఆవలిస్తూ చిటికెలువేస్తూ అలాగే కూర్చుండిపోయారు.

రత్నవర్ధనుడా సభామధ్యంలోనే కూర్చున్నాడు. అతనికి కెటు పోవడానికీ దారి కనబడలేదు. అంతలో గౌతమముని దృష్టి అతనిపై పడింది. శ్రేష్ఠి కొంచం తల వంచుకొని తన గోడు వెళ్ళబోసుకొన్నాడు. ఆతగాడు లెక్కలు కట్టడంలో గట్టిదిట్ట:

"ఈ విషయం నేను కొంచెం సావధానంగానే ఆలోచించాను. మన మహానగరంలో అనావృష్టిదోషంవల్ల అయిదారు వేలమందిదాకా అగతికులయినారు. కాటకం కాస్త మళ్ళు ముఖం పట్టేదాకా వీరందరికీ ఇంతఅన్నంపెట్టి, ఆదరించాలంటే అధమం పూటకు కొక వంద గుండిగల అన్నమైనా వార్చాలి!

ప్రస్తుతం నా ధాన్యాగారంలో ఉన్న ధాన్యం వీరందరికీ ఒక్కపూట పట్టెడన్నం పెట్టించడానికి కూడా చాలదేమో నని భయపడుతున్నాను."

శ్రేష్ఠి ఆపైన వంచిన తల మరి పైకెత్తనే లేదు! ఆపైన సదస్యులందరి చూపులు క్షీరస్వామిమీద పడ్డాయి. అతడు తన బుజంమీద ఉత్తరీయం ఒకమారు సవరించుకొన్నాడు:

"ఒక్క చుక్కైనా వర్షం పడక ఈ ఏడాది నా పొలాలన్నీ వట్టి బీళ్లుగా మారిపోయాయి. నా ధాన్యం పురులలో ఉన్న ధాన్యం అంతా కలిపితే ఈ ఏటి కేడాదీ మా కుటుంబ గ్రాసానికే సరిపోదేమో నని భయపడుతున్నాను. నాకున్న బలగం మీకందరికీ తెలిసిందే గదా! ఏమైనా ఇంకో పలుగు గింజలు మిగిలితే అవి విత్తనాలకైనా పనికివస్తాయని అట్టే పెట్టించాను. నా దగ్గర మిగిలిన ధాన్యం అంతా అంతే! ఆపైన తమరందరు ఎలాగ సెలవిస్తే అలాగే చేస్తాను! సెలవియ్యండి!"

ఇంకా అతడలాగే ఏదో ఘోష ప్రారంభించబోయాడు.

అంతలో చండసేనుడు తన ఒరలోని బాకు పైకిలాగి సగర్వంగా లేచినిలబడ్డాడు:

"నే నీ క్షణంలో నాసైన్యాలను, ఈ అన్నార్తులను వెంటబెట్టుకుని పరరాజన్యుల రాజ్యాలమీదికి దండెత్తిపోతాను! శత్రువులందరినీ క్షణంలో సంహరించివేస్తాను! పదివారాలలో ప్రజలందరికీ పదిసంవత్సరాల వరకు సరిపోయే ధాన్యరాసులు తరలించుకొని వస్తాను! సెలవిప్పించండి! వెంటనే బయలుదేరి వెళ్ళిపోతాను!"

అతని మాటలు విన్న సదస్యులందరికీ ముచ్చెమటలు పోశాయి. కాని ప్రస్తుతం అంతకంటె గత్యంతరమేమీ లేదని వారిలో చాలామంది నిశ్చయించారు! కొందరు వెనువెంటనే సాధువాదాలు చేశారు! అంతలో గౌతమముని పెదవులు విడివడ్డాయి:

"నాయనా! నీవువెళ్ళి తిరిగివచ్చేవరకు శ్రావస్తిలోని అన్నార్తులందరు మలమల మాడిపోవలసిందేనా! కొంచెం శాంతించి సావధానంగా ఆలోచించుకో!"

చండసేనుని కిక ఏమనాలో తెలియలేదు. అతడలాగే దిగాలుపడి ముచ్చెమటలు కక్కుతూ కూర్చున్నాడు.

గౌతమముని మరికొంతసేపటివరకు మౌనముద్ర వహించి కూర్చున్నాడు. ఎంతసేపటికీ ఎవరు ఇంకొకమార్గం చూపించలేకపోయారు.

గౌతముడునూరుమని నిట్టూర్చి లేచి నిలుచున్నాడు. ఇక ఆయన అక్కడినుంచి

(56-వ పేజీ చూడండి)

(6-వ పేజీ తరువాయి)

జాపీ చరిత్ర పురుషులుగా ప్రసిద్ధి జెందిన వీరయోధు లందరూ ఏదో ఒక అభేద్యమైన కోటను ఆశ్రయంగా తీసుకునే పోరాడారు. గత అనుభవాన్ని బట్టి బలమయిన కోట లేకుండా యుద్ధంచేయడం వృథా అని ధృవమగుతోంది. కనుక మన మిప్పుడొక ప్రచండ దుర్గాన్ని పట్టుకోవడం ముఖ్యావసరము. దీనికి గ్వాలియర్ కోటను ముట్టడించడం మంచిది."

రావుసాహెబ్ పీష్వా, బాందా నవాబు, తాంత్యాతోపేలు మహారాణి లక్ష్మిబాయిని అనేకవిధాల ప్రశంసించారు. పీష్వాసైన్యం లోని సరదారులకు కూడా ఉత్సాహం కలిగింది. మహారాణిసలహాననుసరించి జయాభిలాషతో వారంతా గ్వాలియరుపై పు నడిచారు.

గ్వాలియర్ మహారాజుపేరు జయాజీ రావు సింధియా. ఇతడు బుద్ధిమంతుడు; పరాక్రమవంతుడు. ఇంతకు పూర్వమే ఇంగ్లీషు వారిచేత ఓడింపబడ్డాడు. ఇంగ్లీషు వారిచే యేర్పాటు చేయబడిన రెసిడెంటు ఆజ్ఞలకు లోబడి పేరుకు తానే రాజ్యంచేస్తున్నాడు. మహారాజు జయాజీరావు, ఆయన దివాన్ దినకరరావులు అన్నివిధాలా ఆంగ్లేయుల కనుకూలంగా ప్రవర్తించు తున్నారు. సిపాయిలకు మాత్రం ఇది సహింపరాకుండా వుంది.

ఈ సమయంలో తాంత్యాతోపే ఒకటి రెండుసార్లు రహస్యంగా గ్వాలియరుకు వెళ్ళి అక్కడి సర్దారులతో మాట్లాడి వచ్చాడు. సహాయం చేయడానికి సంసిద్ధులముగా వున్నామని వారిచేత వాగ్దానం చేయించుకున్నాడు. ఈ విధంగా గ్వాలియర్‌లో ఒక అగ్నిపర్వతం లోలోన ప్రజ్వరిల్లుతోంది. ఝాన్సీ సైనికులు రావడం గమనించిన జయాజీరావు వారిని ప్రతిఘటించవలసినదిగా తనసేనలను హెచ్చరించాడు. ఆయనగూడా స్వయంగా యుద్ధం చేయడానికి పూనుకున్నాడు. జయాజీరావు పరప్రభుత్వ భక్తితత్పరతతో పోరాడుతున్నాడు. లక్ష్మిబాయి స్వరాజ్య, స్వధర్మములకొరకు పోరాడుతోంది. జయాజీరావు పరాజితుడై, ఆంగ్లేయాధికారులవద్దకు పారిపోయాడు. గ్వాలియరు విప్లవ వీరుల వశమయింది.

రావుసాహెబు పీష్వా రాజదుస్తులు ధరించాడు. రత్నకిరీటముదాల్చి, మణి-కంకణ హారవిభూషితుడై శుభముహూర్తాన సింహాసనాసీనుడయ్యాడు. తాంత్యాతోపే సేనాధిపతిగా నియమితుడైనాడు. అతడికి రత్నఖచితఖడ్గం బహూకరించారు.

దండయాత్ర

ఈవిధంగా ధనాన్ని, కాలాన్ని వృథా చేయడం లక్ష్మిబాయి కిష్టంలేదు. ఆమె రావుసాహెబు పీష్వాతో ఈవిధంగా చెప్పింది:

"ఆనందంతోనూ, ఉత్సవాలతోనూ కాలాన్ని వృధాచేయడానికి ఇది సమయం కాదు. రణభేరులతోనూ, సమర సన్నాహాలతోనూ శత్రువుల నెదుర్కొనవలసిన తరుణమిది. గ్వాలియర్ ఖజానా—సేనలన్నీ మీ అధీనంలోనే వున్నవి. మనం వీటిని సరిగా వినియోగించుకోవాలి."

సింహాసనారూఢుడైన రావుసాహెబు పీష్వాగారి కీమాటలు నచ్చలేదు. చెవిటివానిముందు శంఖూదినట్లయింది. పీష్వా యథాప్రకారం ఉత్సవాలతోనూ, సంతర్పణలతోనూ సంతృప్తిపడుతున్నారు.

గ్వాలియర్ విప్లవకారుల వశంగావడంతోనే సర్ హ్యూరోజు ఆశ్చర్యచకితుడయ్యాడు. వెంటనే దండయాత్రకు తగిన సన్నాహాలు ప్రారంభించాడు. రావుసాహెబు పీష్వా కిపుడు తెలివివచ్చింది. మహారాణి లక్ష్మిబాయిని సమీపించి, ఆమె ఎదుట వినమ్రుడై నిలచి, తల్లీ! మాకీ యుద్ధంలో సాయంజెయ్యి." అన్నాడు.

మహారాణి లక్ష్మిబాయి ఇదే తన అంతిమ యుద్దమని గ్రహించింది. అద్వితీయ సమరోత్సాహంతో తనసేనల నతిత్వరితంగా రణోన్ముఖం చేసింది. యోధవేషం ధరించి ఉత్తమాశ్వాన్ని అధిరోహించింది. సైనికులను ఉత్సాహపరుస్తూ వారికి శిక్షణ ఇస్తోంది. తాంత్యాతోపేకు నూతనోత్సాహం గల్గింది. ఆయన లక్ష్మిబాయి ఆజ్ఞల ననుసరించి పనిజేస్తున్నాడు. మహారాణి లక్ష్మిబాయి గ్వాలియరు తూర్పు భాగమును రక్షించేభారం వహించింది.

అటు ఆంగ్లేయ సైన్యాధికారిఅయిన సర్ హ్యూరోజ్ ఆజ్ఞానుసారం బ్రిగేడీర్ స్మిత్, మేజరుహోర్ లనెడివారు గ్వాలియర్‌కు అయిదుమైళ్ళ దూరంలోవున్న "కోట సరాయి" అనేగ్రామం చేరుకున్నారు. వీరక్కడనుంచి గ్వాలియర్ సేనల వ్యూహరచనలను పరీక్షించుతున్నారు. జూన్ 16 న బ్రిగేడీర్ స్మిత్ దండయాత్ర ప్రారంభించాడు.

మరణశయ్య

ఆంగ్లేయుల సుప్రవుదళం మహారాణి సైన్యంపై అతి ఆవేశంతో పడింది. ఇరుపక్షాలవారు తమ తమ పరాక్రమాన్ని చూపుతున్నారు. కలనల్ రేన్సు, కలనల్ పేలీలు తమ సైన్యాలను తీసుకొని మరొకవైపునుంచి మహారాణిసైన్యంపై విరుచుకుపడ్డారు. లక్ష్మిబాయి తన అశ్వము నటునిటు ఉరికించుకూ కరవాలాన్ని గిరగిర త్రిప్పుతూ సైన్యమున కగ్రభాగమున నిలచింది. మేఘ గంభీరస్వరముతో తన సైనికులను ప్రోత్సహించింది.

లక్ష్మిబాయి పన్నిన దుర్భేద్యమైన వ్యూహాన్ని ఛేదించడం దుర్లభమని గ్రహించిన వెంటనే, ఆంగ్లేయులు యుద్ధం మాని వేశారు.

పదునెనిమిదవ తేదీన మరల యుద్ధం ప్రారంభమైంది. సర్ హ్యూరోజు ఒకవైపునుంచి, బ్రిగేడీరు స్మిత్ మరిఒకవైపునుంచి మహారాణి సైన్యాన్ని ముట్టడించారు. బయటనుంచి ఆంగ్లేయులకు కావలసినంత సహాయం వస్తోంది. భారతీయసైనికులు లోపలనుంచే పోరాడవలసివస్తోంది. లక్ష్మిబాయి మేఘమండలమును ఛేదించుకొని మెరయు మెరపుతీగవలె యుద్ధరంగంలో మెరుస్తోంది.

ఆంగ్లేయసైనికు లపారంగా వచ్చిపడుతున్నారు. రావుసాహెబు పీష్వా శిరంగులు ధ్వంసంచేయబడ్డాయి. అక్కడ కాలు నిలుపుకునేందుకు ఆంగ్లేయులకు బలం చిక్కింది.

శత్రుబలం నిమిషనిమిషానికి అధికాధికమవుతోంది. అయినప్పటికీ రాణి ధైర్యం వీడలేదు. ఆమె హుటాహుటి తనగుర్రాన్ని అదిలించుచు శత్రుసైన్యమును చీల్చి చెండాడుతోంది.

చుట్టూ శత్రుసైన్యం! మధ్య మహారాణి లక్ష్మిబాయి! తన కరవాలంతో అందరినీ ప్రతిఘటించుతోంది. "ప్రాణాలతో శత్రువు చేత జిక్కరాదు", అనే పట్టుదలతో ఆమె పోరాడుతోంది. ఇట్టిస్థితిలో శత్రుసైనికుడు ఒకడు వెనుకగావచ్చి తలపై బలంగా కొట్టాడు. ఆదెబ్బతో ఆమె శిరము కుడి-భాగ మెగిరిపోయింది! కుడికన్ను కింద పడిపోయింది!! రక్తధారలు ప్రవహించు తూన్నాయి. అయినప్పటికీ, ఆమె యథారీతిని యుద్ధంచేస్తూనే వుంది. మరి ఒక ఆంగ్లేయసైనికుడు ఆమె ఛాతిపై కత్తితో పొడిచాడు! ఆమె దబ్బతిన్న బెబ్బులివలె విజృంభించింది. తోకతొక్కిన కోడె త్రాచువలె బుసలుకొట్టింది. ఇనుమడించిన ఉత్సాహంతో తనను కొట్టిన ఆంగ్లేయ సైనికుని, అతని వెంటనున్న మరొక సైనికుని యమసదనానికి పంపించింది. లక్ష్మిబాయి చేతిలో చిట్టచివరిసారిగా హతమయింది వీరిద్దరే.

వారిద్దరిని హతమార్చిన రాణి గమ్యస్థాన నిర్ణయం లేకుండా పోతోంది. ఆవిధంగా ఎంతోదూరం వెళ్ళలేకపోయింది. స్పృహతప్పి పడిపోయింది. సమీపంలోనే గంగాదాసు బాబా కుటీరమున్నది. రాణికి కొంచెం మంచినీళ్లు త్రాగించి పరుండబెట్టారు. కొన్ని నిముషాలలోనే మహారాణి ఝాన్సీ లక్ష్మిబాయిశరీరం చల్లబడింది. 1858 జూన్ 19 న ఆమెను మృత్యుదేవత కబళించింది.

★

శిష్టరక్షణ

పోలీసు ఆఫీసర్ల కంట్లో దుమ్ము కొట్టి, గోవిందును పట్టించి, పదివేలరూపాయల ఖరీదుచేసే నగల్తో నేను జీప్‌లో పారిపోవడం చదువరులకు విదితమే. ఏ అడ్డూ లేకుండా నేను ఆరాత్రే కంభం చేరాను. కంభం ఊరిబయటే జీపునివదిలిపెట్టి స్టేషనువద్ద కారుతో వేచివున్న నామిత్రుడు మధుని కలుసుకున్నాను. తర్వాత మధు నవుకరుద్వారా జీపుని దొనకొండవైపుకు పంపించివేసి మధుఇంటికివెళ్ళి విశ్రాంతి తీసుకొన్నాను.

ఏగొడవా లేకుండా రెండురోజులు గడిచిపోయినై. ప్రతీపేపర్లోను నా సాహస కృత్యం కొనియాడబడింది. అంతేకాకుండా నేను దొనకొండ ప్రాంతాల్లో వుంటున్నట్లు ఆ ప్రాంతమంతా పోలీసు ముట్టి బాగా పెట్టబడినట్లు కూడా తెలిసి, నవ్వుకున్నాను.

మూడవనాడు ప్రొద్దున్న నిద్రలేచి, ముఖం కడుక్కుని కాఫీ త్రాగబోతూ వుంటే మధువచ్చి ఎదురుగుండా కూర్చుని 'ఏం రామూ, తాజావార్త ఒకటి తెలిసిందీ?' అని అడిగాడు.

'ఏమిట్రా అది?' అన్నాను.

'చలమయ్య అనేపేరు ఎక్కడైనా విన్నావురా?' అన్నాడు.

'చలమయ్యా? ఎవర్రా అది...గోరపూడిలో ఐదేళ్ళక్రితం దొంగతనానికి ఎరెస్టుచేయబడ్డ చలమయ్యా ఏమిట్రా?' అన్నాను.

'హోరినీ, ఎంత జ్ఞాపకంరా! వాడే.'

'ఏమిటి సంగతి?'

'వాడు మొన్న ప్రొద్దున్నే విడుదలయినాడు. మళ్ళీ నిన్నపొద్దున్న ఎరెస్టు చేయబడ్డాడు.' కాఫీకప్పు దభాలున బల్లమీద పడేసి, నిరాదుగా కుర్చీలో కూర్చుని 'ఏమిటీ నీవనేది? మళ్లీ ఎరెస్టయ్యాడా? ఏనేరంమీద?' అని ఖంగారుగా అడిగాను.

'ఎందుకురా ఖంగారు. తాపీగా వుండు. వాడిపెళ్ళాన్ని హత్యచేసిన నేరంమీద ఎరెస్టుచేసారు. కేసు చాలా పటిష్టంగా వుంది.'

'అంతా విపులంగా చెప్పు.'

'మొన్న పొద్దున్న చలమయ్యని నంద్యాల జైలునించి విడుదల చేసారట. మొన్న సాయంత్రానికి గోరపూడి వచ్చాట్ట. దారిలోనే ఈ ఐదేళ్ళనుండీ తనభార్య సీత శీలం చెడిపోయినట్లు తెలుసుకున్నాట్ట. మొన్న సాయంత్రం ఇల్లుచేరేసరికి తలుపు తాళంవేసి ఉందట. పక్కనున్నవాళ్లని అడిగితే రంగయ్యఇంటికి వెళ్ళిందని చెప్పార్ట. వెంటనే వాడు పొగలు కక్కుతుంటూ రంగయ్య ఇంటికి వెళ్ళి పెళ్లాన్ని, రంగయ్య నీ చావబాది పెళ్ళాన్ని లాక్కొచ్చాట్ట. తెల్లారి ఆరుగంటలకి పక్కింటావిడ దేనికోసమో సీతని కేకేస్తే పలకలేదట. తలుపు దగ్గరగా వేసివుందట. లోపలికి వెళ్లేసరికి గదికి మధ్యగా సీతశవంపడివుందట. నెత్తురు మడుగులో గుండెల్లో ఇటునుంచి అటుదాకా 'S' ఆకారంగల గాయం కనిపించిందట. ఊరిబయట తాటితోపులో తప్పతాగిపడివున్నాట్ట చలమయ్య. వాడి చేతులనిండా, కాళ్ళనిండా రక్తపు మరకలున్నాయట. పరీక్షలో ఆ రక్తం సీతదే అని తేలిందట. ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలి? వెంటనే చలమయ్యని ఎరెస్టు చేశారు.'

"హత్యాయుధం దొరికిందా?"

"అదే దొరకలేదు. ఆ త్రాగుబోతు గాడికి గూడా ఆ ఆయుధం తన వద్ద ఉండడం ప్రమాదమని తోచి ఎక్కడో పారవేసి ఉండాలనుకుంటున్నారు. దానికోసం ఊరూవాడా వెదుకుతున్నాట్టగూడాను ఎలా వుంది వార్త?" అన్నాడు మధు నవ్వుతూ.

కాళ్లకూరి శేషగిరిరావు

నేను మాత్రం చాలా సీరియస్‌గా ఆలోచిస్తూ కూర్చున్నాను. నా ఆలోచన చూసి తనూ సీరియస్‌గా మొహం పెట్టేసాడు మధు. కాసేపుండి "నా ఉదంతమేమైనా పోలీసులకి చిక్కిందా?" అని అడిగాను.

"అబ్బే, ఒక్కరవ్వకూడా. నువ్వుదొనకొండ ఎలాగో దాటేసి గుంటూరు చేరి ఉంటావను కుంటున్నారు."

"గోరపూడి ఇక్కడికి ఎన్ని మైళ్లు?"

"అడ్డదారైతే నాలుగు మైళ్ళు, రోడ్డు మీదైతే ఆరు, ఏం?"

"ఏమీ లేదులే కాని ఓ సహాయంచేసి పెట్టు. ఎలాగైనా సరే సాయంత్రం ఐదు గంటలలోగా నాకు సరిపోయే కాషాయ గుడ్డలు, గడ్డం, మీసం, విగ్గు, కమండలం, దండం సంపాదించాలి. వీలవుతుందా?"

"ఏమిటిరా సంగతి? మళ్ళీ అనవసరంగా కదలకు. ముప్పురాగలదు."

"అదంతా నాకు వదిలేసి ఇవన్నీ సంపాదించాలి. ఓ రాత్రి సన్యాసం పుచ్చుకోవాలని ఉంది" అన్నాను నవ్వుతూ.

* * *

దాదాపు సాయంత్రం ఏడున్నర కావస్తోంది. పుంత దారి దాటి గోరపూడి పొలిమేర వద్ద రోడ్డెక్కాను. నా బట్టలు, వేషం, నడక, శ్రావ్యరాగంగా పాడుతున్న "భజగోవిందం" ఇవన్నీ నేనొక మహా సాధువుగా చెప్పకచెప్తున్నాయి. ఊరికింకా రెండు ఫర్లాంగుల దూరంలో ఉన్నా ననగా నన్ను దూసుకుంటూ నుదురు మీద మచ్చ ఉన్న ఒక తెల్లటి పొట్టివ్యక్తి కంభం వైపుగా వెళ్ళటం చూసాను. అతను నన్ను రెండు సార్లు దీక్షగా చూసి, తల పంకించి వెళ్లటం గూడా కనుకొలుకులో కనిపెట్టాను. అతను కనుచూపు దాటగానే తృప్తిగా నిట్టూర్చాను.

నేను గోరపూడి చేరేసరికి దాదాపు 8 గంటలు అవవస్తోంది. పాలెగాళ్ల గుడిసెలవద్ద ఒకటి రెండు గంటలు గడిపాను. ఎక్కువ లోకజ్ఞానంలేని ఆ పాలెగాళ్లలో ఒక అరగంట లోగానే మంచి అభిప్రాయం సంపాదించాను. దాదాపు తొమ్మిది గంటలకి ఒక నల్లటి పొట్టివ్యక్తి నాదగ్గరగావచ్చాడు. వాడు వచ్చే లోగానే వాడి పేరు నూకడనీ, రంగయ్యవద్ద బంట్రోతనీ తెలుసుకున్నాను. వాడు నన్ను చూసీ చూడకుండానే వెళ్ళిపోతూంటే నా పక్కనున్న వాడితో 'మాడు నాయనా, మానవులిలాగే పాప పంకంలో పడి సతమతమౌతూంటారు. నిర్దోషిమీద ఆరోపింపబడిన నేరాల్ని తప్పించగలిగిగూడా ముష్టి ఐదు రూపాయలకో పదికో ఆశబడి నిర్దోషిని బాధలనుభవింపచేస్తారు. దోషిని సుఖపడనిస్తారు. వీలైతే దోహదంకూడా ఇస్తూంటారు' అన్నాను. ఈ మాటలు వినగానే అతివేగంగా వెళ్తున్న నూకడి కాళ్ళు కొంచెంగా తడబడడం, ముఖంలో చిన్న అదురుపాటు గమనించి ఇంకోసారి తృప్తిగా నిట్టూర్చాను.

రాత్రి పది అయ్యేసరికి నేను కూర్చున్న మర్రిచెట్టుకింద నేనుమాత్రం మిగిలాను. పదకొండు గంటలు కొట్టేసరికి ప్రపంచమంతా నిశ్శబ్దమైపోయింది. ఇంకో అరగంట అలాగే కూర్చుని, నెమ్మదిగా రంగయ్య ఇంటివైపు నడక సాగించాను. దూరంనించే రంగయ్య పెంకుటింటిముందు నూకడు కాపలా కాస్తున్నట్లు గ్రహించాను. వాడికి కనిపించకుండా దొడ్డివైపు గోడ దూకి లోపలికి వెళ్ళడాని కేమైనా దార్లున్నాయేమోనని పరిశీలిం

శిష్టరక్షణ

...కాని కదలించలేదు. మెల్లిగా [illegible] అటూ ఇటూ కదుపుకుంటూ [illegible] మాడు ద్వారబంధం దగ్గర [illegible] కొయ్యని చుట్టి కొలుస్తున్నాడు. [illegible] వెనకదారి కావాలి, ఎందు [illegible] మనకొస్తాయని లోపల దాచిపెట్టిన [illegible] ఒకదానిని తీసి [illegible] గట్టిగా ఒత్తిపెట్టాడు. కొంచెం గింజు కొని మెల్లిదిగా నా చేతుల్లోకి ఒరిగిపో యాడు వాడు, వెంటనే వాణ్ణి అరుగుమీద పడుకోబెట్టి లోపలికి దార్లువెదకడం మొదలు పెట్టాడు. ద్వారబంధం చాలా గట్టిగా ఉండి ఎంతప్రయత్నించినా రాలేదు. దాదాపు అరగంటసేపు తిప్పలుపడి, ఇది మనకాదను కొని, మెల్లిదిగా తలుపుకొట్టి 'బాబూ' అని పిలిచాడు. రెండుసార్లు పిలిచేసరికి లోప ల్నించి 'ఎవరూ మాకా' అనే కంఠం వినిపిం చింది. 'త్వరగా తలుపు తీయండి' అని పెద్ద దంత మెల్లిదిస్వరంలో కేకవేశాడు. లోపల [illegible] కంఠం కాగానే ఒక్క ఊపులో తలుపు తీసుకుని లోపల ప్రవేశించి తిరిగి గడియ పెట్టేశాడు.

ఎదురుగుండా కొట్టుమిట్టాడుతూ వెల్లకిలా [illegible] ఉన్న వ్యక్తిని చూసి, నా ఆశ్చర్యాన్ని గంభీరంగా, [illegible] 'ఏంరా రంగా' అన్నాడు, [illegible] 'మాట్లాడకండి మాటకొస్తుంది' అంటూ [illegible] రంగయ్య ఒక నిముషం [illegible] ఉండి నా [illegible] 'నేను ఒకే [illegible] గాణ్ణి కొట్టేశా, నన్ను ఉరుకుందా' [illegible]

పెట్టడం మొదలుపెట్టాడు. [illegible] దొంగ తెచ్చుకొని, వాణ్ణి ఒక్క దెబ్బలో అవతలికి పంపి [illegible], దొంగతనాలు, నన్ను పట్టించి [illegible] నిన్ను ఉరుకుందారి, [illegible] నిజం! జమీందారుగారి [illegible] కేళిని అతడి, వీరిని అడవిపాలు చేయ్యడానికి చలమయ్య [illegible] రూపాయలు నాకు [illegible] దొంగతనం చేసి ఏ పాపం ఎరగని వాడిపైకి తోయమని నియమించావా? అంతా చక్రమంగా జరి గాక నాకు [illegible] ఇవ్వవలసినదం దని తోపులో నన్ను దండించడానికి ప్రయ త్నించావా? [illegible] నేను తప్పించుకుని పారి పోతే నేనూ చలమయ్య కలిసి దొంగతనం చేశామని వదంతి. [illegible] వచ్చేటట్లు చేశావు! [illegible] వచ్చింది? ఇంకా నిన్ను లేకుండా ఉంచ ముంటావా? నిన్ను ముక్కముక్కలుగా నరికి కాకులకి గద్దలకి వేసినా పాపం ఉందా?' అని తీక్షణ దృక్కులతో [illegible] వాడు.

'నీ డబ్బు నక్కతోకలా ఇచ్చుకుంటాను. నన్ను వదిలేయ్ బాబూ' అని నీరసంగా ప్రాధేయపడడం మొదలుపెట్టాడు.

'ఏదీకాలు లేపోయి. ఇంతదాకా వచ్చిన వాణ్ణి డబ్బు తీసుకోకుండా పోతానేమిటి? [illegible] ఇంతకీ నీవని ఎందుకు కార్యం చేశావ్?' అని అడిగాడు.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ రంగయ్య తో ట్రంకుపెట్టుని చూసి వాడు ధైర్యంతో ఉద్రేకపడ్డాడు.

'నే...నా...ని...కా... కార్యం?' అని తడబడుతూ అడిగాడు రంగయ్య.

'నేను వెనకనుంచి, ఇంకా దొడ్డిదారిని ఉన్నావా? [illegible] దగ్గర దాచడానికి ప్రయత్నించకు. నీ విషయం నాకు తెలియనిది ఏముంది?' అన్నాడు.

'తెలుసా, నిజం చెప్పు. చలమయ్య ఏం చేశాడు రా?' అన్నాడు రంగయ్య, తెలివి తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూ.

'కొనుముయ్యావోయ్. నేను చెప్పే వినుండి కాగా. ఒప్పెందుకూ. జరిగిందంతా ఊహించ లేని వద్దమ్మనుకున్నావా? ఏంకీ నీకంతా అనుమానంగా ఉంటే నేనే చెప్తాను, [illegible] చలమయ్య [illegible] ధనాశా వీరిని జమీందారుగారి వశం చేశావు. [illegible] ధనమూలం అయినదానికి [illegible] ఇచ్చుకుంటారు. [illegible] నీ వేదో ప్రేమాభిలాష కని నీదగ్గర అంతా దాచుకునిఉంటుంది [illegible] అదంతా [illegible] ఉంటావు. చలమయ్య [illegible] గొడవొచ్చింది. [illegible] చలమయ్య [illegible] దని ఊహించలేపోయినా, [illegible] దగ్గరవున్నాయని [illegible] అడబ్బు ఇచ్చేయమని నిన్ను అడిగాడు. [illegible] చలమయ్య ఎంత [illegible] అయినా [illegible] నిలంతలేదు. [illegible] వాక్కులిచ్చి, [illegible] తర్వాత పిలుస్తూనని నువు తెలుసు. [illegible] ఎలా తప్పించుకోవడం ఎలా [illegible] చలమయ్య [illegible] వాక్కు [illegible] మాతే [illegible] ఇంటికి [illegible] జరి గింది. [illegible] వెంటనే [illegible] వచ్చింది. [illegible]


చలమయ్య [illegible] నీకు తెలుసును. [illegible] వెంటనే [illegible] జంటకట్టుల్లో [illegible] చలమయ్య [illegible] చలమయ్య [illegible] వేరికి [illegible] చలమయ్య [illegible] చలమయ్యమీద [illegible] చలమయ్యని [illegible]

ఒక్క దెబ్బతో రెండుపిట్టల్ని కొట్టానని గర్వపడ్డావు. కాని నన్ను మర్చిపోయావు. 'K' లాంటి గాయాలు కల్పించే కత్తులు ఈ ప్రపంచంలో రెండేవున్నాయని, దాంట్లో ఒకటి నీది, రెండోది నా వద్దనూ ఉన్న సంగతి మర్చిపోయావు. 'K' మార్కు గాయమూ, హత్యాయుధం దొరక్కపోవడమూ నిన్ను నాకు పట్టించి ఇచ్చాయి. ఇప్పుడేమంటావ్' అన్నాను.

ఈ నా ఊహాల్ని మాటల్లోకి పెట్టడంలో నేను కొంచెం పరధ్యానంగా ఉండడంవల్ల రంగయ్య మెరుపులాగా తన పరుపుక్రింద నించి కత్తినితీసి నాపైకి ఉరికాడు. ఒక్క రెప్పపాటులో నేను దెబ్బని తప్పించుకుని రంగయ్య నెత్తిమీద దండంతో ఒక్కటి వేసాను. నేలమీదపడినవాణ్ణి, వాడి పక్క గుడ్డల్తో కాళ్ళూచేతులూ కట్టేసి, ఒక గజం దూరంలో పడినకత్తిని చాలా జాగ్రత్తగా ఏమాత్రం వేలుముద్రలుపడకుండా తీసి పరీక్షించాను. అవంకరకత్తిఅంచులమీద ఇంకా ఉన్న ఎండిపోయిన రక్తపుమరకల్ని చూడగానే చాలా సంతోషం వేసింది. ఆ కత్తిని జాగ్రత్తగా నాజోలెలో వేసుకొని, అప్పుడే కదలడం మొదలుపెట్టిన రంగయ్యకేసి చూసాను. వాడు తన కట్టబడిన రెండు చేతుల్నీ జోడించి 'కోటయ్యా, నీ కెంతకావాలిస్తే అంతా ఇస్తాను. నన్ను వదిలెయ్. నేనే ఈ హత్యచేసిన విషయం నిజమే. నీదగ్గిర దాచలేను. ఈ విషయం నీవు దాచావంటే ఎంత కావాలిస్తే అంతా ఇస్తాను' అన్నాడు నీరసంగా.

'అలా దారికివచ్చావు బావుంది. అందితే జుట్టు అందకపోతే కాళ్లూను. సరే డబ్బెక్కడుందో చెప్పు నాకు కావల్సింది తీసుకుపోతాను' అన్నాను. తనకట్లు విప్పితే తానే ఇస్తానన్నాడు, కాని నేను ససేమిరా ఒప్పుకోక బెదిరించేసరికి అసలే అదిరిన గుండె చెదిరిపోయి డబ్బూ, నగలూ దాచిన నేలమందపాన్ని చూపించాడు. దాంట్లోంచి నా కమండలం, జోలే పట్టేసంతడబ్బు తీసుకుని, ఎందుకైనా మంచిదని వాడినోట్లో నాలుగు గుడ్డలుకుక్కి ఇవతలికి వచ్చాను. ఒకసారి వీధంతా కలియచూసి, ఎవరూ లేని విషయాన్ని నిర్ధారణ చేసికొని, తేలికగా నేనుమాత్రం గుర్తుచేసుకోగలిగచోట, ఇంటిచూరులో రంగడి కత్తిని దాచి, కంభానికి రోడ్డుచ్చుకున్నాను.

దాదాపు రెండుగంటలకి నిర్మానుష్యమైన పుంతదారిలో మినుకుమినుకుమంటున్న నక్షత్రాల కాంతిక్రింద నడుస్తూ ఉంటే నా సాహసకృత్యం ఇంత చక్కగా ఫలించినందుకు నాలో నేనే చాలా గర్వపడ్డాను. నా కోటయ్య పాత్ర పాఠకులని చకితుల్ని చేసిఉంటుందికాని దీంట్లో గొప్పేమీ లేదు. వారంరోజులక్రితం గుంతకల్ నుంచి ద్రోణాచలం వస్తూంటే నేనెక్కిన సెకండు క్లాసులో నాప్రక్కన కూర్చున్న నూటువ్యక్తి నా జేబులో చేయిపెట్టి నాచేతుల్లో పట్టుబడడం, తననిమించిన దొంగ ఐన నాతో తనపేరు కోటయ్య అనీ, నెమ్మదిగా తన విషాదగాథ చెప్పుకోవడం జరిగాయి. తను బళ్లారిలో జైల్లోపడ్డట్టూ,



'ఒహో! లైఫ్‌బాయ్ సబ్బుతో
ఇప్పుడు స్నానం చేయుటఅవుసరం'
- అది సంతృప్తి కరమైన
శుభ్రతాభావమును కలిగించును'
LIFEBUOY SOAP
LIFEBUOY
SOAP



శిష్టరక్షణ



ఒక ఏడాది తర్వాత ఆ జైలునుంచి తప్పించుకొని పరారి అయి నాలాగే అజ్ఞాతవాసం చేస్తున్నట్లు చెప్పాడు. పెండేకల్లు స్టేషన్లో గోర్రెపూడి వాస్తవ్యుడూ, రంగయ్య మిత్రుడూ అయిన నుదుటి మచ్చవున్న తెల్లటి పొట్టి వ్యక్తి కోటయ్యను గుర్తుపట్టడం జరిగింది. దీనివలన ప్రమాదం వస్తుందేమోనని బాధపడిన కోటయ్యకి, నేను వేషాలు మార్చుకోవడం మంచిదని చెప్పాను. నా బుష్కోటూ పాంటూ అతనికిచ్చి అతనిసూటు నేను తీసుకున్నాను. ఆ సమయంలో అతని మొలనుంచి తమాషాగా ఉన్న వంకరకత్తి కనిపించడం, అలాంటివి తనూ రంగయ్యా స్పెషల్‌గా చేయించుకొని వాటిమీద పేర్లు వేయించుకొన్నట్లు, ఖైదులో పడ్డప్పుడుగూడా తాను దానిని ఏవిధంగా దాచగలిగినదీ గొప్పగా వర్ణించి చెప్పాడు కోటయ్య. అతను ఇలాగ నాతో మనసిచ్చి మాట్లాడాడేగాని నామనసులోని విషాన్ని తెలుసుకోలేకపోయాడు. నేను హుబ్లీలో ఒక ఘరానా దొంగతనం చేసివస్తున్నట్లు రైలంతా నాకోసం కాపలా ఉన్నట్లు అతనికి నేను చెప్పలేదు. ద్రోణాచలంలో రైలాగగానే పోలీసులు ఒక్కపెట్టున రైల్లో పడడమూ, 'దొంగరాముడు' అని అరుస్తూ నా దుస్తుల్లో ఉన్న కోటయ్యని పోలీసులమీదకి త్రోసి నేను తప్పించుకోడమూ లిప్తలో జరిగాయి. పోలీసులు తమతప్పు తెలుసుకునేలోగా నేను సూటు విప్పిపారేసి, పైజమా చొక్కాతో, నున్నటి ముఖంతో (అంతకు ముందు వంకర మీసాలున్నాయి లెండి) శింగారుగా కొట్టేసిన ముస్లిం టోపీతో నంద్యాల బస్సులో ఉన్నాను.

కోటయ్యకూడా న్యాయాన్ని తప్పించుకొని తిరుగుతున్నాడు. కాబట్టి పోలీసులు వాణ్ణి ఎలాగో అరెస్టుచేసివుంటారు. ఇది అతిత్వరగా జరిగింది కాబట్టి నుదురుమీద మచ్చవున్న తెల్లటి పొట్టి వ్యక్తికి ఈ విషయము తెలిసివుండదు కాబట్టి, కోటయ్య వస్తున్నాడు జాగ్రత అని రంగయ్యకు వార్నింగు ఇచ్చేవుంటాడు. కోటయ్య చెప్పినదాన్నిబట్టి చలమయ్య యోగ్యుడూ, త్రాగుడూ జూదం తెలియనివాడు, అని తెలుసుకున్నాను. వీటిని బట్టి హత్య చలమయ్య చేయలేదనీ, కత్తిగాయాన్ని బట్టీ, నెత్తురు మరకల కాడినుంచీ జాగ్రత్తపడ్డ కేసులో హత్యాయుధం దొరక్కపోవడం బట్టీ (దానిమీద రంగయ్య పేరుంటుందిగా మరి) ఈహత్య రంగయ్యే చేసి ఉంటాడనీ ఊహించాను. నుదురుమీద మచ్చవున్న తెల్లటి పొట్టి వ్యక్తి కోటయ్య విషయం రంగయ్యకు వార్నింగిస్తే, ఐదేళ్ళనుండీ చూడకపోవడంవల్ల, మారువేషంలో ఎవరైనా సరే వచ్చి కోటయ్య గొంతుకతో కోటయ్య మాత్రమే మాట్లాడగలిగిన విషయాలు చెప్పగలిగితే అతనే కోటయ్య అని రంగయ్య అనుకోక తప్పదని అనుకున్నాను. వార్నింగు రంగయ్యకు చేరినట్లు గోర్రెపూడి పొలిమేరలోనే తెలిసింది. నేననుకున్నట్లే కనుక హత్య జరిగివుంటే (కారణం ఊహించడం కష్టం కాదనుకోండి) స్పృహ తప్పిన చలమయ్యను తాటితోపులోకి ఎవరైనా చేర్చివుండాలి. ఇది రంగయ్య ఒక్కడివల్లా అయ్యేదికాదు కాబట్టి ఎవర్నో సాయం అడిగివుండాలి. రంగయ్యకి నూకడనే పాలేగాడున్నట్లు, వాడిద్వారానే తనను చంపించడానికి ప్రయత్నించినట్లు కోటయ్య చెప్పడంవల్ల దాంట్లో నూకడికి గూడా చెయ్యి ఉండచ్చు అనుకున్నాను. ఎవరైనా ఒక తప్పుపనిచేసి దాన్ని ఇంకొకరి నోటివెంబడి వినినప్పుడు వారికి తెలియకుండానే మనసులో ఒక తుఫాను రేగుతుంది. ఇది అతిస్వల్పచలనాలద్వారా బయటకు కనిపిస్తుంది. కొంచెం సూక్ష్మదృష్టితో చూస్తే ఇవి కనబడిపోతాయి. దీన్నిబట్టి పాలేగాళ్ల గుడిసెలదగ్గర నా ఉపన్యాసమూ, నూకడినడకలో మార్పు నేను కనిపెట్టడం జరిగాయి. అందుకే నా రెండో నిట్టూర్పు. రంగయ్య ముందు కోటయ్యలాగానే నటిస్తూ నేను ఊహించిన హత్యావిధానం అంతా చెప్పేయడంతో రంగయ్య ఆట కట్టిందనుకోవచ్చు. ఈవిధంగా నా వినికిడినీ, ఊహాజ్ఞానాన్నీ వినియోగించి కార్యరంగంలోకి దిగడమూ, నాటికి నూరుపాళ్లూ కృతార్థుడినవడం నాకు చాలాసంతోషమూ, గర్వమూ కలిగించాయి.

నేను మధుఇల్లు చేరేసరికి 8 గంటలు కావస్తోంది. ఇల్లుచేరగానే దుస్తులు అవీ విప్పేసి, ఒక తెల్లకాగితం తీసుకుని డిపై. ఎస్. పి. కి ఉత్తరం వ్రాసాను. దాన్ని తెల్లవారగానే రైల్లో నరసరావుపేటవెళ్లి పోస్టుచేయవలసిందిగా మధుకి చెప్పి, నిద్రకు ఉపక్రమించాను. డిపై. ఎస్. పి. కి నేను వ్రాసిన ఉత్తరం ఇది.

డిపై. ఎస్. పి. గారి దివ్యసముఖమునకు,
అయ్యా,

ఫలానా తేదీన గోర్రెపూడిలో జరిగిన సీత హత్య సందర్భంలో చలమయ్యను హంతకుడుగా అరెస్టుచేసారు. అతను తప్పత్రాగి భార్యను హత్యచేసి పారిపోతూ మైకంవల్ల తాటితోపులో పడిఉన్నాడని ఆరోపించారు. అతను హత్యచేయడానికి కారణం విషయం అలావుంచి, అతనిమీద రక్తపు మరకలుండడమే సాక్ష్యంగా భావించారు. కాని సీతగాయం ఆకృతినిబట్టి ఆహత్య ఒక ప్రత్యేకమైన కత్తితో జరుపబడిందనీ, ఆ కత్తి దొరక్కపోడానికి కారణం చలమయ్య విసిరివేయడం కాకపోవచ్చునీ ఊహించలేదు. చలమయ్య నిర్దోషి. అసలు హంతకుడు రంగయ్య. అతన్ని అరెస్టు చెయ్యండి.

అతను హత్యచేయడానికి కారణాలూ, హత్యచేసిన విధానమూ, అతను హత్యచేసినట్లు నిదర్శనాలు నేనివ్వగలను. కాని ముద్దగలిపి మీ నోట్లోపెడితే మింగడం ఏంకష్టం? ఇవన్నీ మీరే నిరూపించడానికి ప్రయత్నించండి. ముఖ్య విషయాలు నేను చెప్తాను. గోర్రెపూడి జమీందారుగారివలన ఆయన సీతకు కానుకలుగా ఆభరణాలు ఇచ్చినట్లూ వాటిని ఆమె రంగయ్యవద్ద దాచుకున్నట్లూ కూపీతీసి, హత్యకు కారణాలు నిర్ణయించండి. రంగయ్య నౌకరు నూకడిద్వారా నయానో, భయానో అతను ఆ రాత్రి స్పృహతప్పిన చలమయ్యను రంగయ్య సహాయంతో తాటితోపులో పడవేసినట్లు తెలుసుకోనండి. చివరి ముఖ్యసాక్ష్యంగా రంగయ్య పెంకుటింటి ఈశాన్య మూల చూరులో వెదురు వెనుక దాచబడిన హత్యాయుధాన్ని సంపాదించండి. దాని మీద రంగయ్య పేరు, వేలు ముద్రలు, ఎండిన రక్తపుమరకలు (అవి సీతవేనని నిరూపించవచ్చు) ఉన్నాయి.

రంగయ్య నేలమందసంలో ఉన్న డబ్బులో సగం నేను పడినకష్టాలకు కానుకగా తీసుకున్నాను. తక్కినది చలమయ్యకు అందజేయండి (అదంతా సీతదే). ఇంతే సంగతులు. మరొక్క విషయం, రంగయ్య ఎంతకీ నేరం ఒప్పుకోకపోతే కోటయ్య మీకు అన్ని విషయాలు చెప్పివేసినట్లు కోటయ్య మీ రిమాండులో ఉన్నాడని చెప్తేచాలు, రంగయ్య మీ చేతిలో వెన్న ఐపోతాడు. ఇంక ఉంటాను.

ఇట్లు,
విధేయుడు
దొంగరాముడు. ★

నమ్మకస్థుడు

దండమూడి బాలగంగాధరరావు

ఉదయం రైలు దిగి వచ్చాడు చంద్రం. అది అత్తవారి పల్లెటూరు. అందువల్ల కొంచెం డాబు, దర్పంతో ఉన్నాడు.

చంద్రం మామగారు ఊళ్లో లేరు. త్వర త్వరగా భోజనం ముగించి మధ్యాహ్నపు టెండలో — ఊరు విడిచి, రేవు దాటి... రైలుకట్టకు అడ్డంపడి, రాతిభూముల్ని దాటుకుంటూ, సిగరెట్టుమీద సిగరెట్టు ముట్టించి, ఈలవేస్తూ, ఆకాశం వంక చూస్తూ, దూరానఉన్న దిబ్బవద్ద పొలానికి చేరుకొన్నాడు, చంద్రం. అతని చేలో ఆ రోజు కుప్పనూర్పిడి. పసుపు కుంకుమ క్రింద తన పెళ్లికి మామగారిచ్చిన చేనది.

పడుగుమీది కెక్కి ట్రాక్టరు తిరుగుతోంది. తిరగలి తిరిగినట్టు. అసిరిగాడు ఎదురై "ఎప్పుడొచ్చావు దొరా!" అంటూ మందంగా నవ్వాడు. చిరునవ్వు సమాధానంగా ఇచ్చి కడిమిలోకి పోయాడు, చంద్రం. ముఖంమీదికి గడ్డిదూగర పడ్తోంది. కడిమి లోపల 'రౌండ్స్' కొట్టాడు. పడుగు లాగుతూ మిఠాయి రామయ్య పరుగునవచ్చి జనము చేలో గట్టు మీద గడ్డిపరచి 'కూర్చోండ'న్నాడు, వినయంతో ప్రక్కకొదిగి. "ఉదయం వచ్చారా!—ఈ ఎండలో పడి తమరు రావాలా ?—నేనున్నానుగా" అన్నాడు. నవ్వి ఊరుకున్నాడు, చంద్రం.

చంద్రం కూర్చుంటూ గడియారం వంక చూశాడు. ఒంటిగంటా యాభై నిముషాలయింది. ఎండ మండిపోతోంది. ట్రాక్టరు వేగంగా తిరుగుతోంది. మిఠాయి రామయ్య కూలీలను అదలిస్తున్నాడు—"పడుగు త్వరగా లాగం"డంటూ - ట్రాక్టరు వేగం తగ్గి ఒక ప్రక్కకొచ్చి ఆగింది. అసిరిగాడవతల వైపున కొంకితో గడ్డిలాగి కడిమి మీదకు విసురుతున్నాడు. ఇవతలవైపున కూర్చున్న చంద్రం "వెధవ! దొంగనాటకం వాడూనూ—నేనొచ్చానని పనిలోపూనుకున్నాడు" అనుకున్నాడు. జరిగిన వర్షఋతువులో... చేలో ఊడ్పుకు ముప్ఫయిమంది కూలీలను తీసుకు రమ్మంటే-వాడు ముప్ఫయి ఇద్దర్ని తీసుకు వచ్చాడు. అక్కడే తనకూ వాడికీ తగవొచ్చింది పొగరుబోతు వెధవ! ఎదురుగా వున్న ట్రాక్టరు డ్రైవరు తనను చూస్తున్నాడు!... తన ఠీవి, సంస్కారము...అందానికి తనే సిగ్గుపోయాడు. తెల్లటి లాల్చీ పైన, వెలగల, పలుచని లాల్చీ ఆ ఎండలో తన అందాన్ని మరింత స్పష్టపరుస్తోంది. మరి వాడు చూస్తున్నాడంటే — ఎందుకు చూడడూ? పల్లెటూరి మొహం! అనుకుని వెక్కిరింతగా చూశాడు. ట్రాక్టరుతోటే మనిషి ముఖం తప్పించుకున్నాడు. నవ్వుకున్నాడు, చంద్రం. పాపం! వాడి కేం తెలుసు మరి? అని జాలిపడ్డాడు. వాడే కాదు, చాలామంది అలాంటివాళ్లు ఉన్నారని సమాధానపడ్డాడు.

కళ్ళంలో కట్టలుపడుస్తున్నారు. చురుగ్గా ప్రతికూలీ రొమ్ము విరిచి పనిచేస్తున్నాడు. "రైతువచ్చాడని గ్రహించుకున్నారు;" అని ఊహించిన చంద్రం విజయ గర్వంతో లేచి నుంచున్నాడు. ట్రాక్టరు ఒక్కసారి విదిలించుకుని మదపుటేనుగులా మళ్ళీ కుప్ప మీదికెక్కింది. గడ్డ ఒకటి కడింమీదుగా ఎగురుతోంది. తన నెత్తిమీద తన్నిపోతుం దేమోనని బిత్తరపోయి కూర్చున్నాడు చంద్రం. గడ్డ ఆకాశంలోకి ఎగిరిపోయింది. అసిరిగాడు దానివంక నిక్కినిక్కి చూస్తున్నాడు. 'దొంగవెధవ! వాడిచూపే వేరు,' అనుకున్నాడు చంద్రం. మిఠాయిరామయ్య అలాపనిలో సతమతమౌతుంటే-వీడు ఊరికే కూర్చోటం చంద్రానికి మండు కొచ్చింది. వినా, వాడిమీద అధికారం చెలాయించే ధైర్యం లేదు. కాని, ఊరుకోలేకపోయాడు. "అసిరిగా! కూర్చున్నావేరా," మెత్తగా తిట్టేధోరణిలో అన్నాడు కాని ఆధ్వని పేలవంగా జాలిగా వినిపించింది అతనికే. అంతలోనే అసిరిగాడు "ఎందుకీ దూగరలో కొత్తారు! దూరానపోయి కూకోక"—అని కసిరి పనిలోజొరబడ్డాడు. చివుక్కుమంది చంద్రం ప్రాణం. ఈసడింపు ధ్వని అతన్ని కుంగదీసింది. "వీడిదగ్గరున్న రోగమే యిది" అనుకున్నాడు. మనస్సులో అసిరిని తిట్టుకుంటూ, పైకిమాత్రం ఏమీ జరగనట్లు గట్టు మీదికెళ్ళి కూర్చున్నాడు.

అసిరిగాడు చంద్రం మామ రాఘవయ్య గారిపాలేరు. రాఘవయ్యగారి తండ్రికాలం నుంచీ వాడు ఉంటున్నాడు. పూర్వవృద్ధు. డైనా, వాడికింకా పిక్కబలం చావలేదు ఆపొలంమీదే పడిఉంటున్నాడు. అతినిక్కచ్చి, గడుసుస్వభావంకల మనిషి వాడు. ఎదుట మనిషి అపార్థంచేసుకునే వాలకం అసిరిగాడిది. కాని చెడ్డవాడు కాదు. చంద్రానికి అసిరిగాడంటే అనుమానము, భయమూను. తలబిరుసుగా అగుపిస్తాడు అసిరి. అందుకు చంద్రానికి కళ్లుమంట. కనుకనే, మిఠాయి రామయ్య అనే ఆవూరి కాపుని తనపొలంమీద నిగామానుగా మామగారితో చెప్పి మరీ వేయించుకున్నాడు.

ట్రాక్టరు దిగివెళ్ళిపోయింది. పడుగులాగి, వడ్లకళ్లం ఒకదరికి చేరుస్తున్నాడు. నాలుగు గంటలు కావచ్చింది. తూరుపుగాలి విసురుతోంది. కొందరు పోతపోస్తున్నారు. కొందరు కళ్లం తుడుస్తున్నారు. చీకటిపడకముందే పనిపూరిచేయాలని అసిరిగాడు తొందరచేస్తున్నాడు.

ఇంటివద్దనుంచి చంద్రానికి ఫ్లాస్కులో టీ, ఫలహారం వచ్చింది. దూగరపడుతోందని దూరంగా జొన్నగట్టుపై గడ్డివరచాడు మిఠాయి రామయ్య. వాడి సేవకు ముగ్ధుడై గడ్డిమీద కూర్చుంటూ చంద్రం, మిఠాయి రామయ్యను కూడా కూర్చోమన్నాడు. తాను కొంత తిని, మిగిలినది కాపువైపు త్రోశాడు.

పగపడి పోత అయింది. 'టీ' మిగిలింది గుటక వేస్తూ "తమ రిప్పుడు రాజమంద్రిలో నేనా ఉండటం?" అని అడిగాడు రామయ్య. "అవును" అన్నట్లు సకిలించాడు, చంద్రం. దూరాన అసిరిగాడు తనవంకే చూస్తుంటే, మనస్సులో చంద్రం తిట్టుకున్నాడు. "అక్కడ తమకు బోలెడు వ్యాపారమటగా!" "కాదుమరీ! అక్కడ పెట్రోలు షెల్సన్నీ దరిదాపూ మావేగా" "చిత్తం చిత్తం" అంటూ "తమరు రెండురోజు లుంటారా?" అన్నాడు మిఠాయి రామయ్య. "అబ్బే! నాకక్కడోయ్ తీరుబడి. మామగారు ఉత్తరాలమీద ఉత్తరాలు వ్రాస్తుంటే రాక తప్పింది కాదు. ఒక్కరోజు నేనక్కడలేకపోతే అన్నిపనులూ ఆగిపోతవి" అన్నాడు చంద్రం.

మొత్తంమీద అసిరిగాడు పోత అయిం

కనిపించాడు. మిఠాయి రామయ్య రైతువద్ద నుంచి లేచి రాసివద్దకు వెళ్ళాడు. కూలీలు వెళ్ళిపోయే తొందరలో తొమ్మ్రి నిలుచుకు పనిచేస్తున్నారు. వాళ్ళకు "అబొద్దు కొత్త అవతలకు జరపండి"-"ఇదుగో! రాసిమీద మరింత గడ్డి వేయండి" అంటూ రామయ్య పురమాయిస్తున్నాడు.

పశ్చిమాకాశాన సూర్యబింబం పెద్దదై—ఎఱ్ఱనై కుంకుమరంగుతో సముద్రగర్భంలో అదృశ్యమయింది. చంద్రానికి ఇంటివద్ద నుండి కబురు వచ్చింది. చీకటి రాకముందే ఇంటికి విచ్చేయమని. అది అర్ధాంగి పంపిన నీటికబురు! 'అమాయకురాలు' అని నవ్వుకున్నాడు చంద్రం. "వెళ్ళండి బాబూ!" అంటూ మిఠాయిరామయ్య ప్రాధేయ పడ్డాడు" "రాత్రికి మరెవరో ఇక్కడ?" ప్రశ్నించాడు అసిరిగాడు చంకన కఱ్ఱబెట్టి, బొడ్లో నుంచి పొగాకుతీస్తూ. వాడికిదంతా మంట. వాడి హాయాములో రైతు ఎప్పుడూ పొలాని కొచ్చిన రోజు జ్ఞాపకం లేదు. "ఎవరేమిటి, నేను లేనూ?...నీవు రావూ? త్రాగి పడుకుందామనుకుంటున్నావా?" అన్నాడు తొందరతొందరగా మిఠాయిరామయ్య. అది వినిపించుకోకుండా అసిరి కూనిరాగం తీస్తున్నాడు. చంద్రం ఆశ్చర్యంతో "త్రాగుతాడేమిటి వీడు?" అన్నాడు. "సరిగ్గా ముంతపుండాలి-గాడిదకొడుక్కి" అంటూ మిఠాయిరామయ్య నవ్వాడు. అసిరిగాడు రుసరుసచూస్తూ "ఊరుకోవయ్యా నీకబుర్లకేటిగాని" అంటూ చంద్రంవంక చూసి "తమరు పదండి దొరా! నేనుంటా నిక్కడ" అన్నాడు. "ఏడ్చావులే" అనుకున్నాడు స్వగతంగా చంద్రం.

చంద్రానికి సమస్య అయింది. ఆసలే అనుమానపు మనిషి. రాత్రిగడిస్తే మళ్ళీ సంవత్సరంవరకూ ఏ బాధా ఉండదు. 'ఓపికపడ్దాం' అనుకున్నాడు. మిఠాయి రామయ్యతో "నువ్వెళ్ళి అన్నం తీసుకురా వేముంటాం ఇక్కడ" అన్నాడు. "కొంచం ప్రొద్దుపోతుంది మరి. తెల్లవారు ఝాముకు బళ్ళవాళ్ళను రమ్మన్నొద్దూ" అన్నాడు రామయ్య. "అలాగేలే" అన్నాడు చంద్రం. "కోడి కూసేతలికే బళ్లు వచ్చేమాదిరి చూడవయ్యా రామయ్యో" అన్నాడు అసిరిగాడు. మిఠాయి రామయ్య ముందుకు పోగాడు.

కూలీ లప్పుడే, రైలు కట్టదాటి రేవులో బల్లకట్టుకోసం నుంచున్నారు. మిఠాయి రామయ్య కఱ్ఱ చేలకు పోగినూ శీఘ్రంగా దిబ్బదాటి చింతచెట్టు గుబుర్లో బీడీ ముట్టించాడు. సంధ్యపోయి చీకటి విచ్చేసింది. చలి గాలి రివ్వుమంటూ చెవుల్లో దూరుతోంది. అసిరిగాడు కడింమీద సంచి పరచి రైతుని కూర్చోమన్నాడు. తనూ, ఎడంగా కడిమిలో



నమ్మకస్తుడు



కూర్చున్నాడు. చంద్రం సిగరెట్టు నోట్లో పెట్టి అగ్గిపుల్ల వెలిగించాడు. అసిరిగాడికి ఆరిపోయిన చుట్టముక్క గుర్తొచ్చింది. వెంటనే చెవులోనుంచి దాన్ని తీసి అగ్గిపెట్టె అందుకుని ముట్టిస్తూ "అక్కడ తమకు పనేటి దొరా!" అన్నాడు అసిరి. "పెట్రోల్ రా" అన్నాడు చంద్రం. "అంటే!" అసిరిగాడి ముఖం ముడతలు పడింది. "నీముఖం" అన్నాడు చంద్రం, వినిపించకుండా. "యేంటోతే" అంటూ గొణుక్కున్నాడు అసిరిగాడు.

అసిరిగాడి మనస్సు మనస్సులో లేదు. నోరు ఎండిపోతోంది వాడికి-రోజూ ఆవేళకు కడుపులో సారా దండిగా పడేది-అల వాటుపడిన ప్రాణం కనుక దిగజారిపోతున్నాడు. చరచరా కడిందిగి "అలా నూసొత్తాను బాబూ" అన్నాడు. ఉలిక్కిపడి 'ఎక్కడికిరా' అన్నాడు చంద్రం. "ఈడకే—దిబ్బకాడ దొంగనాయాళ్ళు జేరతారు దొరా! వాళ్లను అదిలించొత్తాను" అన్నాడు. చంద్రం వణికిపోతున్నాడు. "దొంగలెక్కువేరా, ఇక్కడ?" అన్నాడు. "దొంగలేటండీ, యెదవగాడిద కొడుకులు, మనోళ్ళే! తాగి తిరుగుతూ చేత్తుంటారు. మొన్నెగా కలగరోరి కుప్పదోని కాపలావోళ్లను కూడిందీ!" అన్నాడు అసిరిగాడు. "నిజమేనంటరా?" వణికిపోతూ అడిగాడు చంద్రం. "అలా పిరికడిపోతావేం దొరా! అలాటోడివి కొంపకు పోక యెందుకిక్కడా?" కస్సుమన్నాడు, వాడు. చంద్రం తెల్లముఖం వేశాడు. పైకి మాత్రం, "ఛా! నాకేంభయంరా. నీవు పోయిరా. నా దగ్గర సామగ్రి లేదనా? గురి పెట్టానంటే... గుండుకు నలుగురు 'హరీ' అనాల్సిందే. ఎక్కడికొచ్చినా దాన్ని మాత్రం మరవను" అన్నాడు. "ఆ! అలాగుండాలి మరి మనిసంటే. ఇప్పుడే వత్తాను." అంటూ కూనిరాగంతో అసిరిగాడు వెళ్ళిపోయాడు.

చంద్రం పైకి అన్నాడేగాని, భయంతో నలిగిపోతున్నాడు. అంతా చీకటిమయం. ప్రకృతి కీచురాళ్ల శ్రుతిలో నిద్రిస్తోంది. దూరంగా డొంకమీద తాడిచెట్లు నల్లనై మరింత చీకటిని మ్రింగుతున్నాయ్. చంద్రం వాటివంక చూడలేక పోతున్నాడు. అతనికి చచ్చే భయం మరి.

దిబ్బకి అవల డొంకలో కొపుసారా కొస్తారు. రాత్రిళ్లు కొంతభాగాన్ని దగ్గరలోని పల్లెలకు తరలిస్తారు; మరికొంత సారాని దిబ్బ ముసుగులో దాస్తారు. అసిరిగాడు అక్కడికి వెళ్లాడు—వాడినిచూసి కొందరు చాటుగా తప్పుకున్నారు.

చంద్రానికి దెయ్యం అంటే చచ్చేభయం. చిన్ననాటి నాయనమ్మకథలు గుర్తుకొస్తున్నాయ్. దిబ్బవైపు ఆశగా చూశాడు. అటునుంచి కొన్ని ఆకారాలు తనవైపు వస్తున్నాయ్. ఉలిక్కిపడి చంద్రం గడ్డిలో ఇరుక్కుపోయాడు. చివరకు మిణుకు మిణుకుమనే నక్షత్రంలో ప్రాణం పెట్టుకు ఉన్నాడు. నిశ్శబ్దం భగ్నమైంది. క్రిందికి చూశాడు. మానవాకారాలు! గుంపులుగా వచ్చి - చీలినయ్. కడిమిని చుట్టుముట్టినయ్. అతనిప్రాణం ఒక్కసారి ఎగిరిపోతుందేమో ననిపించింది. కళ్ళు మూసుకున్నాడు. శ్వాసకూడా పీల్చుకోటంలేదు. పక్కనవేసల్లే గడ్డిలో అతుక్కుపోయాడు.

ధాన్యం రాసిమీద గడ్డితీస్తున్న చప్పుడైంది. "అసిరిగా" అని కేకకూడా వేయలేక పోతున్నాడు. అంతలోనే అసిరిగాడు తూలుతూ నిషాలో కర్రతో చప్పుడు చేసుకుంటూ వస్తున్నాడు. 'అయ్యగోరూ' అని కేకవేశాడు. చంద్రం నోరు మెదపలేదు. అప్పుడే, అసిరిగాడి తలమీద బలంగా మ్రోతమోగిన చప్పుడైంది. చంద్రం మరీ లోనికి దూరిపోతున్నాడు. అసిరి నేల కొరిగి తన్నుకుంటున్నాడు. దొంగలు వడ్లు మూటలు కట్తున్నారు. అసిరిగాడు నుంచోటానికి సర్వప్రయత్నం చేస్తున్నాడు; చివరికి ఒక్కసారిగా ఊపిరిపీల్చుకుని లేచి-ఎదురుగా వచ్చేవాడిని కర్రతో శక్తికొలంచి విసిరాడు. "అబ్బా!" అని వాడు నెత్తురు కక్కుకుంటూ వెనక్కి దొడు తీశాడు. దొంగ కేకస్వరం గ్రహించి, "ఓరి మితాయి రామయ్యో!... నువ్వంటయ్యో" అని అసిరిగాడు వెంబడించాడు. చంద్రం గతుక్కుమన్నాడు. ఎక్కడి దొంగలు అక్కడ పారిపోయారు.

చంద్రం కడిమిలోంచి గడ్డి తప్పించుకుని కళ్లంలోకి ఉరికాడు. అసిరిగాడు తలమీద నుంచి కారేరక్తాన్ని చేతుల్తో అపుకుంటూ వెనక్కిదిరిగాడు. చంద్రం వణికిపోతూ అసిరనొచ్చి కౌగిలించుకున్నాడు. విదిలించి "ఊరోక్కవయ్యా, మొగాడివి" అంటూ కసురుకున్నాడు అసిరిగాడు. ★

అక్కా చెల్లెళ్ళు

"జలజా, జలజా! రావే టైమయింది పోదాం," పద్మ డ్రెస్ చేసుకొని చెల్లెలు జలజను పిలుస్తూ ఆ మెగదిలో కెళ్ళింది.

"వస్తున్నా నుండు. అక్కా అప్పుడే తొమ్మిదిన్నర అయిపోయిందా?" కుర్చీ మీదనుంచి లేస్తూ తన చేతిలోని వుత్తరాన్ని మడతపెట్టేస్తూ అంది జలజ.

"ఏమిటే నీ చేతిలో కాగితం? ఎవరి దగ్గర నుంచి? అదేదో ఉత్తరంలాగుంది, నాకు కొంచం చూపగూడదా?"

"అయ్యో! అయ్యో! ఈ జాబు నువు చూచిందికాబోలు అక్కా, ఎలాగ?" అంటూ కంగారు పడింది జలజ.

"అహాఁ ఏమీ లేదు. మా క్లాస్ మేట్ జగతి రాసిందిలే."

"ఎవరా జగతి? ఏం రాసిం దేమిటి? నన్ను కొంచం చూడని." పద్మ జలజ చేతిలోని ఉత్తరాన్ని లాక్కుంది.

"అక్కా అక్కా ఇచ్చెయవే! నాన్న గారు చూస్తే కోప్పడతారు," అంటూ ప్రాధేయపడుతోంది జలజ.

"పరవాలేదు. మీ స్నేహితురాలు రాసిందేగా! ఎందుకంత కంగారు పడతావు!"

జలజ మాటలు లెక్క చెయ్యకుండ పద్మ ఆ ఉత్తరాన్ని చదివేసింది.

"జలజకు ఈ మధ్య నాలుగైదు రోజులు నించి నీ బస్సులో నేను రాలేకపోతున్నాను. నేనూ స్టాపింగుకు వచ్చే టైముకు నువ్వెళ్ళిపోతున్నావు. ఈ రోజు మధ్యాహ్నం కాలేజీకి శెలవుపెట్టేసి వచ్చేయి. నేను మిడ్ లాండ్ సినీమా దగ్గర నీకోసం ఎదురు చూస్తూ వుంటాను. తప్పకుండా రావాలిసుమా-మరింక శెలవు.

ఇట్లు నీ,
జగతి."

"జగతి! ఎవరే జగతి? దీనికింత రహస్యం ఎందుకే జలజా? నాకు చూపెడితే ఏం ప్రమాదం వచ్చిపడుతుంది?" ఆ ఉత్తరాన్ని తిరిగి జలజకు ఇచ్చేసింది పద్మ.

"అమ్మ, బతికి బయటపడ్డాంరా" అనుకుంది జలజ.

సరేలే, రా పోదాం. అఁ...ఔను గాని యీ రోజు నేనూ ఏదైనా పిక్చర్ కు పోదామనుకుంటున్నాను. నేనూ వస్తా మిడ్ లాండుకు." పద్మ మాటలకు గుండెల్లో రాయి పడింది జలజకు. "మీకు ఆఫీస్ వుందిగా మధ్యాహ్నం. నువ్వెలావస్తావు?"

"నీలాగే నేనూ శెలవు పెడతాను మధ్యాహ్నం."

"మరి నీకు శెలవిస్తారా? అయినా అనవసరంగా శెలవు పెట్టడం ఎందుకే?"

పాపం జలజ పద్మబాగు కోరి చెప్పినట్లు మాట్లాడింది.

"నాగురించి నువ్వేమీ బాధపడ నక్కరలేదులే. మాతోకూడా రావద్దంటే మానేస్తా, అంతేకాని నువ్వు నాకేమీ సలహాలు చెప్ప నక్కరలేదు." పద్మ కోపంగా అంది.

"శ్రావణి"

"అది కాదక్కా, అంత కోపమెందుకు? ఈ రోజు జగతి రమ్మనమని రాసింది. నేను వెడతానో, వెళ్ళనో నమ్మకంలేదు. మాకు మాత్రం సెలవు దొరకొద్దూ."

"సరేలే. నాగురించి మీరు మానెయ్యడ మెందుకు? నేను రానులే, మీరే వెళ్ళిరండి" పద్మ గంభీరంగా అనేసింది.

* * *

శ్రీనివాసరావుగారు మద్రాస్ లో పేరు పొందిన డాక్టర్. ఆయనకు పద్మ, జలజతప్ప [illegible] మగ సంతానం, ఆడసంతానం లేదు. ఆయన భార్య పోయి రెండు సంవత్సరాలైంది. ఆయన ఇంటి గొడవలేమీ పట్టించుకోడు. తన ప్రాక్టీసూ, తనూ, తీరుబడి సమయంలో స్నేహితులు, క్లబ్బూ, ఇంతే. ఇంట్లో వంటలక్క మాత్రం వుంది. ఆమె అన్నీ వండి అమర్చి పెడితే అక్కచెల్లెళ్ళిద్దరూ పైపనులు చేసుకుని వాళ్ళ వాళ్ళ కార్యక్రమాలకు పోతారు. పద్మకు ఇరవై సంవత్సరముల వయస్సుంటుంది. ఆమెకు వయస్సు మీరినప్పటికీ ఆమె నిజంగా అందగత్తె అని చెప్పాలి. కాని ఆమె యేదో దెబ్బతిన్న పక్షిలా కుమిలిపోతూ వుంటుంది. ఏదో గవర్నమెంటు ఉద్యోగం కాబోలు చేస్తోంది.

జలజ చాలా ఛలాకీ అయిన అమ్మాయి. వయస్సు 18 సం॥ లుంటాయి. గుండ్రమైన ముఖము, అందమైన కళ్ళు, పొడుగైన వాలు జడ [illegible] ఆమె చాలా ఆకర్షవంతంగా వుంటుంది. రోజూ తనూ, పద్మ కలసి బస్టాపింగుకు వచ్చి అక్కడ నుండి ఎవరిదారిని వారు వెళ్ళిపోతారు. రోజూ జలజ వెళ్ళే బస్సులోనే జగదీశ్ అనే అబ్బాయి కూడా వస్తూంటాడు. జలజ క్వీన్ మేరీస్ కాలేజీ దగ్గర దిగిపోతూవుంటుంది. జగదీశ్ అదేబస్సులో ఇంకా పైకి వెడతాడు. యువకుడు, అందగాడు అయిన జగదీశ్ మంచి మాటకారి.

ఒకరోజు ఏంజరిగిందంటే, బస్సు నిండిపోయింది. ఆడవాళ్ళ సీటులో మాత్రం ఇద్దరు మనుషులకు ఖాళీ వుంది. అప్పుడే వచ్చిన జగదీశ్ ఆడవాళ్ళ సీటులో చతికిలబడ్డాడు. ఇంతలో చేతినిండా పుస్తకాలతో చక్కా వచ్చిందిజలజ. ఆడవాళ్ళ సీటులోకూర్చున్న జగదీశ్ వైపు ఒకసారిచూచి వూరుకుంది. ఆ అమ్మాయి నిలబడేవుంటే కండక్టరు తనని లేచి పొమ్మనమంటాడేమో అనుకున్నాడు కాబోలు "ఇంకా మీకు ఇక్కడ ఒక సీటు ఖాళీగా వుందండీ" తను లేవకుండానే తన ప్రక్క సీటులోకి ఆహ్వానించేడు జలజను.

"మీరు ఆసీటులోంచి లేస్తేనే, నేను అక్కడ కూర్చుంటాను." జలజ చాల మొరటుగా సమాధానం చెప్పింది.

జగదీశ్ కు లేవడం తప్పనిసరి అయింది. అతను లేవగానే చదేలున గెలుపు తనదే అన్నట్లుగా జలజ ఆసీటు ఆక్రమించింది. రెండో రోజు పాపం జలజకు బస్సులో కూర్చోడానికి ఖాళీ లేకపోయింది. జగదీశ్ వెనకాలే ఆమెకూడ నిలబడవలసి వచ్చింది. "పాపం మీకీవేళ సీటుఖాళీచేసి ఇవ్వడానికి నేను ఆడాళ్ళ సీటులో కూర్చోలేదండీ!" ఎగతాళిగా అంటించేడు జగదీశ్.

"పరవాలేదు లెండి నిలబడతా" జలజ కటువుగా సమాధానం చెప్పింది. ఈ విధంగా చిన్న చిన్న సంఘర్షణలతో ప్రారంభమై నెమ్మదిగా ప్రణయంలోకి దారితీసింది. ఖర్మజాలక ఏ వొక్కరోజైనా జగదీశ్ రాకపోయినట్లయితే ప్రాణం చివుక్కుమనేది జలజకు. జగదీశ్ మాత్రం జలజ మీద ఆమె అనుకున్నంతవ్యామోహంతో వున్నట్లు కనిపించడంలేదు.

ఆరోజు అనుకున్న ప్రకారం మధ్యాహ్నం సెలవుపెట్టేసి మిడ్ లాండ్ సినీమా దగ్గరకు వచ్చేసి నిలబడింది జలజ. కళ్ళు కాయలుకాచిపోయేట్లు వెళ్ళేమనుషుల్ని,



అక్కా చెల్లెళ్లు



వచ్చే మనుష్యుల్ని చూస్తోందామె. ఇంతలో జగతి అనిపించుకునే జగదీశ్ ఆమెను మోసం చేసినట్లు కనిపించింది. దూరంనుంచే ఆమెకు కనిపించకుండా థియేటరు దగ్గరున్న జలజను చూసేడు. కాని వెంటనే అతను వెనక్కి తిరిగి వెళ్లిపోయేడు, పాపం చూసి చూసి విసిగెత్తిపోయింది జలజ. తను ఒక్కర్తెకు సినీమాకు వెళ్లడానికి మనస్సు ఒప్పలేదు. వెంటనే తిరిగి యింటి కొచ్చేసింది.

* * *

"అదేం జలజా? ఏదో సినీమాకు వెడతానన్నావేమో? అప్పుడే తిరిగి వచ్చేసేవే?" ముఖం వాలేసుకొన్నున్న చెల్లెల్ని ప్రశ్నించింది పద్మ.

"వెళ్ళలేదు."

"ఎందుచేత?"

"ఆ అమ్మాయి రాలేదు"

"అమ్మాయి రాలేదా? అబ్బాయి రాలేదా?"

"ఔను అబ్బాయే రాలేదు." జలజ చాలా నిర్భయంగా సమాధానం చెప్పి తన గదిలోకి వెళ్లిపోయింది.

"నువ్వేం సమాధానం చెబుతున్నావో నీకు తెలుస్తోందా? ఇదిగో, ఇలా చూడు అసలు ఏం జరిగిందో నాకు చెప్పవూ?" మంచం మీద పడుకుని ఏడుస్తూన్న జలజ తల నిమురుతూ అడిగింది పద్మ.

"ఏమీ లేదక్కా."

"పరవాలేదమ్మా, నాతో చెప్పు."

"నువ్వు నాన్నగారితో చెపుతావేమో?"

"నేను ఎవ్వరితోనూ చెప్పను. ఇటువంటి విషయాల్లో నీకన్న నాకు కొంచెం ఎక్కువే తెలుసు, నిన్ను సినీమాకి రమ్మనమని ఆడపేరు పెట్టుకుని ఎవడో అబ్బాయి వ్రాసి వుంటాడు. బహుశా అతను వచ్చి వుండడు. నేను అలాగే అనుకున్నాను. అది ఆడవాళ్లు వ్రాసిన ఉత్తరం కాదని." పద్మ మనసులోని అభిప్రాయాన్ని పైకి చెప్పేసింది.

"అది కాదక్కా, నువ్వు కొంచెం గ్రహించేవు కాబట్టి చెబుతున్నాను. నేను రోజూ కాలేజికి వెళ్ళే బస్సులోనే ఒకబ్బాయి వస్తూంటాడు. అతని పేరు జగదీశ్. చాలా చలాకీగా, అందంగా వుంటాడు. నేనూ అతనూ ఒకటి రెండుసార్లు ఘర్షణ పడ్డాం. మా సంఘర్షణలే చివరకు ప్రేమగా మారేయి. ఒకరిని చూడకుండా ఒకరు ఒక్క రోజుకూడ వుండలేక పోతున్నాం," అంటూ యింకా ఏదో చెప్పబోతోంది జలజ.

"అయితే అంత ప్రేమించేవాడు సినీమాకు ఎందుకు రాలేదు? నిన్ను రమ్మని చెప్పికూడా!"

"అదే తెలియటంలేదు! ఓసారి యిలాగే బీచ్‌కి రమ్మన్నాడు. తీరా నేను బీచ్‌కివెళ్లి చాలాసేపు చూసేను. చీకటిపడిపోయి నప్పటికి జాడా, జవాబు లేడు ఆ పెద్దమనిషి."

"ఒకవేళ నిన్ను అతను పరీక్షిస్తున్నాడేమో?" పద్మ నవ్వుతూ అంది.

"పరీక్షో గిరీక్షో అతను రమ్మన్న చోటికల్లా నే వెడుతూ వుండడం, కళ్లు కాయలు కాసేలా చూడ్డం, తీరా అతను రాకపోవడం." బాధపడుతూ చెప్పింది జలజ.

"పిచ్చి పిల్లా నీకంటె నే నాటే పెద్ద కాకపోయినా నేనూ కొంచం అనుభవాన్ని సంపాదించేను. నీకు లాగే నేనూ కొంత కాలం క్రితం ఆ బస్సులోనే వెళ్ళేదాన్ని. నాకేసి కూడా ఒక అందమైన అబ్బాయి చురుగ్గా చూసేవాడు. నేనది రోజూ గమనిస్తూనే వుండేదాన్ని, నాక్కూడా అతనంటే ఇష్టంగానే వుండేదనుకో. కాని ఒక్కసారికూడ అతనికి నాతో మాట్లాడే అవకాశము ఇవ్వలేదు. రెండు మూడుసార్లు ప్రయత్నించేడు పాపం. అందులోనూ మగవాళ్ళకు కొంచెం లోకువయిస్తే భూమి మీద నిలబడరు."

"అయితే నువ్వూ ఒకబ్బాయిని ప్రేమించేవన్న మాట!"

"ఔను నేను ప్రేమించినట్టు అతనికి కనిపించక పోయినా నా మనస్సులో యిప్పటికీ అతని విగ్రహమే కనిపిస్తూవుంటుంది. ఒక్క రోజుకూడా అతన్ని చూడలేకుండా నేను వుండలేకపోయేదాన్ని. కాని మనం బయటపడకూడదు. వాళ్ళంతట వాళ్లే మన కోసం తహతహలాడాలి. లేకపోతే ఈ మొగవాళ్లు మనల్ని మోసం చేస్తారు." తల నిమురుతూ నీతి బోధించింది పద్మ.

"ఏమో అక్కా, అయితే నీకూ, నాకూ చాలా తేడావుంది. నువ్వు ఎంతో నవ్వుతూ చెపుతున్నావు గాని నా కెంతో బాధగా వుంది."

"నువ్వు పైకి బాధపడుతున్నావు. నేను లోపల బాధపడుతున్నాను. అంతే తేడా మన కిద్దరకీ." జలజ ఏమీ మాట్లాడలేక పోయింది.

* * *

"ఏమమ్మా ఇంకా పడుకోలేదూ?" అంటూ ప్రవేశించేరు డాక్టర్ శ్రీనివాసరావు.

"లేదు నాన్నగారూ, ఏదో కాలేజీ విషయాలు, ఆఫీసు విషయాలు మాట్లాడుకుంటున్నాం."

"సరేగాని రేపు బెంగుళూరునుంచి మా స్నేహితుడూ, ఆయన భార్యా వస్తున్నారు."

"ఎందుకండీ నాన్నా?" జలజ కంగారు పడుతూ అడిగింది.

"ఎందుకేమిటి చిన్నపిల్లలాగ? మీకు పెళ్ళీడు వచ్చినట్టు తెలియటంలేదూ? అందుకోసమే. ఒక సంవత్సరం తేడాలో మీరిద్దరూ కూడా పెళ్ళికి రెడీ అయిపోయేరు. చూసిన స్నేహితులంతా మీ అమ్మాయిలకి పెళ్లిళ్లు ఎప్పుడు చేస్తారని నన్ను పట్టుకు వేధిస్తున్నారు. అందుచేత బెంగుళూరులో మా క్లాస్‌మేట్ ఒకాయన వుంటె అతనికి రాసేను. వాళ్లబ్బాయి ఇక్కడేవున్నాట్ట. వాళ్లువచ్చి పిల్లను చూసుకుని నచ్చితే వాళ్లబ్బాయికి కబురు పంపిస్తారుట. అదీ విషయం. అందుచేత మీరిద్దరూ రేపు శలవు పెట్టేయండి."

"ఇద్దరూ ఎందుకండీ నాన్నా శలవు పెట్టడం?" జలజ తండ్రిమనస్సులోని అభిప్రాయం తెలుసుకోడానికి అన్నట్లు ప్రశ్నించింది.

"ఎందుకేమిటి? ఇద్దరూ పెళ్లిడుపిల్లలే కదా! వాళ్లకు ఎవరు నచ్చితే వాళ్లను చేసుకుంటారు."

"అక్క వుంటుంది, నాన్నగారు నే వెడతాను. నాకేం తొందరలేదు పెళ్ళికి."

"అవును నీకు తొందరలేదు. నాకుందిగా తొందర. అంగుచేత మాటాడకుండా పడుకోండి. నేను ఇన్నాళ్ళుబట్టీ పెళ్ళి గొడవే పట్టించుకోలేదు. ఇప్పుడేదో శ్రద్ధ కలిగింది" అంటూ వెళ్ళిపోయారు శ్రీనివాసరావుగారు.

*   *   *

"రండి బావగారూ" అంటూ టాక్సీలోంచి దిగుతున్న సీతారామయ్యగార్ని ఆయన భార్యను లోపలకు ఆహ్వానించేరు శ్రీనివాస రావుగారు.

పద్మ, జలజ కాఫీ టిఫిన్లను తయారు చేయించి అందించేరు.

"ఇదిగో బావగారూ, నాకిద్దరమ్మాయిలు. ఒకటి రెండు సంవత్సరాలు అటూ ఇటూలో ఇద్దరూ పెళ్లీడుకొచ్చివున్నారు. ఇద్దరిలో ఎవర్ని మీరు కోడలుగా చేసుకున్నా నాకభ్యంతరం లేదు."

"దానికేంలెండి! ప్రస్తుతం అమ్మాయిలిద్దరూ ఏం చేస్తున్నారు?"

"ఒకమ్మాయి చదువుకుంటోంది. ఒకమ్మాయి ఉద్యోగం చేస్తోంది. ఇద్దరూ కూడా ఏదో పాడతారు. అబ్బాయికి కూడ కబురంపిస్తే మనం ఏదో తరవాతి వ్యవహారం మాట్లాడుకోవచ్చు ననుకుంటా." ఎందుకాలస్యం అన్నట్లుగా చెప్పేరు శ్రీనివాస రావుగారు.

"మాకు నచ్చితే అబ్బాయికి నచ్చినట్లే. వాడికి రమ్మని కబురుచేసేం. మా మాటకు అడ్డు చెప్పడులెండి" ముందు మాకు చూపెట్టండి మీ అమ్మాయిల్ని అన్నట్లుగా అనిపించేయి సీతారామయ్యగారి మాటలు.


"అబ్బాయి పేరేమిటన్నారు?"

"జగన్మోహన్ లెండి."

"అయితే అమ్మాయిల్ని పిలిపించమన్నారా? అమ్మా పద్మా! నువ్వు రా అమ్మా!" పెద్దమ్మాయిని పిల్చేరు శ్రీనివాసరావుగారు.

"నువ్వెళ్ళవే జలజా ముందు" అంది పద్మ.

"పెద్దదానివి ముందు నువ్వే వెళ్లాలి" అంటూ తప్పించుకుంది చిన్నది. వాళ్ల మాటల ధోరణిచూస్తే ఇద్దరికీ వెళ్లాలని లేనట్టుంది. ఎవరిమటుక్కి వాళ్ళే తమ హృదయాల్లో అప్పుడే ఎవరో వున్నట్లు, "ఆయన కలా ద్రోహం చేయనా?" అని బాధపడుతున్నట్లు కనిపించింది. ఇద్దరూ కూడ నన్ను ఒప్పుకోకపోతే బాగుండును. నేను నచ్చకపోతే బాగుండును; అనుకుంటున్నారు.



★ అక్కాచెల్లెళ్లు ★

"ఏమమ్మా రావటం లేదూ"? తిరిగి నడవ లోంచి కేకేసేరు శ్రీనివాసరావుగారు.

"ఎవర్ని రమ్మంటారు నాన్నగారూ?" పద్మ అడిగింది.

"ఇద్దరూ రండమ్మా."

అంటూ సమస్యని సాల్వ్ చేశారు ఆయన. పద్మ, జలజ తివాసీమీద కూర్చున్నారు. సీతారామయ్యగారి భార్య చాలా జాగ్రత్తగా పరిశీలించుకున్నారు ఆ అమ్మాయిలిద్దర్నీ. భార్యా, భర్తా ఏదో కూడబలుక్కుని మొత్తానికి జలజను నిర్ణయించుకున్నారు.

"బావగారు మీ రెండో అమ్మాయి జలజను నిర్ణయించుకున్నాం. మా అబ్బాయి ఇంకా రాలేదు. వాడిబసకెళ్లి మధ్యాహ్నం మూడు గంటలకు ముగ్గురం కలిసి వొస్తాం" అంటూ నిష్క్రమించారు. సీతారామయ్యా, ఆయన భార్యా. పద్మ బతికేమురా అన్నట్టు కనిపిస్తోంది. జలజ తన జగదీశ్వర్ మాటేమిటి? అన్నట్లుగ బాధపడుతోంది.

* * *

"నాయనా, మోహన్! మేం ఒక అమ్మాయిని చూశాం. నీక్కూడా నచ్చితే త్వరలోనే వివాహం కానిచ్చేద్దా మనుకుంటున్నాం."

"ఎక్కడండీ నాన్నగారూ? ఎవరూ?"

"ఈవూరులోనే. ఆ అమ్మాయి ఏదో చదువుకుంటోందికూడాను. మీ అమ్మకు, నాకు ఇష్టమైంది. మూడుగంటలకి నిన్ను తీసుకునివస్తామని చెప్పేను." సీతారామయ్యగారు కొడుకును బుజ్జగిస్తూ నచ్చచెప్పేరు.

"నాన్నగారూ! నా పెళ్లికి తొందరేమొచ్చింది? అయినా నే నిప్పుడే ఒక అమ్మాయిని వివాహం చేసుకుందామని నిశ్చయించుకున్నాను. మీ రింతల్లో ఏదో సంబంధం నన్ను చూసి రమ్మనడం ఏమీ బాగులేదు." మోహన్ తన కీసంబంధంలో యేమాత్రం ఆసక్తిలేదని తండ్రికి తల్లికి నచ్చచెప్పేడు. కాని తల్లిదండ్రులు అంతటితో వదలక "అబ్బాయీ పిల్ల బంగారంబొమ్మ అనుకో! నువ్వు చూస్తే వదిలిపెట్టవు. నీకంటె పెద్దవాళ్ళమో, కుఱ్ఱవాళ్ళమో చెబుతున్నాం. వాళ్ళకు మూడుగంటలకు వస్తామని మాటకూడ ఇచ్చేం. నువ్వు త్వరగా లేవాలి." మోహన్ ఏదో విరక్తి చెందినవాడివలె తప్పదురా భగవంతుడా అని బయలుదేరేను.

* * *

సీతారామయ్యగారి కోరిక ప్రకారం శ్రీనివాసరావుగారు చిన్నమ్మాయి జలజను తీసుకొచ్చి పెళ్ళివారి ముందు కూర్చోబెట్టేరు. పెళ్లికొడుకు ఎవరో చూద్దామని కాబోలు కర్టెన్ పక్కనించి చూస్తోంది పద్మ. పద్మ మొహంలోను, జలజ మొహంలోనుగూడ ఒక్కసారి ఆశ్చర్యం, ఆనందం వెల్లివిరిశాయి. తను ప్రేమించిన జగదీష్ ఈ మోహనేనని అతనే తనకు దక్కబోతున్నాడని సంతోషించింది జలజ.

తను ప్రేమించిన జగన్‌మోహన్ యీ మోహనేనా! అయ్యో! తన చెల్లెలు తనకి పోటీదారైందే అని విచారిస్తోంది పద్మ. కర్టెన్ పక్కనున్న పద్మను, ఎదురుగుండా కూర్చున్న జలజను తనచిరునవ్వుతో వుక్కిరిబిక్కిరిచేసేడు మోహన్.

"సరే మీ అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళిపోవచ్చండీ" అంటూ మోహన్ తల్లిదండ్రుల్నీ, శ్రీనివాసరావుగార్నీ పిలిచి తన ఉద్దేశాన్ని తెలియపర్చాడు.

పద్మ ఏకధాటిగా మంచంమీద బోర్లా పడుకుని దుఃఖిస్తోంది. జలజ సంతోషంతో ఒక గంతేసి అక్కగదిలోకి వెళ్లింది. "ఇతనేనే నేను ప్రేమించిన అబ్బాయి. పేరు జగదీష్ అని చెప్పేడు నాతోటి"...... అంటూ ఇంకా ఏదో చెప్పబోతూ కన్నీరు కారుస్తున్న అక్కను చూసి ఆశ్చర్యపోయింది జలజ.

"ఏం అక్కా...ఏడుస్తున్నావే?"

"ఏమీ లేదు."

"నాతో చెప్పవూ?"

"ఏం చెప్పను జలజా? నువ్వే అదృష్టవంతురాలివి. నేను ప్రేమించిన జగన్‌మోహన్ ఇతనే. కాని నేనెప్పుడూ నీవలె పైకి తేలలేదు. అందుకే భగవంతుడు నాకీ శాస్తి చేశాడు." అంటూ కళ్ళనీళ్ళు తుడుచుకుంది పద్మ. జలజ ఏమీ మాట్లాడలేదు.

"అమ్మా! పద్మా! ఏదీ షేక్‌హేండ్ ఇయ్యి. ఆ అబ్బాయి తల్లిదండ్రులు జలజను సెలెక్టుచేస్తే అతను నిన్ను చేసుకుంటానంటున్నాడు. మీ మామగారు, అత్తగారు కూడ ఒప్పుకున్నారు."

"అదేమిటే?...కళ్లల్లో నీళ్లేవిటి?" అంటూ అడగ్గానే పద్మముఖంలో చిరునవ్వు తాండవించింది. ఒక్కసారిగా తండ్రిమీద వాలిపోయింది. "అమ్మా జలజా! ముందు మీ అక్కకే అయిపోతోందే! ఏదేది మీ బావగార్కి తాంబూలం ఇచ్చిరా." అంటూ పక్కగదిలో నున్న జలజదగ్గర కెళ్లేరు. ఇప్పుడు జలజవంతు. కన్నీళ్లు కాలవకట్టాయి. డాకరు శ్రీనివాసరావుగారికి ఇదేమీ అర్థం కావటంలేదు. గడ్డంమీద చెయ్యివేసుకుని తెల్లబోయి చూస్తున్నాడు. ఇంతలో మోహన్ ఆ గదిలోకొచ్చి నవ్వుతున్న పద్మకేసి, ఏడుస్తున్న జలజకేసి, ఆలోచిస్తున్న శ్రీనివాసరావుగారి వైపుచూసి ఒక్కసారి నవ్వేడు.

"జలజా? నువ్వేడవలసిన పనేమీ లేదు. మొదటినుంచీ మీ అక్క పద్మయే, నా హృదయంలో స్థానాన్ని ఆక్రమించుకుంది. కాని ఆమె చాలా తెలివితేటలుగా తన మనోభావం పైకి తెలియకుండా ప్రవర్తించింది. నేను ఒకటి రెండుసార్లు పలకరిస్తే సరిగ్గా సమాధానంకూడా చెప్పలేదు. ఆ ముభావమే నన్ను ఆకర్షించింది. మీరిద్దరూ అక్కచెల్లెళ్లని నాకు తెలుసు. కాని కొలదనాళ్లుగా మీ అక్కా నేను ఒకరినొకరు చూసుకోనడానికేనా వీలుపడలేదు. అందుకే నిన్ను మంచిచేసుకుని బీచ్‌కి, సినీమాకి రమ్మనమన్నాను. కాని నేను అనుకున్నట్టుగా మీ అక్క నీతోరాలేదు. అందుచేతే రెండుసార్లు నేను నిన్ను మోసంచేసి కలుసుకోలేదు," నవ్వుతూ తన వుపన్యాసాన్ని ముగించేడు జగన్‌మోహన్.

"చాలేండి సంతోషించేం, తెలివి తేటలకి" జలజ కోపంగా ఒక్క విసురు విసిరింది.

"అయితే మా అమ్మాయిలు భలే అమ్మాయిలే!" అన్నారు నవ్వుతూ శ్రీనివాసరావుగారు. ★

కథార్థం-యథార్థం

పోటీ నియమాల ప్రకారం కథలో రెండువేల మాటలకన్నా ఎక్కువ ఉండకూడదట. కాబట్టేతిన్నగా చెప్పేస్తున్నా "ఏ అడ్డూ లేకుండా దొంగ ఇంట్లో ప్రవేశించాడు" అని.

నాచేత ఇంకా మాటలు ఖర్చుపెట్టించకుండా దొంగ, వంటింట్లోంచి డ్రాయింగు రూములోకి దారితీశాడు. ఎదురుగా గోడలో అమర్చబడ్డ ఇనప్పెట్టిమీద అతని టార్చిలైటు లైటు పడింది. వెంటనే దగ్గరకెళ్ళి దానిని పరీక్షగా చూశాడు. అనుభవమున్న అతని కళ్ళకి వెంటనే దాని తాళం కనపడిపోయింది.

సరిగా అప్పుడే ఒక్కమాటుగా 'క్లిక్' మని చప్పుడయింది. ఎవరో ఎలక్ట్రిక్ దీపం స్విచ్ నొక్కారు. తీక్షణమైన విద్యుత్ కాంతి ఆగదిలోకి ఒక్కమారుగా వచ్చి అప్పటివరకు కనపడని గది ఒక్కక్షణంలో ప్రత్యక్షమైనట్టు అనిపించింది. వెలుతురు ద్వారంమీద పడి ఆసిల్కుకర్టెన్ కదలికలను స్పష్టంచేస్తున్నది. కర్టెన్ పక్కకి తొలగి, నీలిచొక్కా, కాకీ నిక్కరూ తొడుక్కున్న ఏడెనిమిదేళ్ళ బాలుడు గదిలో ప్రవేశించాడు. మృదువైన స్వరంతో, ముద్దొచ్చేమాటలతో అతనడిగాడు– "నువ్వు దొంగవా?"

బొంగురుపోయిన గొంతుకతో దొంగ తనలో తనే గొణుక్కున్నాడు..."బాగా నేవుంది! ఈవింత చూడు! నేను దొంగనేనా, అని అడుగుతున్నాడు. వెధవన్నర వెధవ! మూడుగోజులనుంచి పెరుగుతున్న గాగడ్డం, ఆకలితో వెన్నుకంటుకుపోతున్న కడుపూ, నిప్పుల్లాంటి నాకళ్ళూ కనిపించడంలేదూ?" – కాని పైకిమాత్రం "పిల్లి, ఇక్కణ్ణించి వెళ్ళి, చల్లగా మీ అమ్మదగ్గర నిద్రపో. ఎవళ్ళనేనా లేపడానికి ప్రయత్నించావంటే జాగ్రత్త" అంటూ బెదిరించాడు.

"ఇంట్లో నన్ను తప్పించి మరెవ్వరూ లేరు, పనిమనిషికి అప్పగించి అమ్మా నాన్నా సినిమాకి వెళ్ళేరు. పనిమనిషి మరో నౌకరుతో వెన్నెల షికారుకి బయలుదేరింది."

"అయితే మరీ మంచిది! కాని గోలచేసే పిల్లిపీక నులివేసినట్లుగా నీపీక నులిమేస్తాను."

"పిల్లిపీక నులిపెయ్యటమేమిటి, కోళ్ళని పీకనులిపేస్తారు కాని? ఇంత దొంగవై ఉండీ ఈ చిన్న విషయం తెలీదూ?"

"నన్ను చూస్తే నీకు భయం వెయ్యటం లేదా, అబ్బాయ్?" అడిగాడు దొంగ.

"చూస్తూనే ఉన్నావుగా! నేను కథలో ఒక పాత్రనని నాకు తెలియదూ? నిజంగా జీవితంలో జరిగే సంఘటనే అయితే నేను జోరుగా అరుద్దును. నే నేనుపు లంకించుగోగానే నువ్వు కాళ్ళకి బుద్ధిచెప్పి పరిగెడుదువు."

"ఓహో! అదా సంగతి. నువ్వు కథలో ఒకపాత్రవన్నమాట...ఐతే నడవనీ కథని."

అబ్బాయి దొంగ ముందున్న కుర్చీలో కూర్చుని మొదలెట్టాడు—"తస్కర మహాశయా! నువ్వు దొంగతనం ఎందుకు చేస్తున్నావు? నీకు ప్రపంచంలో సానుభూతి చూపించే మిత్రులెవరూ లేరా?"

'సోమేశ్వర్'

దొంగ ముఖకవళికలు ఒక్కమారుగా మారిపోయాయి. 'ఓస్! ఇంతేనా' అన్న భావం అతని ముఖంమీద రాసినట్టుగా కనిపించింది.

"ఇదా, నీ ఉద్దేశం. కాని అబ్బాయ్! ఇది పాత ప్లాటే! దొంగతనానికని, ఇంట్లోకొక దొంగ ప్రవేశిస్తాడు. అక్కడతనికి కనిపించిన ఒక చిన్న పిల్లడి నిర్మలమైనమనస్సు చూసి అతని మనస్సు మారిపోతుంది. అతను మళ్ళీ న్యాయబద్ధమైన ఒక నాగరిక వ్యక్తిలా జీవితం మొదలెడతాడు. అంతేనా? కాని నేనంత పిచ్చివాడి ననుకున్నావేమో! ఉహూఁ నీ వల్లో నేను పడనులే."

"ఒక క్షణం ఇక్కడే ఉండు, నీకు ఆకలిగా ఉందేమో–తినడానికేమేనా తెస్తాను" అని బయలు దేరాడు ఆ పిల్లడు. దొంగ అలాగే నిలబడ్డాడు. అబ్బాయి తీసుకొచ్చిన పూరీలు, మిఠాయి తిని, నీళ్ళు తాగి, తేన్చుతూండగా అబ్బాయి మళ్ళా అడిగాడు—

"అవును కానీ, నువ్వు దొంగతనం ఎందుకు చేస్తున్నావో చెప్పలేదే?"

పొంగివస్తున్నట్లున్న దుఃఖాన్ని మింగుతున్నట్లున్న గొంతుకతో దొంగ జవాబిచ్చాడు–"నాయనా! నాకుకూడా నీలాంటి వాడే కొడుకొకడున్నాడు. వాడు ఎన్నాళ్ళనుంచో ఆకలితో మాడిపోతున్నాడు."

"అదుగో మళ్ళీ పప్పులో కాలేస్తున్నావ్" అడ్డు తగిలాడబ్బాయి. "ఇంత వేగం అదంతా చెప్పేస్తే కథకి కావలసిన 2000 మాటలూ ఎలా వస్తాయ్!"

"ఐతే విను. నేనుకూడా ఒక ఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తూ ఉండేవాణ్ని. మా ఆఫీసరు ఒకనాడు ఇనప్పెట్టిలోంచి కొంత తీసుకుని ఆ నేరం నా మీదకి నెట్టేశాడు. నామాట వినేవాళ్ళెవరూ లేకపోయారు. ఉద్యోగం పోయింది—కాళ్ళరిగిపోయేటట్టు తిరిగినా కాని చేతికొచ్చేదికాదు. చూసే దిక్కులేక జబ్బుతో ఉన్న నా భార్య చచ్చిపోయింది. ఒక్కడే ఒక్కడైన ముద్దు కొడుకు ఆకలికి అలమటిస్తూ చావస్థితిగా ఉన్నాడు."

"అది సరేలే. అదప్పుడే విన్నాను— కాని వచ్చిన సమస్యేమిటంటే, ఇంక కథని ఎలా నడిపించడమా అని."

"అదెంతపని. నాపిల్ల డిగుస్థితివిని నీమనస్సు కరిగిపోతుందనుకో. అప్పుడు నువ్వు లోపలికెళ్ళి, మీ అమ్మ నెక్లేసు తీసుకొచ్చి ఆనందంతో నా కిచ్చేస్తావన్నమాట. ప్రవహిస్తున్న కన్నీళ్ళతో నిన్ను ఆశీర్వదించి నా దారిన నే పోతాను. ఎలా ఉంది కథ?" అడిగాడు దొంగ.

"ఆహాఁ! చాలా బావుంది. నే నేమంత వెర్రివెధవ ననుకున్నావా?" అన్నాడు డింభకుడు, ఈసడింపుగా.

దొంగకి కోపం వచ్చినట్టుంది. పళ్ళు పటపట కొరుకుతూ హుంకరించాడు—"నీ నోట్లో గుడ్డలు కుక్కేసి కాళ్ళూ చేతులూ కట్టి పారేద్దామనిపిస్తూంది. గట్టిగా మాట్లాడితే చేసేస్తాను కూడా!"

విసుగుదలతో, బోధపరుస్తున్నట్లుగా, అన్నాడు అబ్బాయి: "అలాగైతే ఈ కథకి ఏ సంపాదకుడూ తన పత్రికలో జాగా ఇవ్వడు."

"అయితే మరేంచేసేది? నాలాంటి పేదవాడిమీద దయ రావడంలేదూ? నువ్వు చాలా మంచివాడివి, వళ్ళుబాబూ, వెళ్ళి మీఅమ్మ నెక్లేసు తీసుకొచ్చి ఇచ్చేయ్. ఇంకా ఆలోచిస్తున్నావేం?"

"నా ఉద్దేశం ఈపాటికి కథలోకి పోలీసు వచ్చేయాలని."

టేబిలుకొత్తో' చెయ్యి తుడుచుకొని దొంగ లేచాడు. "అబ్బా!—ఇంక నేను వెళ్తానబ్బాయ్. భగవంతుడు నీకు మేలు చేస్తాడులే. ఇవాళ ఒక అపరాధం చేయ బోతున్న నన్ను నివారించావు. ఇవాళ నుంచీ, నేను దొంగతనం చెయ్యడం మానేద్దా మనుకుంటున్నాను. చేసి నా పాపపతేఁదీ లేదనుకో. కథకుడు నడిపి నట్లుగా నడుచుకునే పాత్రలమేకదా మనం."

ఆవలిస్తూ ఎరుపెక్కిన కళ్ళతో పిల్లడన్నాడు. "నాకూ కూడా నిద్దరొస్తోందనుకో, కాని ఈకథ ఇంకా రక్తికట్టలేదే. రొంపో, క్లైమాక్సూ, లేకుండా కథేమిటి!"

"కథలోకి 'ఇంటరెస్టు' తెప్పించాలంటే ఇప్పుడు నేను నీపీక పిసికేసి, మాంఛి లెదరు సూటుకేసులో నిన్ను కుక్కి తాళంవేసి, సినిమాపాట ఈలవేసుకుంటూ, సూటుకేసు ఊపుకుంటూ ముందరిద్వారంలోంచి దాటెయ్యాలి. కాని ఇలాంటి కథ అమెరికా లోని 'క్రైము' పత్రికల్లో తప్ప మరెవరూ వేసుకోరు."

సానుభూతి కనిపిస్తూ అబ్బాయిఅన్నాడు వెంటనే: "అవునవును. అది నిజమే! ఇలాంటికథలు మన పత్రికల్లో తక్కువే. వేసుకుంటారనుకో? కాని ఫరవాలేదులే—మనవాళ్ళుకూడా ముందడుగు వేస్తున్నారు. ఈసారొచ్చినపుడు నాప్రాణం తీసి మరీ వెళ్తావు కాబోసు."

తనసంచీ సర్దుకుంటూ దొంగలేచి నిలబడ్డాడు. "చూడబ్బాయ్!—కథకి కావలసిన రెండువేలమాటలూ పూర్తికావస్తున్నాయ్. ఇంక నేను సెలవు తీసుకోవాలి."

"ఉండుండు—పాపం, ఆకలితోపడున్న నీకొడుక్కి మిఠాయి పొట్లాం కట్టిఇస్తాను."

దొంగ ఫక్కున నవ్వాడు. "నాకొడుకు ఆకలితో మాడిపోతూ ఉండడం కథలో మాత్రమే. ఇప్పటికే వాడు ఒకటో రఖమైన కారు వేసుకొని షికార్లుకొడుతూ ఉంటాడులే."

"అయితే పద, ముందరితలుపు తీస్తాను."

"అహఁ హఁ—అలామాత్రం చెయ్యొద్దు. ద్వారం తెరుచుకోగానే చిరునవ్వుతో పోలీసువాడు ప్రత్యక్షమవుతాడు. కథల్లో పోలీసులకి అదిఒక అలవాటు కథలో దొంగ పట్టుబడి తీరుతాడుకదా!"


"మరి...ఐతే?"


"ఇంకేం! నేనిక్కడ నిలబడ్డటుగానే మాయమైపోతాను. చదువరుల కళ్ళల్లో మన్నుకొట్టడం ఏమంత కష్టం?"

అన్నట్లుగానే దొంగ, అక్కడికక్కడే గాలిలో లీనమయి పోయాడు. ★

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము


...అయిదవ భాగము













...సేయరచన...
నండూరి. రామమోహనరావు
బొమ్మలు.. బాపు









మారిన లోకం

[గతసంచిక తరువాయి]

నిద్రలేచి చూసేసరికి ఆ పర్వతం మీద పచ్చిక తివాసీ మీద పడుకుని ఉన్నాడు రిప్. కళ్లు నులుముకుని చుట్టూ చూశాడు. దివ్యంగా ప్రకాశిస్తున్న తేట ఉదయం. చుట్టుప్రక్కల పొదలలో పక్షులు గంతులు వేస్తూ గలభా చేస్తున్నాయి. ఆకాశంలో ఒక గద్ద విహంగాలకే కొండగాలికి ఎదురీదుతోంది. "తెల్లవార్లూ ఇక్కడే నిద్రపోయి ఉంటాను కాబోలు," అనుకున్నాడు రిప్. నిద్రపోయే ముందు జరిగిన సంఘటనల్ని స్మరించుకున్నాడు. సారా కూజా మోసుకొస్తున్న వింతమనిషి,... కొండల మధ్యనున్న పల్లపు ప్రదేశం, విచారంగా గడిపిన ఆ రహస్య స్థలం, తాగుతూ మునిగిన ఆ విచిత్ర వ్యక్తుల వింత ఆట, ఆ సారాయి కూజా,. "ఓ! అదే! ఆ కూజా మంచే, ఆ మాయదారి మంచే ఇంతపని చేసింది. ఏం సమాధానం చెప్పి విడిచేను మా ఆవిడకి!"—అనుకున్నాడు

తుపాకీ కోసం చుట్టూ వెదుకుతూ చూశాడు. కాని, ఎప్పుడూ శుభ్రంగా నూనె రాయించి నిగనిగలాడుతూండే తన తుపాకీ బదులు విచారంగా శిథిలావస్థలో ఉన్న తుపాకీ ఒకటి అతని కంటబడింది. దాని కొయ్యమంతా పుచ్చిపోయింది. మీట పూర్తిగా తుప్పుపట్టి, ఇంకా విరిగి రాలి పోయే స్థితిలో ఉంది. పిడి చాలా భాగం చెదలు పట్టిపోయింది. ఆ పర్వతాల్లోని రాక్షసులు తనను మంత్రించి, ఆ సారాతో స్పృహ లేకుండా చేసి, తన తుపాకీ కాజేశారని రిప్ అనుమానం. పైగా, తన వుల్ఫ్ కూడా కనిపించడం లేదు. ఏ ఉడతనో, పక్షినో తరుముకొని పోయిందేమో అని ఈల వేసి చూశాడు. "వుల్ఫ్!" అని గట్టిగా పిలిచాడు. ఆ కేక ఆ కొండల్లో ప్రతిధ్వనించి మారుమ్రోగి వినిపించింది. వుల్ఫ్ మాత్రం రాలేదు.

క్రిందటి సాయంకాలం తాను చూసిన లోయలోకి వెళ్లి వాళ్లెవరైనా కనిపిస్తే తన కుక్కను, తుపాకిని ఇచ్చేయమని అడగాలని నిర్ణయించుకున్నాడు. కాని లేవబోయేసరికి కీళ్లన్నీ పట్టుకుపోయాయి. ఒంట్లో మామూలు ఓపిక లేదని గ్రహించాడు. "ఈ కొండమీద పడకతో బాగా రొంప చేసింది," అనుకున్నాడు. "ఈ సారి కీళ్ల నొప్పులు ఏ కీళ్లవాతమైనా వచ్చి మంచం పట్టానా నా అదృష్టం పండినట్లే! మా ఇంటిది నన్ను కొన్నాళ్ళపాటు కొద్ది దయగా చూడొచ్చు," అనుకున్నాడు. కొంత కష్టంమీద ఎలాగో కాళ్ళు చేతులూ వ్యాయామం చేసుకుని నిమ్మళంగా ఆ లోయలోకి దిగాడు. క్రిందటి సాయంకాలం తాను, తన అనుచరుడూ కొండమీదికి ఎక్కివచ్చిన దారులా కనిపించింది.

కాని, ఆశ్చర్యం! నిన్న సాయంకాలం ఎండి ఉన్న ఆ వాగు ఇప్పుడు నురగలు క్రక్కుతూ, హోరుమని పెడుతూ ప్రవహిస్తోంది. దాని అంచు వెంబడి దుబ్బులూ, తుప్పలూ పట్టుకొని పైకి పాకుతూ, ఒక్కొక్కచోట పాకెరువలాగ అల్లుకుపోయి దట్టంగా అల్లుకొని పోయిన ద్రాక్షతీగల్ని తెంచి దారి చేసుకుంటూ పోయాడు.

చివరికి ఆ వాగు పక్క సుడులయం లాంటి ప్రదేశంలోకి మలుపు తిరిగేటప్పటికి వచ్చాడు. కాని, అక్కడ గతరాత్రి కనిపించిన దారికి అడ్డంగా ఎత్తైన పెద్దగోడ కట్టినట్టుంది. దానిమీదుగా నురగలు క్రక్కుతూ ఆ కొండవాగు ప్రవహించిపోయి, విశాలమైన, లోతైన, చుట్టూ దట్టంగా ఉన్న అడవి ప్రాకుల నీడలో చీకట్లు క్రమ్ముకొన్న ఒక చెరువులో పడుతోంది. పాపం రిప్ అక్కడే ఆగిపోవలసి వచ్చింది. అతడు మళ్ళీ తన కుక్క కోసం గట్టిగా ఈల వేశాడు. గొంతెత్తి పిలిచాడు. ఆ కొండవాలులో కొంచెం ఎండిపోయి ఉన్న ఒక ఎండిచెట్టుమీద గుంపులు గుంపులుగా కూర్చుని గోలగోల చేస్తున్న కాకులు గోల అతని పిలిచిన బదులు. నిర్భయంగా ఎండలో కూర్చున్న అవి అతని దురవస్థను చూసి గేలిచేస్తున్నట్టుంది. ఇక కర్తవ్యం ఏమిటి! క్రమంగా పొద్దెక్కుతోంది. ఉదయం ఫలహారం లేకపోవడంతో

నిస్సత్తువగా ఉంది. తన కుక్క, తుపాకీ పోవడం అతనికి మనస్సు మనస్సులో లేదు.

మరోకవంక, ఇంటికిపోయి భార్యఎదట పడ డానికి ధైర్యం చాలడం లేదు. అలాఅని ఇంటికి వెళ్ళకండా ఈకొండలమధ్య ఆకలితో మాడి చచ్చిపోవడమెల్లాగు. తల ఊపాడు, తుప్పు పట్టినతుపాకీతీసి బుజాన పెట్టాడు. ఆందోళనతో, ఆవేదనతో అదరిపోతున్న హృదయంతో ఇంటిదారిపట్టాడు.

ఊరు సమీపించినకొద్దీ అతనికి ఎవరో చాలామంది ఎదురవుతున్నారు. కాని, వారిలో పరిచితుడొక్కడూ కనిపించక పోవడం ఆశ్చర్యం వేసింది. నిజానికి ఆచుట్టు ప్రక్కల అతనికి పరిచయం లేని వ్యక్తే లేడని రిప్ నమ్మకం. వీళ్ళ దుస్తులుకూడా ఏమిటో కొత్తగా వింతగా ఉన్నాయి. ఎదురైన ప్రతి వ్యక్తి తనవంక ఆశ్చర్యంగా ఎగాదిగా చూస్తూ, గడ్డాన్ని నిముగుకుంటూ తొలిగి తొలిగి పోతున్నాడు. అంతా ఇలా చేస్తూండడంలో అప్రయత్నంగా రిప్ కికూడా చెయ్యి గడ్డం మీదికిపోయింది. దాంతో తనకు బారెడు పొడుగైన పెద్దగడ్డం పెరిగిందని గ్రహించాడు. అతని ఆశ్చర్యానికి మేర లేదు.

అప్పటికి ఊరి పొలిమేరలలోకి వచ్చేశాడు. ఏవో వింతవింతదుస్తులు వేసుకున్న కుర్రవాళ్ళంతా తెల్లగా నెరిసినఅతనిగడ్డాన్ని చూసి ఎగతాళిగా నవ్వుతూ, నానాహంగామా చేస్తూ అతనివెంటబడ్డారు. ఎదురు వచ్చిన కుక్కలన్నీ అతణ్ణిచూడగానే మామూలుగా తోకాడిస్తూ దగ్గరకు రాక పోగా, పెద్దపెట్టున మొరుగుతున్నాయి. వాటిలో ఒకటి అతనికి పరిచితమైనదిగా కనిపించ లేదు. అసలు ఆగ్రామమే చిత్రంగా అంతా మారిపోయినట్టుంది. జనసమ్మర్ధంగల పెద్ద గ్రామంగా మారిపోయింది. తానెన్నడూ చూడని ఇళ్ళు, వీధులూ కనిపిస్తున్నాయి. తనకు సుపరిచితమైన స్థలాలెన్నో మాయమైపోయినయి. ఇళ్ళ తలుపులమీద కొత్తకొత్తపేర్లేవో వ్రాసి ఉన్నాయి. కిటికీలలోంచి కొత్త కొత్త ముఖాలు తొంగిచూస్తున్నాయి. ఎటు చూసినా చిత్రంగా ఇంద్రజాలంలోలాగ మారుమోగిపోయింది. అతనిమనస్సు ఆలోచించడ మారంభించింది. తానూ, తన చుట్టూఉన్న సర్వప్రపంచం ఏదోమాయాజాలంవల్ల హఠాత్తుగా మారిపోయినట్టు కనిపిస్తూంది. అతి డాక్రిందటిరోజే అక్కడ నించి వెళ్ళాడు. ఇంతలోనే గ్రామమంతటా ఏమిటీమార్పు! ముత్తంమీద అది తన గ్రామమే; అందులో పొరపాటేమీ లేదు. ఎదురుగుండా కాట్స్కిల్ పర్వతాలు కనిపిస్తూనే ఉన్నాయి. దూరాన పాలపుంతలాగ హడ్సన్‌నది ప్రవహిస్తూనేఉంది. కొండలు, కోనలూ అన్నీ వెనకటిలాగ ఎక్కడివక్కడే ఉన్నాయి. రిప్ ఆందోళనకు అంతులేదు. "నిన్న రాత్రి,—దారిగుంప తెగ! ఆ సారా చేసింది,—ఇంతపని! అసలే అంతమాత్రమయిన నాబుద్ధిని బుగ్గిపాలుచేసేసింది!" అనుకున్నాడు.

కష్టం మీద దారి గుర్తుతెచ్చుకుంటూ, ఏక్షణంలో ఎటునించి తనభార్య కఠోర కంఠస్వరం వినిపిస్తుందో అని ప్రాణాలు బిగబట్టుకొని తనఇంటివద్దకు చేరుకున్నాడు. ఇల్లంతా పాడుపెట్టినట్టుంది. కప్పు కూలిపోయింది. కిటికీలు ఎక్కడివక్కడ మాయమయినయి. గుమ్మాలకు తలుపులు లేవు. తిండి లేక మాడి చావడానికి సిద్ధంగాఉన్న, సర్దార్ పోలికలుగల కుక్క ఒకటి అక్కడ తారట్లాడుతూంది. 'సర్దార్'అని పిలిచాడు. ఆ కుక్క పళ్ళుబిగబట్టి మూల్గుతూ పక్కకు తొలిగిపోయింది. "ఇది మరీ దారుణం! నా కుక్కకూడా నన్ను మరిచిపోయిందా?" అని నిట్టూర్చాడు.

మెల్లగా ఇంట్లో ప్రవేశించాడు రిప్. నిజానికి, ఏమాటకామాటే చెప్పుకోవాలి. అతని భార్య ఆ యింటికి ఎంతైనా చాకిరీచేసి ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచేది. అలాంటిది ఇప్పుడసలు ఇల్లంతా ఖాళీగా, "పాడ్లో!" అంటే "ఓ!" యంటూ, దయ్యాలకొంపలాగ ఉంది. ఇంట్లో ఎవరూ లేక పోవడంవల్ల అతనికి భార్యనుగురించిన దుడుకు కొంత ఉపశమించింది. గొంతు సవరించుకొని, భార్యను, పిల్లల్ని పేరుపేరు వరసనా పిలిచాడు. ఆ పాడుగోడలమధ్య అతని కంఠస్వరమే మారుమోగి మళ్ళీ వినిపించింది. తరువాత మళ్ళీ ఎప్పటి నిశ్శబ్దమే!

అక్కణ్ణించి, తాను మామూలుగా రోజూ వెళ్ళి కాలక్షేపంచేసే గ్రామీణ సత్రం దగ్గరికి వచ్చేసరికి, ఆ సత్రం అసలక్కణ్ణించి మాయమయింది. ఆ ప్రదేశంలో కలపచెక్కలతో కట్టిక ఒక పాతఇల్లు ఉంది. పెద్ద పెద్ద కిటికీలలో ఏర్పడిన సందులలో చింకిగోనెలను, చింపిరికోట్లను కుక్కారు. ఆ ఇంటి తలుపుమీద, "యూనియన్ హోటల్ ప్రొప్రయిటర్: జొనాథన్ డూలిటిల్" అని వ్రాసివుంది. వెనకటి డచ్ సత్రపు ముందర చల్లగా నీడనిస్తూవుండిన పెద్ద చెట్టుకి బదులు అక్కడ ఇప్పుడొక ఎత్తయిన స్తంభం ఉంది. ఆ స్తంభానికి చివర నక్షత్రాలు, చారలూగల జెండా ఒకటి గాలికి రెప రెప కొట్టుకుంటూంది. రిప్‌కి ఇదంతా అత్యాశ్చర్యకరంగా, అగమ్యగోచరంగా ఉంది. గోడమీద జార్జిచక్రవర్తి పటం మాత్రం అతడు గుర్తుపట్టగలిగాడు. కాని, అదీ చిత్రంగా చాలా మారిపోయింది, వెనకటి సత్రపు అరుగుమీద ఆ పటంకింద కూచుని తాను ఎన్ని వందల చుట్టలు తగలేశాడో పూర్వం! చక్రవర్తి పటంలో ఎర్రకోటుకి బదులు ఇప్పుడు నీలపుకోటు వెలిసింది. ఎడమచేతిలో రాజలాంఛనమైన ఖడ్గానికి బదులు ఒక చిన్న శస్త్రం ఉంది. తలపైన కాక్ హాట్ మాత్రం ఉంది. దిగువను 'జెనరల్ వాషింగ్టన్' అంటూ ఏవో అక్షరాలు కూడా వ్రాసివున్నాయి.

ఆ హోటలు ముందుగల స్థలంలో జనం గుంపుగా మూగారు. అందులో ఒక్క ముఖమూ రిప్ గుర్తుపట్టలేడు. అసలు అచటి ప్రజల స్వభావమే పూర్తిగా మారిపోయినట్టు కనిపిస్తూంది. పూర్వం నిద్రపోతూన్నట్టు ప్రశాంతంగా ఉండిన అచటి వాతావరణం ఇప్పుడెంతో హడావిడిగా, ఆర్భాటంగా, ఆవేగమయంగా కనిపిస్తూంది. విశాలమైన నుదురూ, మధ్య సొట్టగల చిన్న గడ్డంతో, నోట్లో పెద్ద పొగగొట్టంతో పూర్వం సదా అక్కడ కూచుని, పెదవి చేటయిన మాటలకు బదులు పొగమబ్బులతోనే బహు విషయాలు ఉపన్యసిస్తూండిన నికోలస్ వడ్డర్ గాని, పాత వార్తాపత్రికలలోనించి అద్భుత విషయాలను త్రవ్విపోస్తూ వుండిన బడిపంతులు వాన్ బమ్మెల్ గాని కనిపిస్తారేమో అని అందరి ముఖాలూ తేరిపార చూశాడు. వాళ్ళకిబదులు బక్కగా, పైత్యప్రకోపంగల రోగిలాగ కనిపించే ఒక వ్యక్తి కోటుజేబులనిండా ఏవో కరపత్రాలకట్టలు దోపుకుని, మానవుల హక్కులను గురించి, ఎన్నికలను గురించి, ప్రజాప్రతినిధుల యోగ్యతలను, బాధ్యతలను గురించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనుగురించి, వాన్‌వింకిల్‌కి మరీ ఆందోళన కలిగించిన బాబిలన్ భాషలో గడగడ మాట్లాడేస్తున్నాడు.

అతిగా పెరిగిపోయిన దాడీతో, తుప్పు పట్టిపోయిన తుపాకిగొట్టంతో, చీలిక లై జీరాడుతూన్న మకిలగుడ్డలతో, వెంటబడి వస్తూన్న పిల్లలతో, ఆడవాళ్ళతో కూడిన గుంపుతో రిప్ అక్కడికి వచ్చేసరికి, అచటి గ్రామీణ రాజకీయవేత్తలందరి దృష్టులు ఒక్కసారిగా అతనివంకకు మరలినయి. వెంటనే వాళ్ళంతా ఆయనచుట్టూ మూగారు అత్యాశ్చర్యంతో నఖశిఖపర్యంతం ఎగా

★ మారిన లోకం ★

నిగా చూశారు. ఉపన్యాసకుడు అతణ్ణి జబ్బపట్టుకుని కొంచెం ప్రక్కకు తీసుకువెళ్ళి, "మీరు ఏపక్షానికి వోటు చేయదలచుకున్నారు?" అని అడిగాడు. రిప్ నిర్విణ్ణుడై అయోమయపు శూన్య దృక్కులతో వారి వంక అలాగే చూస్తూ నిలబడిపోయాడు. బాగా చలాకీగా కనిపిస్తున్న పొట్టివాడొకడు ఇంకో జబ్బపట్టుకుని అతణ్ణి రెండోవైపుకి లాగి, కాళ్ళెత్తి బొటనవేళ్ళమీద నిలబడి రిప్ చెవిలో మెల్లగా, "ఇంతకీ తమరిది ఫెడరల్ పక్షమా? డెమొక్రాటిక్ పక్షమా?" అని అడిగాడు. రిప్‌కి అసలా ప్రశ్న అర్థంకాక విస్తుపోయి చూస్తున్నాడు. ఇంతలో, మాటకారిననే ధీమాగల ఒక టోపీపెద్దమనిషి జనాన్ని మోచేతులతో ఇటూ అటూ నెట్టివేసి దారిచేసుకుంటూ రిప్‌వాన్ వింకిల్ ఎదటికివచ్చి, ఎడమచేయి వయ్యారంగా నడుముమీద ఆన్చి, కుడిచేత్తో చేతికర్రపట్టుకొని నిలబడి చురుకైన తనచూపులు శూలాల్లాగ రిప్ ఆత్మలోకంటా గుచ్చుకునేటట్టు చూస్తూ ఇలా అన్నాడు. "ఎవరయ్యా నువ్వు? తుపాకి బుజానపెట్టుకుని పెద్ద అల్లరిమూకను వెంటవేసుకుని ఎన్నికల ప్రచారసభకి రావడంలో నీ ఉద్దేశమేమిటి? ఈ గ్రామంలో తిరుగుబాటు లేవదీద్దామనా?"

రిప్ ఆశ్చర్యంతో, "అయ్యోఖర్మం! అయ్యా! నేనో నిర్భాగ్యుణ్ణి. నాది ఈ ఊరే. చక్రవర్తి ప్రభుత్వానికి నేను పూర్తిగా విధేయుణ్ణి?" అన్నాడు.

ఈలోగా ప్రక్కన నుంచుని ఉన్నవారిలోంచి "టోరీ! చక్రవర్తి గూఢచారి! కొంది శిశుకు? పట్టుకోండి, తన్నండి, తరమండి." అంటూ కేకలు బయలుదేరాయి. అప్పైన ఆ టోపీపెద్దమనిషి అతికష్టంమీద గాని ఆజనాన్ని సముదాయించి శాంతింపజేయలేకపోయాడు. జనంలో కలకలం సద్దుమణిగిన తరువాత, ఆ టోపీపెద్దమనిషి, "ఏంపనిమీదవచ్చావిక్కడికి? ఎవరికోసం?" అని మెల్లగా రిప్‌ని ప్రశ్నించాడు. పాపం రిప్ దీనంగా, "నేను ఎవ్వరికీ ఏవిధమైన హానికలిగించే వాణ్ణి కాను. పూర్వం ఇక్కడ ఉండిన సత్రపు అరుగుమీద రోజూ కలుసుకుంటూ ఉండిన మా స్నేహితుల్లో ఎవరైనా కనిపిస్తారేమో అని వచ్చాను." అన్నాడు.

"ఎవరా స్నేహితులు? వాళ్ళ పేర్లు చెపుతావా?"

రిప్ ఒక్కనిముషం ఆలోచించి, "నికొలస్ వెడ్డర్ గారు ఎక్కడ ఉన్నారు?" అని అడిగాడు.

కొంతసేపు నిశ్శబ్దం ఎవరూమాటాడలేదు. ఇంతలో నోటినిండా చిలుముగొట్టపు పొగపీల్చిన ఒక వృద్ధుడ ఇలా అన్నాడు. "నికొలస్ వెడ్డరా? అబ్బో! ఆయన మరణించి అప్పుడే పద్దెనిమిదేళ్ళయిందిగా! అర్చివనక శ్మశానంలో ఆయన గోరీమీద, ఆయన్నిగురించి వ్రాసిన ఒక కర్రపలక ఉండేది. ఈమధ్య అదీ క్రమంగా శిథిలమయిపోయింది."

"బ్రూమ్ డచ్చర్ గారు ఉన్నారా?"

"అరె! యుద్ధం ప్రారంభమవుతూనే ఆయన సైన్యంలో చేరిపోయాడు. స్టోనీపాయింట్ దగ్గర యుద్ధంలో చచ్చిపోయాడంటారు కొందరు. ఆంటొనీనోస్ దిగువ ఏదో సుడిగుండంలో చిక్కుకుని మునిగిపోయాడంటారు మరికొందరు. ఏది నిజమో, ఏది అబద్ధమో గాని, మళ్ళీ ఆయన ఇంటిముఖం చూడని మాటమాత్రం నిజం."

"పోనీ, బడిపంతులు వాన్‌బమ్మెల్ గారయినా ఉన్నారా?"

"ఆయనా యుద్ధంలోకివెళ్ళి పెద్దదళనాయకుడై, ప్రస్తుతం కాంగ్రెసు సభ్యుడుగా ఉన్నాడు."

తన ఇల్లు, స్నేహితులూ, గ్రామం ఇంతలోనే ఇంతదారుణంగా మారిపోయి ప్రపంచంలో తాను ఒంటరివాడయిపోవడం-రిప్‌కి అమిత విచారం కలిగించింది.

తాను ఏప్రశ్న వేసినా, అత్యాశ్చర్యకరమైన జవాబులే వస్తున్నాయి. తనకు తెలియకుండా అకస్మాత్తుగా ఎంతోకాలం గడిచిపోయినట్టు మాట్లాడుతున్నారు, అంతా. యుద్ధంట! కాంగ్రెస్‌ట! స్టోనీపాయింట్‌ట! ఏమిటో ఈ మాటలకు అర్థాలే తనకు బోధపడటంలేదు. ఇక తన స్నేహితులను ఎవరినిగురించి అడగడానికీ ధైర్యం చాలకపోయింది. నిస్పృహతో, గద్గదస్వరంతో "పోనీ ఇక్కడ ఎవరైనా రిప్‌వాన్‌వింకిల్‌ని ఎరుగుదురా?" అని ప్రశ్నించాడు.

"రిప్‌వాన్‌వింకిలా? ఎరక్కేం!" అన్నారు వెంటనే ఇద్దరుముగ్గురు ఒకేసారి. "అడుగో! ఆ ఎదురుగుండా ఉన్న చెట్టు నానుకుని కూచున్నాడే, ఆ అవతారమే రిప్‌వాన్‌వింకిల్!"

రిప్ అటు చూశాడు. సరిగ్గా ముమ్మూర్తులా, తనలాగే, తాను పర్వతంమీదకి వెళ్ళేరోజున ఉన్నట్టే కనిపిస్తున్న ఒక వ్యక్తి ఆచెట్టు నానుకుని కూచునిఉన్నాడు. తనలాగే వాడూ పరమబద్ధకస్తుడులాగా, సోమరిలాగ, చింపిరిగుడ్డలు కట్టుకుని, అక్షరాలా తననోట్లోంచి ఊడిపడ్డట్టు ఉన్నాడు.

అతడికి ఇక ఏమీ తోచలేదు. ఆందోళన పడిపోయాడు. అసలు తానెవరు? తాను రిప్‌వాన్‌వింకిల్ కాదా? ఈ కంగారంతా చూసి, టోపీపెద్దమనిషి మళ్ళీ అందుకుని, అతని ఊరూపేరూ అడిగాడు.

"ఏమో భగవంతుడికే తెలియాలి!" అన్నాడు రిప్ పిచ్చివాడిలా. "నేను మారిపోయాను. ఇప్పుడు నే నెవరినో నాకే తెలియదు. అడుగో అక్కడ కూచున్నవాడే నేను. కాదు, కాదు, వాడెవడో నావేషం వేసుకున్నాడేమో! నిన్న రాత్రిదాకా మామూలుగానే ఉన్నాను. రాత్రి ఆ పాపిష్టిపర్వతంమీద పడుకుని నిద్రపోయాను. వాళ్ళు నా తుపాకి మార్చేశారు. నన్నూ మార్చేశారు. అంతా మారిపోయింది. ఇప్పుడు నాపేరేమిటో, నేనెవణ్ణో... చెప్పలేను, చెప్పలేను... నాకే తెలియదు," అన్నాడు.

చుట్టూ నిలబడినవారంతా ఒకళ్ళ ముఖాలకేసి ఒకళ్ళు చూసుకుంటున్నారు. సాభిప్రాయంగా తలలూపుతున్నారు. మునివేళ్ళ చివళ్ళతో నుదుటిమీద కొట్టుకుంటున్నారు. ఒకవంక గుసగుసలు బయలు



మారినలోకం



దేరినయి. "ఆ తుపాకీ లాక్కుని దాచిపెట్టి ముసలాడు గలాటా చేయకుండా కట్టుదిట్టం చేయడం అవసరం" అన్నారు అందులో ఒకరు. ఈమాట వినగానే టోపీపెద్దమనిషి ఆ జనంలోంచి చల్లగా జారిపోయాడు. ఈ క్లిష్టపరిస్థితిలో పరిశుభ్రంగా, నాజూకుగా ఉన్న ఒక స్త్రీ చంకలో దిబ్బస కొవ్వులాంటి బిడ్డను చంకనెత్తుకుని ఆ జనంలోంచి దారిచేసుకుంటూ ఈ పొడుగు గడ్డం ముసలాణ్ణి తేరిపార చూడడానికి దగ్గిరికి వచ్చింది. ఈ తెల్లగడ్డం తాతను చూసి పసివాడు జడుసుకుని ఏడుపు ప్రారంభించాడు. "రిప్! కాస్త ఊరుకో నాయనా! నువ్వొకడివి నాకు వెధవగోల! ఆ తాత నిన్నేం పీక్కుతినడులే!" అంటూ నయాన, భయాన వాణ్ణి సముదాయించింది. ఆ పాప పేరు, ఆ తల్లిరూపం, ఆమె కంఠస్వరం రిప్‌మనస్సులో ఏదో కలవరం చెలరేగింది: ఏవేవో జ్ఞాపకానికి రావడం మొదలు పెట్టింది.

"తల్లీ! నీ పేరేమిటమ్మా?" అని అడిగాడు.

"జూడిత్ గ్గ్డెనీర్"

"మీతండ్రి పేరు?"

"అయ్యో! మాతండ్రా? రిప్‌వాన్ వింకిల్ అనీ...ఇరవయ్యేళ్ళక్రిందట తుపాకీ పట్టుకొని వేటకంటూ ఆపర్వతాల్లోకి వెళ్ళిపోయాడు. ఇంతవరకు తిరిగి రాలేదు సరికదా, ఏమయిపోయాడో జాడకూడా చెప్పినవారు లేరు. మానాన్నతో వెళ్ళిన పెంపుడుకుక్క మాత్రం ఒంటరిగా తిరిగి వచ్చేసింది. ఆతుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడో, రెడ్డిండియన్లే ఎత్తుకుపోయారో — తెలియదు. అప్పటికి నాకు బాగా చిన్నతనం," అంది.

రిప్ అడగదలచుకున్న ముఖ్యమైన ప్రశ్న ఒక్కటిమాత్రం మిగిలింది. వణుకుతూ తొట్రుపడుతూ అడిగాడు:

"అయితే మీఅమ్మ ఇప్పుడు ఎక్కడుంది?

"ఏం చెప్పను? మాగ్రహచారం! తర్వాత కొన్నాళ్ళకి మాఅమ్మకూడా చచ్చిపోయింది. న్యూ ఇంగ్లండునించివచ్చిన ఒక వర్తకుడిపైన కోపంవచ్చి అరుస్తూ, ఆ ఉద్రేకంలో ఒక రక్తనాళం పగిలి చచ్చిపోయింది.

ఈవిషయం విన్నమీదట అతని ఆందోళన కొంత ఉపశమించింది. ఇక నిగ్రహించుకోలేకపోయాడు. కూతురుని, ఆమె బిడ్డనూ దగ్గరకు తీసుకుని, తల్లీ! నేనేనమ్మా! మీ నాన్నను. వెనకబలంగా పడుచువాడిలాగే ఉండేవాణ్ణి. ఇప్పుడు ముసలివాణ్ణయిపోయినట్లున్నాను. రిప్‌వాన్‌వింకిల్‌ని, నిర్భాగ్యుడైన ఈరిప్‌వాన్ వింకిల్‌ని ఇక్కడ ఎవ్వరూ ఎరుగరా?" అని అరిచాడు.

దాంతో అంతా దిగ్భ్రాంతులై నిలబడిపోయారు. ఇంతలో వెనకనించి ఎవరో ఒక మూడుకాళ్ళ ముసలిది కళ్ళకి చెయ్యి అడ్డుపెట్టుకుని చూస్తూ, రిప్‌ని తేపారచూసి "అయ్యో! అయ్యో! ఇంకా సందేహమేమిటర్రా? రిప్ అన్నయ్యే! రా అన్నయ్యా! రా! తల్లీతోళ్ళలాగ ఉండేవాళ్ళం మళ్ళా ఎన్నాళ్ళకి కనపడ్డావ్! అని ఆయాసం వచ్చేటంత వేగంగా అనేసింది.

ఆ ఇరవైసంవత్సరాలూ తనకు ఒక్కరాత్రి నిద్రలో గడిచి పోయినయ్యంటూ రిప్ తన కథంతా చెప్పాడు. అక్కడివాళ్లు కళ్ళింత చేసుకుని ఆచిత్రకథ విన్నారు. ఒకరి ముఖాలొకరు చూసుకునేవాళ్ళు, నాలికలు బుగ్గన పెట్టి తెల్లబోయి చూస్తూ నిలబడినవాళ్లు!

ఆపారవశ్యం కొంత ఉపశమించిన మీదట ఆ టోపీపెద్దమనిషి మళ్ళీ మధ్యకి వచ్చి, మూతి చివళ్లు సుళ్లుతిరిగేటట్లు బిగించిపట్టి, సాలోచనగా తలూపుతూ కొంచెం నిదానించి చూశాడు. ఇదంతా చూస్తూ చుట్టూ ఉన్న జనమంతా అలాగే తలలూపారు.

చివరికి అదే సమయానికి ఆరోడ్డుమీద నించి పోతూన్న వృద్ధుడు పీటర్ వాండెర్ డాంక్ అభిప్రాయం కనుక్కుని అలా చెయ్యడానికి అంతా తీర్మానించారు. ఇతడు ఆరాష్ట్రపు ప్రాచీనచరిత్ర రచించిన వాండెర్ డాంక్ వంశస్థుడు. ప్రస్తుతం ఇతడే ఆగ్రామమంతటికీ వృద్ధపితామహుడు. ఆ గ్రామానికీ ఆప్రాంతానికీ సంబంధించిన ప్రాచీనగాథ లేవి కావలసివచ్చినా ఆయన్ని అడగవలసిందే. ఆయన రిప్‌ని తేలికగా గుర్తుపట్టాడు. అతడుచెప్పిన విషయాలన్నిటినీ సంతృప్తికరంగా ధ్రువపరిచాడు. కాట్స్కిల్ పర్వతాలలో సర్వదా చిత్రవిచిత్రవ్యక్తులు కనిపించే వారన్నమాట తాను చాలాసార్లు విన్నట్లు ఆయన చెప్పాడు. అచటి హడ్సన్ నదినీ, ఆప్రాంతాన్నీ మొదటకనుగొన్న హెండ్రిక్ హడ్సన్ అనే మహాపురుషుడు ఇరవయ్యేళ్ళకొకసారి ఆప్రాంతానికి వచ్చి పరిశీలిస్తూ ఉంటాడనీ, ఈవిధంగావచ్చి ఆనదినీ ఆనది పేరుతోనే దానిఒడ్డున వెలసనగరాన్నీ చూచిపోవడానికి హెండ్రిక్‌కి అతని పరివారానికీ అనుమతి ఉన్నదనికూడా తాను విన్నాడు. అంతేకాదు; వారు తమప్రాచీన డచ్ వేషాలలో ఆపర్వతపు లోయలో నైన్‌పిన్స్ (తొమ్మిది మేకుల) బంతిఆట ఆడుతూ ఉండగా తన తండ్రికూడా ఒకసారి చూసినట్లు తనతో చెప్పాడని కూడా అన్నాడు. ఇదంతా ఎందుకు? ఒక వేసవి సాయంకాలం పెద్ద ఉరుముల్లాగ వినిపించే వాళ్ళబంతులు దొర్లిన చప్పుళ్లు తానే స్వయంగా విన్నానని కూడా చెప్పాడు.

ఇక కథ క్లుప్తంగా చెపితే సరిపోతుంది. క్రమంగా ఆగుంపులో జనమంతా చెదిరిపోయి, అంతకన్న ముఖ్యమైన తమ ఎన్నికల పని చూసుకుంటానికి వెళ్ళిపోయారు. రిప్ కూతురు తండ్రిని వెంటబెట్టుకుని పోయి తన ఇంట్లోనే ఉంచుకుంది. ఆమెకు సంపన్నుడూ, యోగ్యుడూ అయిన పెనిమిటి, సర్వసౌకర్యాలుగల మంచి ఇల్లూ ఉన్నాయి. అల్లుడు చిన్నతనంలో తన బుజాలమీద ఎక్కి ఆడుకున్న పొరుగు పిల్లలలో ఒకడని రిప్‌కి తెలిసి, సంతోషించాడు. ఇక రిప్ కొడుకూ వారసుడూ అయిన చిన్నరిప్ ముమ్మూర్తుల తండ్రికి నకలుగా తయారయాడు. ఒకచోట పొలంపనికి కుదిరాడు. కాని పూర్తిగా తండ్రిపోలిక రావడంవల్ల అతడూ తనపని మినహా తక్కిన పనులు మాత్రమే శ్రద్ధగా చేయగలడు.

రిప్ మళ్ళీ యథాప్రకారం పూర్వపు షికార్లూ, అలవాట్లూ ఆచరణలో పెడు

(56-వ పేజీ చూడండి)

★ మారిన లోకం ★

దిగా చూశారు. ఉపన్యాసకుడు అతణ్ణి జబ్బపట్టుకుని కొంచెం ప్రక్కకు తీసుకు వెళ్ళి, "మీరు ఏపక్షానికి వోటు చేయదలచుకున్నారు?" అని అడిగాడు. రిప్ నిర్విణ్ణుడై అయోమయపు శూన్య దృక్కులతో వారి వంక అలాగే చూస్తూ నిలబడిపోయాడు. బాగా చలాకీగా కనిపిస్తూన్న పొట్టివాడొకడు ఇంకో జబ్బపట్టుకుని అతణ్ణి రెండోవైపుకి లాగి, కాళ్ళెత్తి బొటన వేళ్ళమీద నిలబడి రిప్ చెవిలో మెల్లగా, "ఇంతకీ తమరిది ఫెడరల్ పక్షమా? డెమొక్రాటిక్ పక్షమా?" అని అడిగాడు. రిప్‌కి అసలా ప్రశ్నే అర్థంకాక విస్తుపోయి చూస్తున్నాడు. ఇంతలో, మాటకారిననే ధీమాగల ఒక టోపీ పెద్దమనిషి జనాన్ని మోచేతులతో ఇటూ అటూ నెట్టివేసి దారిచేసుకుంటూ రిప్ వాన్ వింకిల్ ఎదటికివచ్చి, ఎడమచేయి వయ్యారంగా నడుముమీద ఆన్చి, కుడి చేత్తో చేతికర్రపట్టుకొని నిలబడి చురుకైన తనచూపులు శూలాల్లాగ రిప్ ఆత్మలో కంటా గుచ్చుకునేటట్టు చూస్తూ ఇలా అన్నాడు. "ఎవరయ్యా నువ్వు? తుపాకి బుజానపెట్టుకుని పెద్ద అల్లరిమూకను వెంట వేసుకుని ఎన్నికల ప్రచారసభకి రావడంలో నీ ఉద్దేశమేమిటి? ఈ గ్రామంలో తిరుగుబాటు లేవదీద్దామనా?"

రిప్ ఆశ్చర్యంతో, "అయ్యోఖర్మం! అయ్యా! నేనో నిర్భాగ్యుణ్ణి. నాది ఈ ఊరే. చక్రవర్తి ప్రభుత్వానికి నేను పూర్తిగా విధేయుణ్ని?" అన్నాడు.

ఈలోగా ప్రక్కన నుంచుని ఉన్న వారిలోంచి "టోరీ! చక్రవర్తి గూఢచారి! కొంది శీకుడు? పట్టుకోండి, తన్నండి, తరమండి." అంటూ కేకలు బయలుదేరాయి. ఆపైన ఆ టోపీ పెద్దమనిషి అతికష్టంమీద గాని ఆజనాన్ని సముదాయించి శాంతింపజేయలేకపోయాడు. జనంలో కలకలం సద్దుమణిగిన తరువాత, ఆ టోపీ పెద్దమనిషి, "ఏంపనిమీదవచ్చావిక్కడికి? ఎవరికోసం?" అని మెల్లగా రిప్‌ని ప్రశ్నించాడు. పాపం రిప్ దీనంగా, "నేను ఎవ్వరికి ఏవిధమైన హానికలిగించే వాణ్ని కాను. పూర్వం ఇక్కడ ఉండిన సత్రవు అరుగుమీద రోజూకలుసుకుంటూ ఉండిన మా స్నేహితుల్లో ఎవరైనా కనిపిస్తారేమో అని వచ్చాను." అన్నాడు.

"ఎవరా స్నేహితులు? వాళ్ళ పేర్లు చెపుతావా?"

రిప్ ఒక్కనిముషం ఆలోచించి, "నికొలస్ వెడ్డర్ గారు ఎక్కడ ఉన్నారు?" అని అడిగాడు.

కొంతసేపు నిశ్శబ్దం ఎవరూమాటాడలేదు. ఇంతలో నోటినిండా చిలుముగొట్టుపు పొగపీల్చిన ఒక వృద్ధుడ ఇలా అన్నాడు. "నికొలస్ వెడ్డరా? అబ్బో! ఆయన మరణించి అప్పుడే పద్దెనిమిదేళ్ళయిందిగా! ఆర్చివెనక శ్మశానంలో ఆయన గోరీమీద, ఆయన్నిగురించి వ్రాసిన ఒక కర్రపలక ఉండేది. ఈమధ్య అదీ క్రమంగా శిథిలమయిపోయింది."

"బ్రూమ్ డచ్చర్ గారు ఉన్నారా?"

"అరె! యుద్ధం ప్రారంభమవుతూనే ఆయన సైన్యంలో చేరిపోయాడు. స్టోనీ పాయింట్ దగ్గర యుద్ధంలో చచ్చిపోయాడంటారు కొందరు. ఆంటొనీనోస్ దిగువ ఏదో సుడిగుండంలో చిక్కుకుని మునిగిపోయాడంటారు మరికొందరు. ఏది నిజమో, ఏది అబద్ధమోగాని, మళ్ళీ ఆయన ఇంటిముఖం చూడని మాటమాత్రం నిజం."

"పోనీ, బడిపంతులు వాన్‌బమ్మెల్ గారయినా ఉన్నారా?"

"ఆయనా యుద్ధంలోకివెళ్ళి పెద్దదళనాయకుడై, ప్రస్తుతం కాంగ్రెసు సభ్యుడుగా ఉన్నాడు."

తన ఇల్లు, స్నేహితులూ, గ్రామం ఇంతలోనే ఇంతిదారుణంగా మారిపోయి ప్రపంచంలో తాను ఒంటరివాడయిపోవడం-రిప్‌కి అమిత విచారం కలిగించింది.

తాను ఏప్రశ్న వేసినా, అత్యాశ్చర్యకరమైన జవాబులే వస్తున్నయి. తనకు తెలియకుండా అకస్మాత్తుగా ఎంతోకాలం గడిచిపోయినట్టు మాట్లాడుతున్నారు గా, అంతా. యుద్ధంట! కాంగ్రెస్‌ట! స్టోనీ పాయింట్‌ట! ఏమిటో ఈ మాటలకు అర్థాలే తనకు బోధపడటంలేదు. ఇక తన స్నేహితులను ఎవరినిగురించి అడగడానికీ ధైర్యం చాలకపోయింది. నిస్పృహతో, గద్గదస్వరంతో "పోనీ ఇక్కడ ఎవరైనా రిప్‌వాన్‌వింకిల్‌ని ఎరుగుదురా?" అని ప్రశ్నించాడు.

"రిప్‌వాన్‌వింకిలా? ఎరక్కేం!" అన్నారు వెంటనే ఇద్దరుముగ్గురు ఒకేసారి. "అదుగో! ఆ ఎదురుగుండా ఉన్నచెట్టు నానుకుని కూచున్నాడే, ఆ అవతారమే రిప్‌వాన్‌వింకిల్!"

రిప్ అటు చూశాడు. సరిగా ముమ్మూర్తులా, తనలాగే, తాను పర్వతంమీదకి వెళ్ళేరోజున ఉన్నట్టే కనిపిస్తూన్న ఒక వ్యక్తి ఆచెట్టు నానుకుని కూచునిఉన్నాడు. తనలాగే వాడూ పరమబద్ధకస్తుడులాగా, సోమరిలాగ, చింపిరిగుడ్డలు కట్టుకుని, అక్షరాలా తననోట్లోంచి ఊడిపడ్డట్టు ఉన్నాడు.

అతడికి ఇక ఏమీ తోచలేదు. ఆందోళనపడిపోయాడు. అసలు తానెవరు? తాను రిప్‌వాన్‌వింకిల్ కాదా? ఈ కంగారంతా చూసి, టోపీ పెద్దమనిషి మళ్ళీ అందుకుని, అతని ఊరూపేరూ అడిగాడు.

"ఏమో భగవంతుడికే తెలియాలి!" అన్నాడు రిప్ పిచ్చివాడిలా. "నేను మారిపోయాను. ఇప్పుడు నేనెవరినో నాకే తెలియదు. అదుగో అక్కడ కూచున్నవాడే నేను. కాదు, కాదు, వాడెవడో నావేషం వేసుకున్నాడేమో! నిన్నరాత్రి దాకా మామూలుగానే ఉన్నాను. రాత్రి ఆ పాపిష్ఠిపర్వతంమీద పడుకుని నిద్రపోయాను. వాళ్ళు నా తుపాకి మార్చేశారు. నన్నూ మార్చేశారు. అంతా మారిపోయింది. ఇప్పుడు నాపేరేమిటో, నేనెవణ్నో... చెప్పలేను, చెప్పలేను...నాకే తెలియదు," అన్నాడు.

చుట్టూ నిలబడినవారంతా ఒకళ్ళముఖాలకేసి ఒకళ్ళు చూసుకుంటున్నారు. సాభిప్రాయంగా తలలూపుతున్నారు. మునివేళ్ళ చివళ్ళతో నుదుటిమీద కొట్టుకుంటున్నారు. ఒకవంక గుసగుసలు బయలు

★ మారినలోకం ★

దేరినయి. "ఆ తుపాకీ లాక్కుని దాచిపెట్టి ముసలాడు గలాటా చేయకుండా కట్టుదిట్టం చేయడం అవసరం" అన్నారు అందులో ఒకరు. ఈమాట వినగానే టోపీపెద్దమనిషి ఆ జనంలోంచి చల్లగా జారిపోయాడు. ఈ క్లిష్టపరిస్థితిలో పరిశుభ్రంగా, నాజూకుగాఉన్న ఒకస్త్రీ చంకలో దిబ్బస కొక్కులాంటి బిడ్డను చంక నెత్తుకుని ఆ జనంలోంచి దారిచేసుకుంటూ ఈ పొడుగుగడ్డం ముసలాణ్ణి తేరిపార చూడడానికి దగ్గిరికి వచ్చింది. ఈ తెల్లగడ్డం తాతను చూసి పసివాడు జడుసుకుని ఏడుపు ప్రారంభించాడు. "రిప్! కాస్త ఊరుకో నాయనా! నువ్వొకడివి నాకు వెధవగోల! ఆ తాత నిన్నేం పీక్కు తినడులే!" అంటూ నయాన, భయాన వాణ్ణి సముదాయించింది. ఆ పాప పేరు, ఆ తల్లిరూపం, ఆమె కంఠస్వరం రిప్ మనస్సులో ఏదో కలవరం చెలరేగింది: ఏవేవో జ్ఞాపకానికి రావడం మొదలు పెట్టింది.

"తల్లీ! నీ పేరేమిటమ్మా?" అని అడిగాడు.

"జూడిత్ గార్డెనీర్"

"మీతండ్రి పేరు?"

"అయ్యో! మాతండ్రా? రిప్‌వాన్ వింకిల్ అనీ... ఇరవయేళ్లక్రిందట తుపాకీ పట్టుకొని వేటకంటూ ఆపర్వతాల్లోకి వెళ్ళిపోయాడు. ఇంతవరకు తిరిగి రాలేదు సరికదా, ఏమయిపోయాడో జాడకూడా చెప్పినవారు లేరు. మానాన్నతో వెళ్ళిన పెంపుడుకుక్క మాత్రం ఒంటరిగా తిరిగి వచ్చేసింది. ఆతుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడో, రెడ్డిండియన్లే ఎతుకుపోయారో — తెలియదు. అప్పటికి నాకు బాగా చిన్నతనం," అంది.

రిప్ అడగదలచుకున్న ముఖ్యమైన ప్రశ్న ఒక్కటిమాత్రం మిగిలింది. వణుకుతూ తొట్రుపడుతూ అడిగాడు:

"అయితే మీఅమ్మ ఇప్పుడు ఎక్కడుంది?

"ఏం చెప్పను? మాగ్రహచారం! తర్వాత కొన్నాళ్లకి మాఅమ్మకూడా చచ్చిపోయింది. న్యూ ఇంగ్లండునించివచ్చిన ఒక వర్తకుడిపైన కోపంవచ్చి అరుస్తూ, ఆ ఉద్రేకంలో ఒక రక్తనాళం పగిలి చచ్చిపోయింది.

ఈవిషయం విన్నమీదట అతని ఆందోళన కొంత ఉపశమించిది. ఇక నిగ్రహించుకోలేకపోయాడు. కూతురుని, ఆమె బిడ్డనూ దగ్గరకు తీసుకుని, తల్లీ! నేనేనమ్మా! మీ నాన్నను. వెనకబలంగా పడుచువాడిలాగే ఉండేవాణ్ని. ఇప్పుడు ముసలివాణ్నయిపోయినట్లున్నాను. రిప్‌వాన్‌వింకిల్‌ని, నిర్భాగ్యుడైన ఈరిప్‌వాన్ వింకిల్‌ని ఇక్కడ ఎవ్వరూ ఎరుగరా?" అని అరిచాడు.

దాంతో అంతా దిగ్భాంతులై నిలబడిపోయారు. ఇంతలో వెనకనించి ఎవరో ఒక ముసలికొల్లి ముసలిది కళ్ళకి చెయ్యి అడ్డుపెట్టుకుని చూస్తూ, రిప్‌ని తేపారచూపి "అయ్యో! అయ్యో! ఇంకా సందేహమేమిట్రా? రిప్ అన్నయ్య!రా అన్నయ్య!రా! తల్లితోళ్ళలాగ ఉండేవాళ్లం మళ్లా ఎన్నాళ్లకి కనపడ్డావ్! అని ఆయాసం వచ్చేటంత వేగంగా అనేసింది.

ఆ ఇరవై సంవత్సరాలూ తనకు ఒక్క రాత్రి నిద్రలో గడిచి పోయినయ్యంటూ రిప్ తన కథంతా చెప్పాడు. అక్కడివాళ్లు కళ్లింత చేసుకుని ఆచిత్రకథ విన్నారు. ఒకరి ముఖాలొకరు చూసుకునేవాళ్లు, నాలికలు బుగ్గన పెట్టి తెల్లబోయి చూస్తూ నిలబడినవాళ్లు!

ఆపారవశ్యం కొంత ఉపశమించిన మీదట ఆ టోపీపెద్దమనిషి మళ్లీ మధ్యకి వచ్చి, మూతిచివళ్ల మళ్లితిరిగేటట్టు బిగించిపట్టి, సాలోచనగా తలూపుతూ కొంచెం నిదానించి చూశాడు. ఇదంతా చూస్తూ చుట్టూ ఉన్న జనమంతా అలాగే తలలూపారు.

చివరికి అదే సమయానికి ఆరోడ్డుమీద నించి పోతూన్న వృద్ధుడు పీటర్ వాండెర్ డాంక్ అభిప్రాయం కనుక్కుని అలా చెయ్యడానికి అంతా తీర్మానించారు. ఇతడు ఆరాష్ట్రపు ప్రాచీనచరిత్ర రచించిన వాండెర్ డాంక్ వంశస్థుడు. ప్రస్తుతం ఇతడే ఆగ్రామ మంతటికీ వృద్ధ పితామహుడు. ఆ గ్రామానికీ ఆప్రాంతానికీ సంబంధించిన ప్రాచీనగాథ లేవి కావలసివచ్చినా ఆయన్ని అడగవలసిందే. ఆయన రిప్‌ని తేలికగా గుర్తుపట్టాడు. అతడు చెప్పిన విషయాలన్నిటినీ సంతృప్తికరంగా ధ్రువపరిచాడు. కాట్స్‌కిల్ పర్వతాలలో సర్వదా చిత్రవిచిత్రవ్యక్తులు కనిపించే వారన్నమాట తాను చాలాసార్లు విన్నట్టు ఆయన చెప్పాడు. అచటి హడ్సన్ నదినీ, ఆప్రాంతాన్నీ మొదటకనుగొన్న హెండ్రిక్ హడ్సన్ అనే మహాపురుషుడు ఇరవయ్యేళ్ళకొకసారి ఆప్రాంతానికి వచ్చి పరిశీలిస్తూ ఉంటాడనీ, ఈవిధంగావచ్చి ఆనదినీ ఆనది పేరుతోనే దానిఒడ్డున వలసనగరాన్నీ చూచిపోవడానికి హెండ్రిక్‌కీ అతని పరివారానికీ అనుమతి ఉన్నదనికూడా తాను విన్నాడు. అంతేకాదు; వారు తమప్రాచీన డచ్ వేషాలలో ఆపర్వతపు లోయలో నైన్ పిన్స్ (తొమ్మిదిమేకుల) బంతిఆట ఆడుతూ ఉండగా తన తండ్రికూడా ఒకసారి చూసినట్టు తనతో చెప్పాడని కూడా అన్నాడు. ఇదంతా ఎందుకు? ఒక వేసవి సాయంకాలం పెద్ద ఉరుములాగ వినిపించే వాళ్లబంతులు దొర్లిన చప్పుళ్లు తానే స్వయంగా విన్నానని కూడా చెప్పాడు.

ఇక కథ క్లుప్తంగా చెపితే సరిపోతుంది. క్రమంగా ఆగుంపులో జనమంతా చెదిరిపోయి, అంతకన్న ముఖ్యమైన తమ ఎన్నికల పని చూసుకుంటానికి వెళ్లిపోయారు. రిప్ కూతురు తండ్రిని వెంటబెట్టుకుని పోయి తన ఇంట్లోనే ఉంచుకుంది. ఆమెకు సంపన్నుడూ, యోగ్యుడూ అయిన పెనిమిటి, సర్వ సౌకర్యాలుగల మంచి ఇల్లూ ఉన్నాయి. అల్లుడు చిన్నతనంలో తన భుజాల మీద ఎక్కి ఆడుకున్న పోకిరి పిల్లలలో ఒకడని రిప్‌కి తెలిసి, సంతోషించాడు. ఇక రిప్ కొడుకూ వారసుడూ అయిన చిన్నరిప్ ముమ్మూర్తుల తండ్రికి నకలుగా తయారయాడు. ఒకచోట పొలంపనికి కుదిరాడు. కాని పూర్తిగా తండ్రిపోలిక రావడంవల్ల అతడూ తనపని మినహా తక్కిన పనులు మాత్రమే శ్రద్ధగా చేయగలడు.

రిప్ మళ్ళీ యథాప్రకారం పూర్వపు షికార్లూ, అలవాట్లూ ఆచరణలో పెడు

(56-వ పేజీ చూడండి)

ఆహారము - ఆరోగ్యము

ఏ ఆహారం తింటే మనం ఎక్కువ ఆరోగ్యంగా ఉంటామో దేహానికి ముఖ్యంగా ఏ పదార్థాలు కావాలో అవి మనం తినే వాటిలో ఎందులో ఉంటాయో ఎటువంటి పదార్థాలు తింటే డాక్టరు బిల్లుల బాధలు తగ్గుతాయో మనకందరకూ తెలుసుకోటం మంచిది.

అనేక దేశాల్లో ముఖ్యమైన భోజనపదార్థాలు బియ్యం, గోధుమ, రాగులు, జొన్నలు. వీటిని పరీక్షిస్తే గోధుమలు పుష్టికరమగు ఆహారమని తెలుస్తోంది. దాని తర్వాత రాగులు, జొన్నలు, తర్వాత దంపుడు బియ్యము. కానీ మనం వాడే మర బియ్యంలో విటమిను "ఎ" సంపూర్ణంగా నాస్తి. విటమిను "బి" అత్యంత స్వల్పము. అందుకని మనకంటికి ఎంత యింపుగా బియ్యం అన్నం ఉంటుందో అది అంత నిస్సారమగు ఆహారమని తెలుస్తోంది. అందుకని మరబియ్యం తినేవారు కనీసం ఫలహారాలల్లోనన్నా గోధుమలతో పూరీలు, చపాతీలు తినటం అలవాటు చేసుకోవాలి. లేకపోతే విటమిను "బి" దేహంలో లోపిస్తుంది. ఆ లోపంవల్ల "గుండెదడ" లాంటివి వస్తే రావచ్చు. రాగులతో ఏదైనా చక్కని పానీయం లాంటిదిగానీ, పిండివంటలుగాని, 'వంటశాస్త్రజ్ఞులు' కనిపెడితే మంచిది.

భైరవభొట్ల లీలాసీతారాం

గోధుమలకన్నా రాగులలో కాల్షియము ఎక్కువగా ఉన్నది. కాల్షియము లోపంవల్ల ఎందరు మనలో ఎముకల, దంతాల బలహీనతలతో బాధపడ్తున్నారో! రాగులవంటి ఆహారం కాల్షియము లోపించినవారికి చాల మంచిది. వంటచేయటంలో, ఎక్కువ వేడికి విటమిన్లు నశించిపోతాయి సుమండీ! గోధుమ ప్రతిరోజూ వాడటం మొదలుపెడ్తే మనకు వేడిచేయవచ్చు. ఆ వేడి తగ్గించుకోవాలంటే నారింజ, నిమ్మ, సీతాఫలం, ఖర్జూర, జామ, టొమేటోపండ్లలాంటివి వాడితే లాభం ఉంటుంది. విటమిను "సి", ఉసిరికాయలో అత్యధికంగా ఉంది. ఉసిరికాయలో ఉండే ఇంకా ఇతరగుణాల ద్వారా ఈ విటమిను నశించిపోదు కూడా! అందుకనే కాబోలు ఉసిరికాయపచ్చడిని ద్వాదశినాడన్నా కనీసం వాడమంటారు మన పెద్దలు.

ఆకు కూరలు

ఇక ఆకుకూరల సంగతి ఆలోచిద్దాము. తోటకూరలో నూటికి 21 పాళ్ళు కాల్షియము ఉన్నది. తర్వాత క్యాబేజీ, బచ్చలికూర మంచివి. క్యాబేజీలో కాల్షియం, ఇనుము తక్కువేగాని విటమిను ఎ, బి, సి, లున్నాయి. పొన్నగంటి కూరలో ఇనుము అధికంగా ఉందికాని విటమిన్లు లేవు. బచ్చలి కూరలో కాల్షియం, ఇనుము, మిగతా మూడు విటమిన్లు ఉన్నాయి. అందుచే ఇది కూడా మొత్తంమీద శ్రేష్ఠమయిన ఆకు కూరే అనుకోవచ్చు. అంటే మనతత్వాలు బట్టి కొన్ని మార్చితే మార్చచ్చు. గోంగూరలో విటమిన్లు ఉన్నా లేకపోయినా కాల్షియం ఇనుము మాత్రం ఉన్నాయి. దీనిని పచ్చడి చేసేటప్పుడు నూనెలో వేయిస్తాం కాబట్టి నూనెయొక్క 'మంచిగుణాలు కూడా కలిస్తే గోంగూర సాటిలేని మేటిపచ్చడి అవచ్చు.

కొత్తిమీరకన్నా కర్వేపాకులో కాల్షియం ఆరురెట్లు అధికంగా ఉంది. అందుకే కాబోలు కడుపులో మందంచేసినపుడు, అజీర్ణము చేసినపుడు, కర్వేపాకు పచ్చడిగాని కర్వేపాకు ఉప్పుతో నూరిన మాత్రలుగాని తినమంటారు మన పెద్దలు. కర్వేపాకు కన్నా కొత్తిమీరలో విటమిను 'బి కాంప్లెక్సు' విటమిను 'సి'లు ఎక్కువగా ఉన్నాయి. అందుకని రెంటినీ ప్రతిరోజూ వాడితే మంచిది. పులుసూ, చారులో వాడుతాము. కాని ఎక్కువసేపు కాచితే విటమిన్లు నశించి పోతాయిగా! కూరలో పులుసుల్లో వేసే కర్వేపాకు కొత్తిమీర కొద్దిగాన్నా తినేస్తే లాభంగాని శ్రద్ధంగా ఏరి పారేస్తే ఎక్కువ ప్రయోజనం ఉండదు.

ఉల్లిమేలు తల్లిచేయదు

(జలుబు మొదలైన వాటివల్ల) నొప్పిపుడితే, దానికి కారణమైన సూక్ష్మజీవుల్ని ఎందుకు సంహరించలేదు.

అందువల్ల ఒక పచ్చిఉల్లిపాయ తీసుకుని పరపర నమిలేస్తే జలుబుగిలుబు ఆమడదూరానికి పోతాయి. అలాంటపుడు ఫ్రెండ్స్ కూడా, మనమీద కాస్త చిరాకుపడి దూరంగావెళ్ళవచ్చుగాని, జలుబు పూర్తిగా పోయాక మళ్లీ వస్తారు. లేపోతే మనమే వెళ్లొచ్చు. జలుబు లేకుండా, మళ్లీ రాకుండా ఉంటే చాలు. సోవియట్ రష్యాలో డాక్టర్ ఫిలటోవా డాక్టర్ టోరాక్యెవ్ అనే శాస్త్రజ్ఞులిద్దరు, ఘాటు ఘాటుగాఉన్న ఈ ఉల్లిపాయశక్తిని మరింతగా మానవ సేవకు వినియోగించడంకోసం పరిశోధనలు జరిపారు. బాచకురుపువంటి వ్రణాల చికిత్సలో ఇది అద్భుతంగా పని చేసింది. రెండు పెద్దఉల్లిపాయన్ని మెత్తగా చితగ్గొట్టి చిన్న ప్లేటులోవేసి దాన్ని ఆ కురుపు దగ్గరగా పదినిముషాలసేపుఉంచారట. ఆ ముద్దఘాటుకి కురుపులమీది సూక్ష్మక్రిములు నిర్మూలం అయిపోయాయి. దాంతో క్రమంగా నొప్పితగ్గడం, కురుపు రంగుమారి మెల్లిగా తగ్గుముఖం పట్టడం జరిగింది. ఇలా చాలామందికి గుణం కనిపించిందట. ఈపరిశోధనలు జరగడానికి చాలా ముందే జలుబుకి ఇది చాలా మంచి మందని తేలింది.

ఇన్నాళ్లకి ఉల్లిపాయలమహాత్మ్యం ఇంత తెలిసిందిగాని దీనికి కారణమైన గుణం ఏమిటో? ఈ ఉల్లిపాయస్వభావం ఇలాటిది కావడానికి ఇందులో ఉన్న ఏ ఏ మూల పదార్థాలు కారణాలో ఇంకా పూర్తిగా తెలియలేదు. శాస్త్రజ్ఞులు పరిశోధనలు సాగిస్తూనే ఉన్నారు. దాని గుట్టూ మట్టూ ఏమిటో పూర్తిగా తెలిస్తే, దానిమాహాత్మ్యం మరింత తెలుస్తుంది. అపుడు వ్యాధుల నివారణకు ఇది మరింత ఉపయోగపడుతుంది.

అవన్నీ ఎలాఉన్నా ఈలోగా ఎవరేనా ఉల్లిపాయ మందేమిటిలెస్తూ అని కొట్టి పారేసినా నమ్మకండి; ఉల్లిపాయ చాలా గొప్పది. ఒంటికి బలం, ముఖానికి సౌందర్యం, కోర్టులో జయం కలిగిస్తుంది అని దానిభక్తులు స్తుతించినా నమ్మకండి.

జలుబు చేస్తేమటుకు, స్నేహితులు ఏమనుకున్నా, అన్నా, మంచి ఉల్లిపాయ ఒకటి తీసుకొని పరపర నమిలెయ్యండి. ★

వనితా లోకం

ఉల్లిపాయ చిటకాలో కిటుకు :

ఉల్లి మేలు తల్లి చేయదు

సి. వి. విజయలక్ష్మి

కన్న తల్లికన్న మిన్న ఉల్లేననేది మాబామ్మ తరవాణీ అన్నం లో నంచుకోవడానికి ఉల్లిపాయ ఒలిచి వేస్తు.

"ఛీ, ఇపుడిది తింటే, బళ్ళో అందరూ వీడిపిస్తారు. ఎవరూ దగ్గరికి రానియ్యరు" అని తోసిపారేసేవాడు మాఅన్నయ్య.

* * *

"ఆనియన్ ఈజ్ ది మోస్ట్‌పొటెంట్ జెర్మ్ డెస్ట్రాయిర్" అన్నాడు ఆ చిన్న న్నేమొన్న. అలాంటే, వ్యాధులకు కారణమైన సూక్ష్మజీవుల్ని నిర్మూలించే ఓషధులన్నిటిలో ఉల్లిపాయ చాలా గొప్పది అని తాత్పర్యం. మాఅన్నయ్య, ఇంకా సవాలక్షమంది ఆధునికులూ చాలాకాలంవరకూ ఉల్లిపాయ గొప్పతనాన్ని గుర్తించారు కాదు. మనదేశంలో నేకాదు అన్నిదేశాల లోను అంతే. కాగా, ఇక్కడ సనాతనులు ఉల్లిపాయలను భోజ్యపదార్థాల జాబితాలోంచి కొట్టేశారు. ఆధునికులు, సంఘంలో కలుసురుదగ్గర సానించుని మాటాడరన్న భావంతో దాన్ని వెలేశారు.


ఇరవై ఎనిమిది రకాల వ్యాధుల జాబితా చేశాడట వెనకటికో ప్రముఖరోమన్ శాస్త్రజ్ఞుడు. వేసి, "వీటన్నిటికీ ఉల్లిపాయ మంచిమందు" అని చెప్పాడు. చెప్పినది శాస్త్రజ్ఞుడే అయినా, గురికుదరక చాలామంది నవ్వారు. చాలాకాలం నవ్వుతూ వచ్చారు.

అయితే కాలక్రమాన పరిశోధనలు జరుగగా, ఇటీవల ఈ ఉల్లిపాయమాహాత్మ్యన్ని ఆధునికశాస్త్రజ్ఞులుగూడా ధ్రువపరిచారు.

రష్యాలో జరిగిన పరిశోధనల ఫలితంగా సూక్ష్మజీవుల సంహారానికి పనికొచ్చే నూరు మాటయాభై గొప్పఓషధులలో ఉల్లిపాయ మొట్టమొదటిస్థానం ఆక్రమిస్తుందని తేలింది. వెల్లుల్లి, ముల్లంగి, ఆవ, మిరియం ఇవన్నీ ఇంగ్లీషురాని మనపూర్వీకులంతా చీటికీ మాటికీ వేసి చిటకాలలో వాడేవి. ఈ మామూలుఉల్లిపాయకు వీటినిమించిన శక్తి ఉన్నట్లు ఇప్పుడు సోవియట్ శాస్త్రజ్ఞుడు డా॥ బి. టోకిన్ నిర్ధారణ చేశాడు. టైఫస్, బాక్టీరియా, ఇంకా అనేక ఇతరరకాలక్రిములూకూడా ఈ ఉల్లిపాయ ప్రభావానికి నాశనం అయిపోయాయి.

అయితే, దీనికిటుకు ఏమిటి? నిష్కారణంగా కలకంఠి కంటకన్నీరొలికించేస్తూ ఉంటే. ఉల్లిపాయని తరిగినా ఒలిచినా అందులోంచి ఒక విధమైన వాయువు పుట్టుకొస్తుంది. ఘాటైన ఆవాసనకే సూక్ష్మజీవులు చనిపోతాయట. పంట పూర్తి కావకుండా తగా ఉన్న మొక్కనిలిసి ఆ చిన్న పాయ విపరిశోధిస్తే దానికి మరింత ఎక్కువని అమెరికన్‌శాస్త్రజ్ఞులు తేల్చారు. ఉల్లితోటకి చీడపట్టకుండా ఎక్కువ జాగ్రత్త పడేదిఎవరట? రైతుకాదు; ఖామందు కాదు; ఉల్లిమొక్కే ... ఆ మొక్కలోంచి సహజంగా వెలువడేవాయువే, సూక్ష్మక్రిముల్ని సంహరించి చీడ జాడ లేకుండా చేస్తుందిట. ఎడ్వర్ కామన్ అనే అమెరికన్ శాస్త్రజ్ఞుడు ఈ సంగతి కనిపెట్టాడు.

ఇంత శక్తిగల ఓషధి మనుషుల గొంతులో



కందుకములుకావు—ముకుందకములు !

ఫొటో: వి. కేశవశర్మ.

కాయగూరలు

కాయగూరల్లో కల్లా బీట్‌రూటు, క్యారటు, ఉల్లిపాయ, బంగాళాదుంప, చిలగడదుంప, కాకరకాయ, వంకాయ, కాలీఫ్లవరు, చిక్కుడుకాయ, ములక్కాడ, బెండకాయ, అరటికాయ, టొమేటో, గుమ్మడికాయలు ఎక్కువ విటమినులతో కూడినవి. కాల్షియం ఎక్కువగా వంకాయ, బీటురూటులలో ఉంది. కాకర, గోరుచిక్కుడు, టొమేటో, ములక్కాడలలో 'ఇనుము' ఎక్కువగా ఉంది. విటమిను 'బి' టొమాటోల్లోను, కాకర, వంకాయ, అరటి, సోయా-చిక్కుడు, కాలీఫ్లవరుల్లోనూ ఉంది గాన వీటన్నిటినీ మించి, విటమిను 'బి' క్యారటు, బీటు, దుంపల్లో బాగా ఉంది. గుండెబలహీనత ఉన్నవాళ్ళకు డాక్టర్లు విటమిను 'బి' బిళ్ళలను వాడమని సలహా లిస్తారు. అటువంటివాళ్ళు పై కూరలను దృష్టిలో పెట్టుకుని వాడిమాస్తే మంచిది. మరబియ్యం తినేవారిలో విటమిను 'బి' లోపం ఎక్కువగా ఉంటుంది. ఆలోపం లేకుండా చేసుకునేందుకు పై కూరలు ఎక్కువగా తినటమే మంచిదనుకుంటా.

పోపుసామగ్రి

తిరగమాతల్లో వాడే ఇంగువ, ధనియాలు జీలకఱ్ఱ, ఆవాలు, మిరియాలు, వాము, పసుపులలో ఇనుము ఎక్కువగా ఉంది. కాల్షియం పుష్టిగా వాము, జీలకఱ్ఱ, లవంగాలు, ఇంగువల్లో ఉంది. అజీర్ణంగా ఉన్నపుడు వామువాటరు త్రాగటం, వాము ఉప్పు తినటం కడుపునొప్పిలాంటివి పోగొట్టటానికే. కాల్షియం బాగాఉన్న మనుష్యులకు, ఎముకపుష్టి ఉంటుంది. ఎముక పుష్టి ఉంటే జీర్ణశక్తి అధికం. ముఖ్యంగా పిల్లలు చక్కగా ఎదగాలంటే కాల్షియం ఎక్కువ అవసరం. పై పదార్థాలు చారు పొడిలో బాగా ఉంటాయి. అందుకని పిల్లలకు చారూ అన్నం పెట్టటంమంచిది! అప్పుడే మలబద్ధకం లేకుండా లివరు వ్యాధులు రాకుండా పిల్లలు పుష్టిగా ఎదిగే అవకాశం ఉంటుంది.

చారు కమ్మగా ఘుమాఘుమాయింపుగా పెట్టటం అరవల ప్రత్యేకత. చారుపొడికి సాంబారుపొడికి తేడా కొంచెమే. ఈ క్రింది పాళ్ళలో వస్తువులు కలిపి పొడి కొట్టించుకుంటే (మరపట్టించుకున్నా సరే!) చారుకి, సాంబారుకి కూడా వాడకోవచ్చు.

చారుపొడి

"అరవీశె ధనియాలు, 2½ ఫలం, మిరియాలు, 1 తులం మెంతులు, ఒకపలం జీలకఱ్ఱ, అరసోలెడు కందిపప్పు. పావుసోలెడు పచ్చిసెనగపప్పు, ఒకచారెడు మినప్పప్పు, 15 తులాలు ఎండుమిర్చి, (కారం ఎక్కువ తినేవారు లేనిచో మిరపకాయలు కొంచెం తగ్గించి)" పొడి, మరపట్టించుకుని పులుసుకి చారుకి రెంటికీ వాడుకోవచ్చు. ఈ పొడి వేసిన కొద్దినిమిషాల్లో పులుసుకి సువాసన వస్తుంది. అయితే మన తెలుగువాళ్ళం పైపదార్థాలను తిరగమాతల్లో ఎక్కువ వాడతాం. వీటి ద్వారా మనకు కాల్షియం ఇనుము లభిస్తుంటాయి. అరవల "రసము" పరిమళానికి, ఆంధ్రుల తిరగమాతల ఘుమఘుమలకు సాటి వేరే ఏముంది? తిరగమాతల్లోకి సెనగ నూనె అనేకమంది వాడుతారు. కాని నువ్వులనూనె వాడటం మంచిది. ఒక ఔన్సు సెనగనూనెలో కాల్షియం, ఇనుము ఎంత ఉంటుందో అంతే నువ్వులనూనెలో అంతకు ముప్ఫైరెట్లు కాల్షియం ఆరురెట్లు ఇనుము ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే నువ్వుల నూనె ఖరీదు కొంచెం ఎక్కువయినా అది వాడినందువల్ల కలిగే లాభం అనేకరెట్లు ఉంటుందని తెలుతోంది.

ఇంకా మన తెలుగువారి భోజనంలో పప్పు, పచ్చళ్లు అతిముఖ్యమైనవి. కందిపప్పు పెసరపప్పులలో కన్నా మినప్పప్పులో కాల్షియం, భాస్వరం, ఇనుము అధికం. అందుకనే మనవాళ్లు మినపకుడుములు, గారెలు తినమంటారు కండలు పెంచటానికి. "తింటే గారెలు తినాలి. వింటే భారతం వినాలి" అనే సామెత కోరికే చెప్పారామరి? పొట్టుతో కూడిన సెనగల్లో కాల్షియం, ఇనుము, విటమినులు సమృద్ధిగా ఉన్నాయి. కాని పొట్టు తీసేస్తే విటమినులు శూన్యం. అందుకని సెనగపప్పు వాడడంకన్నా సెనగలు వాడితేనే బలం; పుష్టి. ఎండుసెనగల్లో విటమిను "సి" ఉండదు. కాని నీళ్ళలో ఒక రోజు నానబెట్టితే విటమిను "సి" ఏర్పడుతుంది.

ఇంత శ్రద్ధగా అన్నిరకాలు వాడుతూ భోజనంచేస్తే తిన్నది అరగక ఆయాసం రాదూమరి?

"భోజనానంతరం తాంబూల చర్వణం" అన్నారు. మరి తాంబూలములోని తమలపాకుల్లో, వక్కపొడిలోను కాల్షియము, ఇనుము, విటమినులు ఉన్నాయి. తమలపాకులకి రాచే సున్నంలో ఎంతో కాల్షియం ఉన్నది. ఇంత సులభంగా కాల్షియం మనకిచ్చే "సున్నము" ఎంత చౌకవస్తువో చూడండి! అందుకని ఎక్కువగా పట్టించేరు ఆకులకు. నోరంతా పొక్కిందంటే-నే వ్రాసినవన్నీ ఇక మర్చిపోలేరు సుమండీ!



అన్నిమందులనూ మించినది మంచినీరు

గుంటూరునుండి మాచర్ల పోతూఉన్నాను రైలులో. బండారుపల్లె స్టేషనులో రైలు కదిలింది. ఇంతలో పరుగెత్తుకుంటూవచ్చి ఒకాయన రైలెక్కాడు ...ఆయన్ని చూస్తే నాకు నవ్వువచ్చింది. చాలా లావుగా ఉన్నాడు...నిజంగా ఎలాపరుగెత్తాడా అనిపించింది. ఇక చెమటచూచారూ! బనియను లాల్చి తడిసిపోయినవి. తలనుండి గంగా ప్రవాహము...చేతిగుడ్డ లాభములేదని ఉత్తరియ్యంతో చెమటను తుడవటం మొదలుపెట్టాడు. ఎంతకూ ఆరిపోని చెమట... దానికితోడు, ఆయాసం. ఈవిధంగా ఎందరో స్థూలకాయంతో బాధపడుతుంటారు.

ఆ స్థూలశరీరాన్ని ఎట్లా క్రమపరచాలి, అన్నదే సమస్య. అయితే దానికి ఒకమార్గముంది. దానికి ఏమీ ఖర్చుకాదు. దేముడిచ్చినదే మనము ప్రతిదినమూ వాడేదే. ఉదయాన లేవటంతోనే రెండుగ్లాసులు చల్లని మంచినీరు త్రాగాలి. తరువాత 9 గంటలకు మరలా రెండుగ్లాసులు మంచినీరు త్రాగాలి. 11 గంటలకు భోజనంచేయాలి. ఒంటిగంటకు రెండుగ్లాసులు, తరువాత సాయంత్రం 4 గంటలకు 2 గ్లాసులు, త్రాగాలి...మరలా రాత్రి పడుకోబోయే ముందు కడుపునిండా నీరుత్రాగాలి. అంతే...మీవంట్లో ఉండేనీరు అంతా పోతుంది. మీలోగల కండమాత్రం నిలబడుతుంది. దీనివల్ల వేడిచేయటం పోతుంది. మీరు యీలా చేయండి. మంచినీరు ఎక్కువగా త్రాగటం అలవాటు చేసికోండి...అది మీ శరీరాన్ని, ఉష్ణాన్ని అదుపులో పెడుతుంది. మలినాలను పారద్రోలుతుంది.

కన్నెకంటి ప్రభాకరశాస్త్రి, (నెల్లూరు)

★ ఫ్రాకులకు ★

పదేళ్ళలోపు పిల్లలకు ఎంబ్రాయిడరీచేసిన ఫ్రాకులు చాల బాగుంటాయి. వోయిల్, శాటిన్, పాప్లిన్‌బట్టలు ఎంబ్రాయిడరీ చెయ్యడానికి వీలుగా ఉంటాయి. వీటిలో తెలుపు కాని లేతరంగులమీదకాని ఈ డిజైనులు వేసుకోవచ్చు.

"వసంత"

1

ఒకటవడిజైను ఫ్రాకుమెడకు మూడంగుళాల క్రింద అంటే సరిగా ఛాతీమీదకు వచ్చేటట్లు ట్రేస్ తీసుకోవాలి. అవుట్‌లైను మాత్రం తీస్తేచాలు. పువ్వులకు ముదురు ఎరుపు మధ్యనున్న పుప్పొడికి పసుపుపచ్చ, ఆకులకు, కాడకు, ముదురు ఆకుపచ్చ దారాలు వాడవచ్చును. డిజైన్‌లో పువ్వులకు ఆకులకు కాడకుట్టు, ఆకులమధ్యనున్న ఈనెలకు, కాడకు కాడకుట్టుకుడితే బాగుంటుంది. లేతరంగులు కావాలనుకున్నవారు లేతరంగులు వాడవచ్చు, కాని ముదురు రంగులు వాడితేనే డిజైన్ బాగుంటుంది.

2

రెండవడిజైను ఫ్రాకుకుచ్చిళ్ళలో వేసుకోవాలి. పెద్దపిల్లల ఫ్రాకులకు వాలుగుడోట్ల వేసుకోవచ్చు. అంతా కాడకుట్టు కాని గొలుసు కుట్టుతోగాని కుట్టుకోవచ్చు. ముద్ద కుట్టు కావాలనుకున్నవారు ముందు పువ్వులు ముద్దకుట్టుతో కుట్టి తరువాత పువ్వులోని ఈనెలను దానిపైన (కాడకుట్టుతో) కుట్టుకోవచ్చు. పువ్వులకు ముదురు గులాబి, ఆకులకు ఆకుపచ్చ, చుక్కలకు నీలంరంగు దారాలు వాడితే బాగుంటుంది.

3

మూడవ డిజైను ఫ్రాకుమెడ ముందు భాగంలో ట్రేస్ తీసుకోవాలి. డిజైను చిన్నదికాబట్టి కుట్టడం కొంచెం కష్టం అయినా ఓపిగ్గా కుడితే చాల బాగుంటుంది. అంతా కాడకుట్టు లేక ఒంటిపోగుదారంతో గొలుసుకుట్టుగాని కుట్టాలి. పువ్వులకు ఎరుపు, మొగ్గలకు కనకాంబరం రంగు, ఆకులకు కాడకు ఆకుపచ్చ దారాలు వాడండి.

★

అమ్మలక్కలు

ఇళ్ళూ, మనుష్యులూ ఉన్న ప్రతి ప్రదేశంలోనూ అమ్మలక్కలు తప్పకుండా ఉంటారు. అమ్మలక్కలుకూడా మనలాంటి మానవులే. వాళ్ళకి రెండు చెవులూ, రెండు కళ్ళూ, ముక్కూ ఉంటాయి. కానీ గుణం మాత్రం వక్రగుణం. వీరికి అక్కరలేని విషయం కానీ, తెలియని విషయం కాని ఉండదు. ఎవరింటి పిల్లి ఎప్పుడు పిల్లల్ని పెట్టిందీ అన్న విషయం దగ్గరనుంచీ, ఎవరు, ఎవరితో ఎప్పుడు, ఎక్కడికి వెళ్ళిపోతారు అన్న విషయం దాకా ఆమూలాగ్రంగా, క్షుణ్ణంగా తెలుసు.

స్త్రీలలో అందరూ అమ్మలక్కలు అవరు. వారు చిన్నప్పటినుంచి పెరిగిన పరిస్థితులను బట్టి అమ్మలక్కలు అవుతారు. చిన్నప్పటినుంచి పెద్దవాళ్ళమాటలు జాగ్రత్తగా వినడమూ, పెద్దవారి విషయాలలో జోక్యం కలుగజేసుకోవటంవల్లా పెద్దవారయ్యాక వాళ్ళుకూడా అమ్మలక్కలు అవుతారు. చిన్నతనం నుంచీ పిల్లల్ని క్రమశిక్షణలో పెంచితే ఇలాగ అవరు. ప్రతిరోజూ మధ్యాహ్నంవేళ అందరూ ఒకరియింట్లో చేరి, "ఆరాధ పరువు, మర్యాదా అన్నీ గంగలో కలిపేసి గోపాలంతో లేచిపోయింది. ఈ దారిసే ఒకపంతులమ్మ వెడుతూంటుంది, చూశారా. దానికి మహాగర్వం. వాయిల్ చీరలూ, సిల్కు జాకెట్లు తప్ప వేసుకోదు." అని అందరినీ విమర్శిస్తారు. ఈ విమర్శలలో పనికొచ్చే ముక్క ఒక్కటికూడా ఉండదు. ఈ అమ్మలక్కలు చదువుకునే స్త్రీలని, ఉద్యోగం చేసే స్త్రీలని, అతి హీనంగా చూస్తారు. ఆడవాళ్లు ఉద్యోగం చేయడం తప్పంటారు.

వీరి చర్చలలో చేరనివాళ్ళని గురించి— "అబ్బో, ఆవిడ కెంతగర్వం! మనలాంటి వాళ్ళతో మాట్లాడితే ఆమె పరువుపోతుంది" అంటారు.

దైనందినీయం

పెళ్ళికావల్సిన ఆడపిల్లలున్న ఇళ్ళకు వెళ్ళి, "ఏమమ్మా, మీ పిల్లలకి పెళ్ళిళ్ళు చెయ్యరేమిటి? వయసొచ్చిన పిల్లలకు పెళ్ళి చేయకుండా యిదేమిటమ్మా! ఆడపిల్లలు చదువుకుని ఉద్యోగాలు చేయాలా, ఊళ్ళేలాలా! మరీ చోద్యం!" అని అడుగుతారు. ఆ అడగడంకూడా సౌమ్యంగా అడగరు. అధికారం చెలాయిస్తూ మరీ అడుగుతారు. పెళ్ళి యింకా కుదరకపోవచ్చు. లేదా ఆ అమ్మాయికి అప్పుడే పెళ్ళి చెయ్యదలచుకొనకపోవచ్చు. వారి అమ్మాయి పెళ్ళిని గురించి వారికి లేనిబాధ వీరికెందుకు? ఆ పెళ్ళికి వీరు ఆర్థికంగా గాని, మరోవిధంగా మాటసాయంలాంటివిగానీ చేసేది ఏమీ లేదు.

ఈ అమ్మలక్కలు అడిగే ప్రశ్నలు చాల రకాలుగా ఉంటాయి. "మీ అబ్బాయికి మేనరికం ఎందుకు చెయ్యలేదు? మీ అల్లుడు యీమధ్య యిక్కడికి రావటంలేదేం, కోపమొచ్చిందా! మీ అమ్మాయికి పెళ్ళి చెయ్యకుండా, యిట్లా ఎంతకాలం చదివిస్తారు? మీ అత్తగారు ఊరునించి ఎప్పుడు వస్తారు? మీ మేనకోడలుకి పెళ్ళి అయిందా?" ఇట్లా ప్రశ్నలవర్షం కురిపిస్తారు. తమకుతోచిన సలహాలుకూడా యిస్తారు ఎవ్వరూ అడగకుండానే. ఇందులో ఏ విషయమూ తమకి సంబంధించదు. ఇతర కుటుంబాల వ్యక్తిగత విషయాలు తమకెందుకని ఊరుకోరు.

ఎ. వైదేహి

ఈ అమ్మలక్కలు పోట్లాటలు పెట్టడంలో కూడా సిద్ధహస్తలు. ఒకరి ఇంటికి వెళ్లడం, కొంచెంసేపు కబుర్లు చెప్పడం, ఆ తర్వాత, "ఆ సీతమ్మ చూశావా, నువ్వు గయ్యాళి దానివని అంటూంది. అసలు నీ గుణం దానికి తెలుస్తేగా. ఔనుగానీ, కొంచెం పంచదార ఉంటే ఇయ్యమ్మా. తెప్పించటం మరచిపోయాను" అని అంటారు. అక్కడనుంచి తిరిగి ఆ సీతమ్మ దగ్గరికి వెళ్ళి ఆమెను పొగిడి పొరుగింటామె చాల చెడ్డదని ఈ సీతమ్మని తిట్టిందని చెబుతారు. మధ్య పోట్లాటలు పెట్టిన ఆమె లాభం పొందుతుంది. ఈ యిద్దరూ మాత్రం జుట్టూ,జుట్టూ పట్టుకుంటారు.

అమ్మలక్కలులో ఇంకోరకం వారు ఉన్నారు. వారికి తాము చేసిన పనులన్నీ చాల మంచివిగా కన్పిస్తాయి. అవే ఎదుటివారుచేస్తే చాల చెడ్డవిగా కన్పిస్తాయి. మాకు తెలిసిన ఒక కుటుంబం ఉంది. ఆయన కూతురిని భర్త వదిలేస్తే, ఇంకొకవూరు తీసుకెళ్ళి మళ్లీ పెళ్లి చేశారు. ఆసంగతి ఎవరికీ తెలియదనుకుంటారు. ఆమెకు రెండోపెళ్లి చెయ్యడం తప్పని నేనుఅనను. కాని ఆమె ఎక్కడికయినా వెళ్తే "ఆ రామనాథంగారి అమ్మాయికి రెండోపెళ్ళి చేస్తారుట. ఈ కాలం వాళ్ళకి అన్నీ విడ్డూరపు బుద్ధులు పుడుతున్నాయి. మా కమల ఉంది చూడండి. మేము రెండోపెళ్ళి చేస్తామన్నా, ఒద్దని పట్టుపట్టింది" అని గర్వంగా చెప్తుంది. ఆమె అలాగ ఎందుకు చెపుతుందో ఆమెకే తెలియాలి.

ఈ అమ్మలక్కలు అన్ని వూర్లలోనూ

ఉత్తరాలు:

ఎన్ని డిగ్రీలున్నా....

ఎన్ని డిగ్రీలున్నా ఆడదానిచదువు వంటకి పిల్లల పెంపకానికే. ఇల్లా అన్నానని కొందరు ఆక్షేపించవచ్చు. కొందరు హర్షించవచ్చు. చదువుకున్న భార్యను పెండ్లాడే వరకే గాని ఆ తర్వాత వుద్యోగానికి అంగీకరించరు చాల మంది భర్తలు. ఒకవేళ అంగీకరించినప్పటికి ఇద్దరు ఆఫీసుకు పోవాలంటే భార్య వంటచేసి పెట్టాలిగాని భర్తకు వంటరాదు. లేదంటే వంటమనిషిని పెట్టుకోరాదా అంటే వాళ్ళు చేసే దూబరా ఖర్చుకి ఆవిడ సంపాదన సరిపోతుంది. ఎక్కువజీతాలున్న వుద్యోగాలు చాల తక్కువ. సాధారణంగా మనం చూచే వుద్యోగాలు రు. 50 మొదలు రు. 100 వరకు ఉంటాయి. ఈవిధంగా వుంటుంది స్త్రీకి సంసార రంగంలోకి దిగినతర్వాత.

అల్లా కాదని చిన్నతనంనుంచి సంసారంలో మంచి చెడ్డలు నేర్చుకుందామంటే కొంచెం జ్ఞానంవచ్చి కుదురు వచ్చిన తర్వాత చదువు. 10 గంటలకు స్కూలుకు వెళ్లి సాయంకాలం $4\frac{1}{2}$ గంటలకు స్కూలు నుంచి వచ్చి మర్నాటికి హోంవర్కు వ్యాసాలు చేసుకోవడంతో సరిపోతుంది. ఇది వరకు పిల్లల తెలివితేటలనుపట్టి వాళ్ళను 8, 9, సంవత్సరాల వయసులో ఫస్టుఫారంలో జేర్పించే అవకాశం వుండేది. అల్లాకాకుండా ఈ సంవత్సరం (1956 జూన్) నుంచి 10 సం॥ వయసు వస్తేనే గాని ఫస్టుఫారంలో జేర్చుకోమని రూలు వచ్చింది.

ఈవిధంగా లెఖ్ఖచూస్తే ఆడపిల్లకు కనీసం 17, 18 సంవత్సరాలు వస్తేనేగాని చదువు పూర్తిఅవదు. ఇదివరలో 6 సం॥లకు S. S. L. C. అని వక ఒడ్డుకు చేరే చదువు ప్రీ యూనివర్శిటీ కోర్సుతో 7 సం॥రాలకు కింది ఈవిధంగా 18 సం॥ వరకు చదివిన చదువు అథమం రు. 75 కూడ సంపాయించి పెట్టదు. ఇటు గృహ కృత్యాలలో వీసమెత్తు నేర్పుగాని వోర్పు గాని లేక కాలు కాల్చుకుని వేలు కాల్చుకుని నానా తంటాలు పడతారు. ఇల్లా అన్నానని అందరూ ఒకే విధంగా వుంటారా అని విమర్శిస్తారేమో ఇటు గృహకృత్యాలలోను, అటు చదువులోను తెలివిగా వుండేవారు చాల తక్కువ, వుభయ భ్రష్టులయ్యే వారు ఎక్కువ.

పెద్ద డిగ్రీలు వచ్చిన వారికి పై డిగ్రీలు వున్న వరుడు దొరకడం చాల కష్టమౌతుంది.

పాకలసీత, (ఏలూరు)

* * *

అమ్మలక్కలు

ఉంటారు. పట్నం, పల్లెటూరు అనే భేదం ఉండదు. ఎటొచ్చీ పల్లెటూర్లలో ఇంకా ఎక్కువ. అమ్మలక్కల బారినుంచి తప్పించుకునేవాళ్ళు సాధారణంగా ఉండరు. అలాంటి వారుంటే అక్కడికి వారు చాల అదృష్టవంతులనే చెప్పాలి. కొంతమంది వీరి మాటలకు చాల బాధపడతారు. వారి మాటలను లెక్కచెయ్యకుండా ఉన్నట్లైన వారి మాటలు మనల్ని బాధపెట్టవు. ఏమైనా అమ్మలక్కలు సంఘానికి చీడపురుగులు. ★

కోడంటికం

కొన్ని సమిష్టి కుటుంబాలలో అత్తా, కోడళ్ళమధ్య జరిగే ఘర్షణలు చిత్ర విచిత్రంగా వుంటూవుంటాయి. రెండు చేతులు కలిపితేనేగాని చప్పుడు కానేకాదు. కాని విచారించతగ్గ విషయమేమిటంటే కోడలురాగానే అత్త, తనుకూడా యిది వరకుదాకా ఆయింటికోడలు ననేసంగతి విస్మరిస్తుంది. దానితోనే యింట్లో గాలి గుమారంచెలరేగి మధ్యను కొడుకు నలిగి పోవలసిన పరిస్థితులు యేర్పడుతూ వుంటాయి.

"మా వదినగారు తల్లి గారిని 'అత్తా' అని ఆడపడుచులను 'వదినా' అని పిలవదు" అని ఒకసోదరి వ్రాసింది. ఎక్కడా ఏకోడలు తరుచుగావరుసలుపెట్టి పిలవకుండా వుండనే వుండదు. నిజంగా ఆలోచిస్తే అట్లా వరుసలుపెట్టి పిలుచుకునే అర్హతలుకూడా లేకుండా సంచరించేవాళ్ళు ఇంకా మన ఈ నవభారతదేశంలో వున్నారంటే ఆశ్చర్యపడవలసిన విషయమే. కొన్నికొన్ని సమిష్టికుటుంబాలలో అత్త, ఆడబిడ్డల ప్రవర్తన యెట్లావుటుందంటే పైవాళ్లకు కాదుకదా ఆఖరుకు భర్తతో కూడా చెప్పుకోవడానికి సిగ్గుపడేతరహా చిలిపిపనులు చేస్తూవుంటారు. కూతురు కోడలు భోజనానికి కూర్చుంటే (యెప్పుడూ అట్లాటిపరిస్థితులు యేర్పడనివ్వరనుకోండి) కూతురుకి నాలుగరిటెల నెయ్యివేసి, కోడలుకి పడీ పడకుండా గరిటెతో నెయ్యివేసే అత్తలను ఏమనాలి. దానితో కూతురు బలిసిపోయి, కోడలు చిక్కిపోదు. అత్తస్వభావంమాత్రం తెలుస్తుంది. ఇట్లాటివిషయాలు యేకోడలు మొగుడితో చెప్పగోగలుతుంది. చాలామంది అత్తలుతోటికోడళ్లనుకలిసి పనిచెయ్యనియ్యరు. ఎందుకంటేవాళ్లుఅత్తఆడబిడ్డలమీదచెప్పుకుంటారని. ఒకవేళ అట్లాకలిసి పనిచేయవలసివస్తే తామో లేకపోతే కూతుర్లనో కాపు వేస్తారు. మాస్నేహితురాలి అత్తగారు ఒకరున్నారు. ఆమెకోడళ్లు ఇద్దరూ కలిసి పనిచేస్తూవుంటే "ఏమ్మా ఇద్దరూ అక్కడ యేమిచేస్తున్నారు. ఒకళ్లు ఇట్లారండి" అని కేకవేస్తుంది. ఇంకా భయంకరమైనవాళ్లు వున్నారు. వాళ్ళుకొడుకు, కోడలు మాట్లాడుకుంటూవుంటే తలుపుదగ్గర నిలబడో, గోడ అవతల పొంచివుండో వింటూవుంటారు. మాటలసందర్భములో కోడలుగాని మొగుడితో అత్తగురించో, ఆడబిడ్డగురించో చెప్పిందో (దురభిప్రాయంతో కాకపోవచ్చు) ఆమాటలన్నీ విని కొడుకులేని సమయం చూచి కోడలిని సాధిస్తూవుంటారు. ఇటువంటివాళ్ళదృష్టిలోనే కోడలు కేవలం తిండికోసం వీరియింటికివచ్చిన మనిషిమాత్రంగానే కనబడుతుంది. మాటకుముందు "నాకొడుకు, నాకొడుకుసంపాదన" అంటూ వుంటారు. పైవిషయాలు నాస్వంత అనుభవం మీద వ్రాసినవేకాని కల్పించి వ్రాసినవి కావు. ఈకాలంలోకూడా ఇంకా యిటువంట అత్తలు వున్నారంటే కొందరు నమ్మరు. చాలామందిని నమ్మించలేము కూడా. ఇట్లాటిఅత్తలను ఏకోడలు ప్రేమించి గౌరవించ గలుగుతుంది. కేవలం వాళ్లనోటికి వెరచి బాధపడుతూ కాలం గడపడంతప్ప ఇట్లాటివిషయాలకు పరిష్కారమార్గమేమిటి?...

ఎం. లక్ష్మి, (ఆరోగ్గ్రాణము)

* * *

అత్త అడవిమనిషి కాదు

అత్తగారు అడవి మనిషి కాదు. అందరి లాంటి హృదయం గలదే ఆ విడకూడా. మొగ వాళ్ళకు ఆఫీసులో ఆఫీసరు ఎలాగో అలాగే స్త్రీకి అత్తగారు ఆఫీసరు అనుకోవాలి. అలా అని అత్తకి భయపడుతూ ఉండవలసిన పని లేదు. ఆవిడ కుటుంబం అంతటికీ పూజ్యు రాలు. కోడలు తన మంచితనంవల్ల అత్తగారి మనసు తనవేపు తిప్పుకోవాలి. కోడలు లేక పోతే కొరవే మిగిలేదని అనిపించుకోవాలి. అంతేకాని ప్రతి అత్త గయ్యాళి అనే అభి ప్రాయంతో ప్రతికోడలు అత్తవారింట్లో అడుగు పెట్టరాదు. స్త్రీ వివాహంకాగానే వేరే కాపరం, చేయి చేయి కలిపి నేనూ నాభర్త తిరుగుతాం అనే సంకల్పం ఉంటే పూర్వీ కులు నిలిపిపోయినపట్టు విడిపోయి స్త్రీత్వం నశించిపోతుందేమో. ఉద్యోగం పురుషలక్ష ణం. స్త్రీకి వైవాహిక జీవితం అలాటిది.

ఉన్నవ విజయరాధ, (భువనేశ్వరం)

*   *   *

కొట్టి తిట్టి లాభంలేదు

8-4-57 పత్రికలో కె. విజయకుమారి రాసిన శాపనార్థాలు అన్న వ్యాసం చదివాను. ఆవిడ రాసినది, తల్లి దండ్రులు ఎలా ప్రవ ర్తిస్తే, పిల్లలుకూడా అలాగే ప్రవర్తిస్తా రన్నది. చాలవరకు నిజమే. కాని, పిల్లల్ని అదుపులో పెట్టాలంటే వాళ్లు ఎంత అల్లరి చేసినా ఏమీ అనకూడదు. వాళ్లని కొట్టి తిటితే ఏమీ లాభంలేదు. కొందరు తల్లులు పిల్లల్ని కొట్టి తిట్టితే దార్లోకి వస్తారని భావి స్తారు. కాని అది తెలివి తక్కువతనం. కొం దరు ఆడపిల్లలకి పని చెప్పాలంటే కఠినంగా చెప్తారు. అలా అక్కడ నిలబడకపోతే పాపకి, స్నానం చేయించకూడదూ. అది చెయ్యకూడదూఅని గట్టిగా చెప్తారు. అవివాళ్ల మనసులో నాటుకుపోయి ఏపనీ చెయ్య బుద్ధి పుట్టదు. వాళ్లని గసురుతే ఏదో భయం పిరికి తనం కలిసి వాళ్ల మనసుకు పట్టి మనిషిని కుష్కింప చేస్తుంది. వాళ్ళకి ఎంత మంచిగా చెప్తే అంత చురుకుగా చేయాలనిపిస్తుంది. అంత ఎందుకు. మాకు తెలిసిన అమ్మాయి వుంది. ప్రొద్దుట లేచిన దగ్గర్నుంచి వాళ్లమ్మ ఎంత పనిచేసినా ఆ అమ్మాయిని "ఏ పని చేయవు. ఇంట్లో పనిచెయకపోతే ఎలా. అత్త వారింటికి వెళ్తే నీకు, మాకు కూడా చివాట్లు పెడ్తారు." అని సాధిస్తుంది. పాపం ఆ అమ్మాయి తెల్లపోయి నిలుచుండిపోతుంది. ఈ కాలం పిల్లలకి పౌరుషం ఎక్కువ. ఏ దన్నా మాటంటే వాళ్ళని అవమానించి నట్లు బాధపడతారు. అందు చేత వాళ్ళని కొట్టి తిట్టి పనిచెప్తే లాభంలేదు. వాళ్ళని అదు పులో పెట్టాలంటే మెల్లగా మంచిగా చెప్తే శుభ్రంగా చురుకుగా చేయాలనిపిస్తుంది.

బి. సుగుణమణి (రంగేలి; ఒరిస్సా)

*   *   *

తరవాణి

వేసవికాలం వస్తోందికాదూ, అందుకని రోజూ చద్దిఅన్నం తినేపిల్లలకి ఉదయంపూట తరవాణీఅన్నం పెడితే మంచిది. బలంకలుగుతుంది. ఉడుకువల్ల వేసే సెగడ్డలు కురుపులు మనజోలికిరావు. డాక్టర్లకిచ్చేకర్చు తగ్గుతుంది. ఇది చేసేపద్ధతి: ఒకకొత్తకుండతెచ్చి, అందులో నీళ్ళుపోసి బాగామరగనిస్తే కుండ కొత్తవాసన తగ్గుతుంది. తరవాత ఒకమూకుడు వేడిగంజిని ఒకసోలెడు బియ్యపు వేడిఅన్నమును ఆకుండలో వేసి నాలుగు పుల్లదబ్బఆకులను ముక్కలుగాచేసి ఆ గంజిఅన్నంలోపడవేసి ఒకమూకుడు మూతపెట్టి ఒకగూడులో చుట్టుకుదురు వేసి, ఆకుండను దానిమీదపెట్టవలెను. నాలుగురోజులు అయినాక మూతతీస్తే కుండపైకి వకవిధమైన తేట తేరుతుంది. ఆతేట ఒకకిలమూరని గిన్నెలోపోసి ఆ అన్నముతీసి పారవేసి మళ్ళాకుండకడిగి ఆతేటదానిలోపోసి ఒకకరకు అన్నముపడవేసి కాసినినీళ్లుపోసి మూతపెట్టవలెను.

మరునాడు ఉదయంపూట ఆఅన్నము తినవచ్చు. తేటత్రాగవచ్చు. అట్లాగే రోజూ అన్నమువేసి ఆ మరునాడు తినవచ్చు, కావలసిన తరవాణితీసుకొని మళ్లా దాల్లో కాసినినీళ్లుపోస్తే మరునాడుకి పులుస్తుంది. ఎండకాలం పెద్దవాళ్లు కూడా మధ్యాహ్నంపూట తలవకగ్లాసుడు కాస్తఉప్పురాయివేసుకొని దాహం త్రాగితే మంచిది. వడ్లదెబ్బకొట్టినవాళ్ళకి వెంటనే తరవాణిత్రాగిస్తే వెంటనే తేరుకుంటారు. ఇంట్లోజనాభానిపట్టి కుండపెట్టుకోవచ్చు. రోజూ దబ్బాకులు వెయ్యనక్కరలేదు. సువాసనకి ఎప్పుడైనా వేయవచ్చు. తప్పకుండా పెడతారు కదూ.

గూడా సత్యవతి, (పెద్దకళ్లేపల్లి)

ఒకటే మార్గం

సినిమాహాలువాళ్ళు ఉన్న సీట్లకు మించి ఎక్కువ టిక్కట్లు ఎందుకు అమ్ముతారో అర్ధముకావటం లేదు. హాలువాళ్ళు ఎక్కువ టిక్కట్లు అమ్మడం తప్పే. కొంత వెళ్ళే వాళ్ళకి గూడా మంచీ చెడ్డా తెలిసి ఉండాలి. అందరూ సమ్మెకట్టినట్లు వెళ్ళ కుండా ఉంటేనైనా హాలువాళ్ళు వాళ్ళ తప్పు వాళ్ళు తెలుసుకుంటా రనుకుంటాను. సినిమాహాలులో కుర్చీలనిండా నల్లులే అనీ, కుర్చీలో కూర్చుంటే మేకులు గుచ్చుకుం టున్నాయనీ అంటున్నారే కాని వెళ్ళడము మానుతున్నారా? వాటివల్ల బాధపడేది సినిమా చూసేవాళ్ళే కాని హాలువాళ్ళు కాదుకదా. వాళ్ళకి గిరాకీ వచ్చినన్నాళ్ళూ హాలు బందెలదొడ్డిలావున్నా వాళ్ళకేమీ పరవాలేదు. కాసేపు వినోదంగా కాలక్షేపం చేద్దామనుకుంటే అక్కడికి వెళ్ళినాక ఈ నరకంలోంచి ఎప్పుడు బయటపడుదామా అన్నంత బాధపడుతూ కూర్చుని ఆనందించ గలిగేది ఏమిటో. కనుక సినిమాహాలులు బాగు పడాలంటే ఆ బాధ్యత సినిమా చూసేవాళ్ళ మీద సేఉంది. ఏ హాలులో వసతులు లేవనుకుంటే దానికి ప్రజలు వెళ్ళకుండా ఉండడము ఒక్కటే మార్గం.

కె. శారద (సికిందరాబాదు.)

*   *   *

ఏరోజులలోనైనా

అలాటిమట్టాలు ఈరోజుల్లో ఉన్నారా అంటూ పి. మహాలక్ష్మిగారు వ్రాసిన విష యం నాకు నచ్చలేదు.

ఏమంటే యీ రోజులలో ఉన్నారా? అని ఆశ్చర్యపడవలసిన అగత్యంలేదు. ఉండే వారు ఏరోజులలోనైనా ఉన్నారు.

ఎంత సన్నిహితులైనా సభ్యత తెలుసుకో కుండా ప్రవర్తించారంటె ఎవరికైనా కష్టం కలుగుతుంది. ఊరంతా తిరిగివచ్చి కాళ్ళై యినా కడక్కకుండా పక్కలమీదపడి తొక్కుతున్నారంటె అది సహించతగ్గ విషయం కాదని నా ఉద్దేశ్యము.

కె. వి. రమణ (బాపట్ల.)

*   *   *

ఆది నిష్ఠురం

17-4-1957 వ తేది ఆంధ్రపత్రిక వార పత్రికలో 'ఇచ్చుట తెచ్చుట కొరకా' అని టి. నిర్మల (కసుకుర్రు) గారు వ్రాసిన

ఆది నిష్ఠురం

వ్యాసం చదివాను. వారు వ్రాసిన అంశము లన్నీ నొప్పుకోదగ్గవిగా కనపడలేదు. ఇరుగు పొరుగువారు ఒకరికొకరు ఆదుకో వలసినమాట నిజమే. కాని పుచ్చుకొన్నప్పుడు తిరిగి యిచ్చుట ఆచారముగదా! కొంతమందికి తీసుకుపోయినవస్తువు తిరిగి ఇచ్చే అలవాటు వుండదు. అటువంటి వారికి వస్తువు యిచ్చినచో తిరిగి వచ్చుటకు ఎంతో ప్రయత్నము చేయవలెను. మనము గట్టిగా అడిగినామంటే ఆగోజా తుఫాను లేచినన్నమాటే. అటువంటివారికి ఇచ్చి నిష్ఠూరం పడడంకంటే ఇవ్వకుండా నిష్ఠూర మగుట చాలా మంచిదని నాఅభిప్రాయము.

ఇక నగలవిషయంలో నా అభిప్రాయం గూడా (వారి) నిర్మలగారి వుద్దేశ్యముతో ఏకీభవించుతుంది. చీరెలు, నగలు ఎటువంటి అవసరములోగూడా తీసుకోకుండా జరుపుకొనుట చాలా ఉత్తమము.

కె. రాజేశ్వరీదేవి (బోధన్.)

* * *

పొరపాటేమో

10-4-57 వ తేదీ ఆంధ్రపత్రికలో ఒక సోదరి వ్రాసిన వుత్తరం చదివిన తరువాత నాకు ఓసూచన చేద్దామనిపించింది.

వారు చెప్పినట్లుగా వనితాలోకాన్ని మనమహిళలంతా కలసి ఎంతో అభివృద్ధిచేసి కోవడం అనేది ఎంతో అవసరం. కాని తర్జనభర్జనలద్వారా వనితాలోకం ప్రాముఖ్యం తగ్గిపోతుంది అనుకోవడం పొరబాటేమో నని నా అభిప్రాయం. సాధారణంగా చర్చ జరపడంవల్లనే మనకు సత్యం తెలుస్తుంది. ఒకవిషయం మంచిచెడ్డలు తేలుతాయి. చర్చ మూలకంగానే పలువురి అభిప్రాయాలను తెలుసుకొనే అవకాశం లభిస్తుందని నా అభిప్రాయం.

బిట్రగుంట సత్యవతి, (విజయవాడ)

* * *

వేసవి సలహాలు

వేసవికాలంలో గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే శరీరము పేలదు. స్నానము చేసిన తదుపరి మంచి పౌడరును వంటిమీద స్ప్రే చేసుకొంటే చెమటవాసన వేయకుండా వుంటుంది. శరీరము ఎక్కువగా పేలినట్లయితే మంచి గంధము ఒంటికి రాచుకొంటే తగ్గిపోతుంది. ఈకాలం వారమునకు కనీసం మూడుసార్లన్నా తలంటు పోసుకోవాలి. తర్వాత కొంచెం "పాలమడ్డి" పొగవేసుకొంటే సువాసనగా వుండి చెమటవాసన వేయకుండా వుంటుంది. ముతకబట్టలు కట్టడం మంచిదికాదు. సాధ్యమైనంతవరకు సన్నని నూలువస్త్రములు వాడటం మంచిది. సినిమాలకి వెళ్లటం అంత మంచిది కాదు. చెమటపట్టి ఒళ్లు పేలటం జరుగుతుంది.

చెమటపట్టి పిల్లలు ఏడుస్తూ వుంటారు. అప్పుడు ఏమిచేయాలంటే వారిని చక్కగా స్నానం చేయించాలి. సన్నటి గ్లాస్కో లాంకొలు, గౌనులు వేసి చిన్నలాగూలు తొడిగితే చిరాకుగా వుండరు. ఈకాలం దాహం జాస్తికదా. అందుకని వారికి దాహమయితే ఖర్జూరకాయ చితుకగొట్టి నీళ్లలో నానవేసి ఆ నీటిని త్రాగించాలి.


కాకర్ల రామమ్మ, (పెద్దముత్తేవి)

* * *

"నా అనుభవము"

సర్వమంగళగారు వ్రాసిన "చుట్టాలు వస్తున్నారు జాగ్రత్త" అనే వ్యాసముతో నేను ఏకీభవించుచున్నాను. 24-4-57 వ తేదీ పత్రికలో పి. మహాలక్ష్మిగారు అది చాల విడ్డూరమని వ్రాశారు. వారు పొరపడియుండవచ్చును అనిపించింది. మొన్న కొన్ని రోజుల క్రిందట మాకు చాల దూరపు బంధువులు ఒకరు 5, 6 మందివచ్చి మాయింట్లో వాండ్లకన్నా హెచ్చుగా అరమరిక లేక వుండి వెళ్ళారు. వారు రెండుమూడు పర్యాయములు వచ్చినవాండ్లే. తర్వాత కొద్దిరోజులకు వాండ్లువున్న వూర్లో మాకు తెలిసిన వాండ్లింటికి మేము వెళ్లియుంటిమి. మమ్ములను వాండ్లు చూచి చూడనట్లు పల్కరించనైనా లేదు. ఈ రోజుల్లో ఇటువంటివారు ఇంకా చాలమంది వున్నారు. మేము అనుభవముపైనే వ్రాసినాము. ఇది కూడా విడ్డూరమేనా?

సి. వెంకటలక్ష్మి, (బెంగుళూరు) ★



దైవలీల

ముంత రామారావు

వెంకటాద్రి ఓ రాజు
ఏరు దాటబోయి తాను
నిల్చినాడు ఏటొడ్డున
చూచినాడు సాధువొకని.

తిండి లేక వైరాగిగ
మారినట్టి వాడు కాడు
మంచి సిద్ధుడే అతడు
మహామాన్యుడే అతడు

[illegible]టాద్రి ఆ సిద్ధుని
[illegible]డు ఏరుదాట
[illegible] కోరినాడు
[illegible] తాయెత్తును—

ఇచ్చె దానితో చిట్టిని
"ఇది నీవు నదిని దాటించును
భయము లేదు పోవోయీ
తాయత్తును ఎరుగోయి"

అనగానే వెంకటాద్రి
ఆనందము పొంది నీట
దిగి ముందుకు సాగిపోయె
తేలికగా నడిచిపోయె.

ఆ అద్భుతశక్తి గాంచి
ఆశ్చర్యము పొందినాడు
నడుమ వెంటనే తాయెత్తును
విప్పి చూచినాడు.

అందులో కాగితములోన
సాధనముగ రామనామ
ముగించెను; వెంకటాద్రి
విశ్వాసము వీడిపోయె.

దైవలీల తెలియక
దాని సారమెరుగడు.
[illegible]
మున్గిపోయె వెంకటాద్రి—

ప్రాణం [illegible]
[illegible]
[illegible]
[illegible]

నెత్తురు చిమ్మే కళ్లు

పూర్వకాలం ఒక రైతుదగ్గర ఒక కుక్కవుండేది. కుక్క వయసులో వున్నప్పుడు యజమాని యింటిని కాపాడుతూవుంది. ముసలి దయ్యాక దాన్ని యజమాని వెళ్లగొట్టాడు. అందుచేత అది సోమరిగా మైదానంవెంబడి తిరుగుతూ, దారిలో దొరికిన ఎలుకలను యితర చిన్నచిన్న జంతువులను చంపి తింటూ వుండేది.

ఒకరోజు తనవైపుకే ఒక తోడేలు వస్తూవుండటం గమనించింది కుక్క.

'నమస్కారం. కుక్కా' అంది తోడేలు.

కుక్క హుందాగా ప్రతి నమస్కారం చేసింది. తోడేలు అడిగింది 'ఎక్కడకు వెళ్లుతున్నావు, కుక్కా'

'నేను వయస్సులో వున్నప్పుడు నాయజమాని నేనంటే చాల ఆప్యాయంగా వుండేవాడు, యేమంటే నే నతనియింటిని కాపలా కాస్తున్నాను గనుక! యిప్పుడో నేను ముసలిదాన్నయిపోయాను కనక యిట్లా తరిమికొట్టాడు.'

'బహుశః నీకు చాల ఆకలిగా వుండి వుంటుంది!' అంది తోడేలు.

'కాస్త కూస్తానా! కడుపులో ఎలుకలు తోలిచేస్తున్నాయి'

'సరే! అయితే నాతో రా. నీకు సుష్టుగా భోజనం పెడతాను'

కనుక, కుక్క తోడేలువెంట వెళ్లింది. మైదానంగుండా నడుస్తున్నారు. తోడేలు బాతులు తిర్పిన గొఱ్ఱెలమందను చూచింది. కుక్కతో అన్నది! 'ఆ జీవులు ఎవరోచూడు'

కుక్క పరుగెత్తుకుంటూ వెళ్లి చూచి వచ్చింది.

'గొఱ్ఱెల మంద'అని చెప్పింది.

'వాటికి రోగం రాను! వాటిని తినడం మొదలెడితే—నోటినిండా ఉన్నే యిరుక్కుంటుంది తప్ప కడుపేమీ నిండదు. పద, పోదాం—యింకెటన్నా'

'శ్రీ విరించి'

ఇట్లా అనుకుని అవి ప్రయాణం కొనసాగించినాయి. తోడేలు దూరంగావున్న బాతుల గుంపును చూచింది.

'అదేమిటో చూడు—కుక్కా' అంది.

కుక్క పరుగెత్తుకుంటూ వెళ్లి చూచివచ్చింది. 'అవి బాతులు—'

'వాటిసిగ తరిగిరి! వాటిని తినడం మొదలెడితే నోటినిండా యీకలేగాని కడుపేమీ నిండదు. ముందుకు పోదాంపద!' అంది తోడేలు.

మరి కొంతదూరం నడవగా దూరంగా ఒక గుఱ్ఱం కనిపించింది.

"వెళ్లి అదేమిటో చూచిరా—కుక్కా" అన్నది తోడేలు.

కుక్క వెళ్లివచ్చింది. 'గుఱ్ఱం'

'సరే! మనం దాన్ని భక్షిద్దాం'.

రెండూ కలిసి గుఱ్ఱం దగ్గరకు పరుగులెత్తాయి. తోడేలు పళ్లు బిగించింది; కోపం తెచ్చుకుంటోంది. కుక్కతో అంది: 'చెప్పు, నాతోక కదులుతోందా?'

కుక్క చూచి 'అవును, కదులుతోం'దని చెప్పింది.

'సరే-అయితే, నా కళ్ళు ఎఱ్ఱబారినాయి కదూ? చూచి చెప్పు-'

'ఆహా! ఎఱ్ఱగానే వున్నాము-'

ఇక, తోడేలు ఒక్క ఎగురెగిరి గుఱ్ఱంమీదకు లంఘించింది, ఏకంగా జూలు లంకించుకుంది, దాన్ని నేలమీదకు దొర్లించి. ముక్కలు ముక్కలుగా చీల్చివేసింది. తీరుబడిగా కుక్క, తోడేలు-గుఱ్ఱం కళేబరంమీద కూర్చుని కడుపారా భుజించసాగినాయి. తోడేలు వయసులో వుంది, కనుక తొందరగా పొట్ట నింపుకోగలిగింది. కాని కుక్క వయసుమీరింది, కనుక కొరకడమే సరిపోతోందిగాని పొట్టలోకి పోయింది ఎక్కువగా కనిపించడం లేదు. ఈ దృశ్యం చూచి మిగిలిన కుక్కలు పోగై ఈ కుక్కను తరిమికొట్టాయి.

ఏమీ చేయలేక, కుక్క రోడ్డు పక్కకు పొదిగి పడివుండి, ఆ దారినే పోతూన్న ముసలిపిల్లిని చూచింది. ఈ పిల్లికూడా దాదాపు కుక్క అంతటి ముసలిదీని! ఎలుకలకోసం తారాడుతూ వెదుతోంది.

(48-వ పేజీ చూడండి)



మార్జాలం అంటేనే మనవాళ్ళకి మహా అపశకునం. పిల్లి ఎదురుగా వస్తే—వెళ్ళేపని ధ్వంసధూళి అయిందనే మన చేదస్తుల నమ్మిక-అయితే ఆ పిల్లి నల్లదైతే శుభశకునం అంటారు. "మంగళం కృష్ణ మార్జాలం" అని శౌరిక కూడా చదువుతారు. పారశీక దేశంలో అన్ని పిల్లులూ శుభప్రదమైనవనే నమ్ముతారు అక్కడి ప్రజలు. ఇంగ్లండులో కూడా పిల్లులు శుభదేవతలనే నమ్మకం ఉన్నది. అందుచేతనే 1911 లో జార్జి రాజుగారు భారత చక్రవర్తిగా పట్టాభిషేకం కట్టుకోనేటప్పుడు-పది పన్నెండు పిల్లుల్ని తమతో కూడా తెచ్చుకున్నారు. కాని మన చేదస్తులు వెటకారం ఆడినట్టే-అదే ఆఖరుపట్టాభిషేకం అయింది. మరే ఇంగ్లీషురాజూ భరతదేశం వచ్చి పట్టాభిషేకం కట్టుకోలేదు. భరతభూమి స్వతంత్రం అయింది. తెలివితేటలూ, సమయస్ఫూర్తిగల యుక్తిపరులు ఎవరైతేనేమి — మనుష్యులు గానీ—చతుష్పాద జంతువులు గానీ—చమత్కారులైతే కార్యం సాధించి తీరతారు.

ఇంగ్లండు దేశంలో పిండిమర యజమాని ఒక పేదవాడు ఉండేవాడు. వాడికి ముగ్గురు కొడుకులు. చచ్చిపోయేటప్పటికి వాడికి మిగిలినవి, మూడే ఆస్తులు—ఒకటి: పిండిమర; రెండు: గాడిద; మూడు: పిల్లి. అన్నదమ్ములు బుద్ధిమంతులుగనక తగవులాడుకోలేదు. పెద్దవాడు పిండిమర తీసుకున్నాడు. చిన్నవాడు గాడిద తీసుకున్నాడు. తండ్రి ఆస్తిలో మూడోవాడికి మిగిలిందల్లా—ఒక పిల్లికూన.

"పెద్దన్న పిండి విసురుకుని నాలుగు డబ్బులు ఆర్జించుకుంటాడు; చిన్నన్న కూల్లో, నాల్లో, చేసుకొని గాడిదా, తనూ బతుకుతాడు-నాకు మిగిలిందల్లా ఒక పిల్లి-దరిద్రపు విధవపిల్లి. అది నాకు ఎందుకు పనికివస్తుంది? దాని మూలంగా డబ్బుఆర్జన ఎలాగ?" అని ముఖం ముడుచుకుని చిన్నబోయి చింతిస్తూ కూచున్నాడు.



తన యజమాని పడే మనోవ్యధంతా గ్రహించి పిల్లి ఇలాగ చెప్పినది: "దైవఘటనకి, చిన్నబోయి చింతాక్రాంతులై కూచోవ



విచారిస్తూ ఉంటే-ఏమి లాభం? నాకు అవసరమైనప్పుడు మూతి బిగించుకోడానికి సదుపాయంగా ఉంటే-నాడా బొందుగల సంచి ఒకటి, ముల్లు గుచ్చుకోకుండా కాళ్ళకి బూట్సులు ఇవి అమర్చి ఇవ్వండి; తరవాత ఏమి జరుగుతుందో తమాషా చూడండి-నే చెప్పినట్లల్లా మీరు విని, నేను చెప్పిన పనల్లా చేస్తూ ఉండాలి సుమండీ."

ఈ మాటలు విన్నాడు, యజమాని. "దీని వల్ల ఏమవుతుంది? పిల్లిపిల్ల యేమి చెయ్యగలదు!" అని నమ్మలేకపోయినా, ఎలకల్ని పట్టేటప్పుడు అది వేసే వేషాలూ, దొంగటక్కులూ తెలివితేటలూ చూస్తున్నాడు గనుక, "ఉపాయమూ, యుక్తీ ఉన్నవి-ఏమో! ఏదైనా సాధించగలదేమో! ఎవరు చూశారు?" అనే ఆశకూడా కొంత పెట్టుకొని, బొందుగల సంచీ, జోళ్లూ అమర్చి ఇచ్చాడు.

సంచి బుజాలమీద వేసుకొని, బొందు చివళ్లు ముందటికాళ్ళ పంజాలలో ఇమిడ్చి పట్టుకొని, బూట్ జోళ్లు చక్కగా తొడుగుకొని, చెవుల పిల్లులు స్వేచ్ఛగా తిర్గాడే చిట్టడవిలోకి దారితీసింది, చీలి. ఇక్కడికి వచ్చేముందు సంచిలో కొంత తవుడు వేసి,



బొందు వదులుచేసి- విరివిచేసి, పుంతల్లో పుసికచోట తెరిచి అట్టేపెట్టి, ఎవరికీ కనబడకుండా తాను పొంచొని చూస్తున్నది.

ఎంతోసేపు కాలేదు. తెలివితక్కువ చెవులపిల్లి ఒకటి వచ్చి తవుడు ఎరలోబడి కమ్మగా తింటున్నది. చీలి చల్లగా వచ్చి తాడు బిగించేసింది. ఎంత గింజుకున్నా, ఆ శశకం మరి బయటపడలేకపోయింది. చీలి- సంచిగుడ్డపైనుంచే – దాని పీక గట్టిగా పట్టుకొని పిసికేసి చంపింది.

ఆసంచి బుజాన వేసుకొని, తిన్నగా రాజసౌధంలోకి వెళ్ళి, తత్క్షణం రాజదర్శనం కోరింది. భటులు చీలిని వెంటనే రాజ సన్నిధానానికి తీసుకొని వెళ్లారు. భయభక్తులతో మహారాజావారికి నమస్కారంచేసి, లేచి ఇలా విన్నవించింది: "మహాప్రభో! మా మరువాడ ప్రభువుగారు, వనవిహారం చిత్తగిస్తూండగా, ఈ శశకం వారికి దొరికింది. వారు దీనిని పరిగ్రహించవలసినదని వేడుకుంటూ, తమ సన్నిధికి తీసుకొని వెళ్లవలసిందని నాకు ఆజ్ఞాపించారు. పట్టుకొని వచ్చి మీకు సమర్పించుకున్నాను" అని విన్నవించినది.

"మీ ప్రభువుగారు భక్తితో మాకు పంపిన ఈ శశకమును అందుకొని చాలా సంతోషించామని వారికి ఎరిగించు" అని మహారాజు సెలవిచ్చి వీడ్కొలిపారు!

మరొకసారి ఇలాగే రెండు కౌజాలను ఇదేవిధంగాపట్టి, మహారాజావారికి నజరుగా అందిచ్చింది చీలి. అందుకుకూడా వారు సంతోషించి, కృతజ్ఞత తెలిపారు. చీలిని బహూకరించారు కూడాను.

మూడు, నాలుగు నెలలలో ఐదారు సార్లయినా, ఇలాగ ఏదోవకటి తెచ్చి, నజరు ఇస్తూ మహారాజు దయ సంపాదించుకున్నది, చీలి.

ఒకసారి మహారాజావారు తమ ఏకైక పుత్రికతోసహా, నదీతీర ప్రాంతములలో గుర్రపుబండి ఎక్కి వినోదవిహారం చేస్తారని చీలికి తెలియవచ్చింది. అప్పుడు తన యజమానితో చీలి ఇలాగన్నది:– "బాబుగారూ! మీరు నేనుచెప్పినట్లు చేస్తే, త్వరలో మిమ్మల్ని ఈ దేశానికి మహారాజును చేస్తాను; మరేమీ కాదు. నేను చెప్పిన రేవులో మీరు నదీస్నానం చెయ్యండి. అంతే! అంతకంటే మరేమీ చెయ్యనక్కరలేదు. తక్కినదంతా నేచేస్తాను అపని నాకువిడిచిపెట్టండి. నేను చెప్పిన రేవులో నదిస్నానం మాత్రం చేస్తూ ఉండండి!" అన్నది. సరే అన్నాడు.

చీలిచెప్పిన వేళకు, చెప్పిన రేవులో యువకుడు స్నానం చేస్తున్నాడు. ఆ సమయానికి మహారాజావారూ, వారి [illegible] గుర్రపుబండీ ఎక్కి విహరిస్తూ [illegible] వచ్చారు: "మునిగిపోతున్నా[illegible]

మా నీ వీట్లోపడి మునిగిపోతున్నారు. రండి! చప్పున రండి! బైటికి తియ్యండి! బతికించండి. మరువాడ మహాప్రభువు వార్ని పైకి తీసి బతికించండి!" అని గావుకేకలు పెడుతున్న చీలిని మహారాజావారు చూచి, చీలిని పోల్చి, అంగరక్షకులవైపు చూస్తూ, "వెళ్ళండి! చప్పున వెళ్ళి, ఆయన్ని బైటికి తీసిరండి" అని ఆజ్ఞాపించారు. అంగరక్షకులు వెళ్ళి ఏటిలోనుంచి అతడిని, బైటకు తీశారు.

అంతలో చీలి, మహారాజావారికి వినతి చేసి, "మహాప్రభో! మా యజమానులు నదీస్నానం చేస్తుండగా—ఎక్కడనుంచో దొంగలు వచ్చి, వారు ఒడ్డున పెట్టుకొన్న వస్త్రాలన్నీ ఎత్తుకొని పారిపోయారు. చెప్పుకుంటే సిగ్గు-మా యజమాని వస్త్రహీనంగా ఉన్నారు" అని మనవిచేసింది. మహారాజావారు తమ అనుచరులను పిల్చి, తక్షణం మంచి ఉడుపులు, తాము ధరించుటకు అర్హమైనవాటిని తీసుకొని రమ్మని ఆజ్ఞాపించారు.

కాతులు వాయువేగమనో వేగాలతో కోటలోకి దౌడుతీసి మహారాజుగారు ధరించవలసిన నూతన వస్త్రాలు, ఆభరణాలూ, అవీ, తెచ్చి అందిచ్చారు. "మరువాడప్రభువు" వారు అవన్నీ చక్కగా ధరించారు. ముస్తాబై నవమన్మథుడులాగ తయారైన యువకుని సురూపసద్గౌరవాదులకు ప్రీతిచెంది రాజకుమారి అతడిని కూహించింది.

మహారాజావారు తమ బండి ఎక్కి తమతోకూడా విహారానికి వేంచేయమని మరువాడప్రభువు వారిని ఎంతోమర్యాదచేసి ఆహ్వానించారు. తాను వేసిన ఎత్తులన్నీ చేని పరిగా కొనసాగుతున్నందుకు చీలి చాలా సంతోషించింది.

మహారాజావారు తమ కుమార్తె సంతోషం కోసం గుర్రపుబండిలో కూర్చొని మరికొంత సేపు విహారం చేదామని సంకల్పించారు. అది గ్రహించింది చీలి; చెంగుచెంగుమని గంతులు వేసుకుంటూ ముందుకు వెళ్లింది.

అక్కడ బీటిలో పచ్చగడ్డికోసి, కూలీలు మోపులు కడుతున్నారు. పిల్లి నిర్భయంగా వాళ్ల దగ్గరకు వెళ్ళి "ఏమర్రోయ్! అబ్బాయిలూ! గుర్రంబగ్గీ ఎక్కి మహారాజుగారూ, వారి అమ్మాయిగారూ ఇలా షికారు వస్తున్నారు. వారు మిమ్మల్ని అడుగుతారు. ఈ పచ్చికబీడు ఎవరిదని మీరు మరువాడరాజావారిది అని జవాబు చెప్పాలి. తెలియదు అనకూడదు. మరువాడ-మరువాడ రాజావారిది అని చెప్పకపోతే-మీ డొక్క చీల్చేస్తాను. పనసకాయ పప్పుకూర వండించేస్తాను. జాగ్రత్త" అని హెచ్చరించింది.

"అలాగే అంటాం. మాకేంబోయింది" అన్నారు వాళ్లు.

బండి పచ్చికబీటిపక్కకు రాగానే మహారాజావారు బండి ఆపించి కూలీలనుపిల్చి ఈ బీడు ఎవరిది? అని అడిగారు.

"మరువాడ రాజావారిదండి, మహాప్రభో!" అన్నారు కూలీలు మహారాజుకి దండాలు పెడుతూ.

"మీరాజ్యం చాలా బాగుందండీ! చక్కగా, పచ్చగా, పసందుగా ఉంది" అని మహారాజావారు తమతో వస్తున్న చిన్నవాడితో ప్రశంసాపూర్వకంగా సెలవిచ్చారు.

"చిత్తం! మహాప్రభో! అది మాపెద్దలు సంపాదించారు. అంటే ఏలినవారిపూర్వులు మాపూర్వులకు ఏనాడో అనుగ్రహించారు వారి శౌర్యధైర్యాలకు మెచ్చి. అందువల్ల మాకు పదిలక్షల రాబడి వున్నదండి."

"అలానా?" అని మహారాజావారు సంతోష సూచకంగా తలఊపారు.

అమ్మాయికి చెయ్యదలచిన సంబంధం శ్రీమంతకుటుంబం; సత్సంప్రదాయకులు; అని మహారాజావారు మురిసిపోతున్నారు.

ఈలోపుగా చీలి ఊరుకోలేదు. విడవకుండా సవ్వారాలు సాగిస్తున్నది. రాజాగారి బగ్గీకిముందు వాయువేగంతో చెంగు చెంగున గంతులు వేసుకుంటూ వెళ్లుతున్నది. ఒకచోట భూమి చక్కగాపండింది. కూలీలు పెరు కోస్తున్నారు, సాధికారంగా వాళ్లదగ్గరకు వెళ్లి చీలి, "ఏమర్రోయ్! అబ్బాయిలూ! మన మహారాజాగారూ, వారి అమ్మాయీ-వారంతా వస్తున్నారు. వారు మిమ్మల్ని అడుగుతారు ఈపొలాలు ఎవరివని. మహాప్రభూ! మరువాడ రాజావారి పొలాలివి అని చెప్పండి. అలా చెప్పకపోయారంటే-మిమ్మల్ని బతకనివ్వను. ప్రాణాలు తీయించి పనసకాయపప్పుకూర వండించేస్తాను. జాగ్రత!" అని హెచ్చరించింది. "అలాగే చెబుతాం, మాదేంపోయిందీ" అన్నారు కోతకూలీలు.

మరికాస్తసేపటికి మహారాజావారు అక్కడికి వచ్చారు. ఆరపండిన చేనుచూసి, ముచ్చటపడి, "ఎవరిదీపంటచేను?" అని అడిగారు.

"మహాప్రభో! మరువాడ మారాజుగారిదండి!" అన్నారు కూలీలు.

"మరువాడవారి గడ్డిబీళ్లేకాకుండా పంటచేలుకూడా పసందుగా ఉన్నవి" అని మహారాజావారు సంతోషించి తృప్తిపడ్డారు.

చీలి ముందుచెప్పి జాగ్రత్తగా ఉంచినందున, దారిపొడుగునా మహారాజావారు ఎవరినడిగినా, మరువాడ మహారాజుపేరు మారుమ్రోగుతున్నది. అది వింటున్నకొద్దీ అసలు మహారాజుకి ఆశ్చర్యమూ, సంతోషమూ కలుగుతూవచ్చినవి.

"బహువిస్తీర్ణంగల సామంతరాజ్యం మీది!" అని అనందిస్తున్నారు మహారాజావారు.

"మాపెద్దల పుణ్యం; మీపెద్దల అనుగ్రహం" అంటున్నారు. మహారాజావారి కాబోయే జామాత!

అలా వెళ్ళి వెళ్ళి, చీలి—చివరకు ఒక పాత కోట సమీపించింది. ఆ కోట ఆదికాలంలో ఒక గొప్ప శ్రీమంతుడిది. అయితే, ఆ కోటలో మాయలమారీచు డొకడు ప్రవేశించాడు! వాడు మంత్రసిద్ధుడు; కామరూపి; అష్టసిద్ధులూ వాడి గుప్పిటిలో వున్నవి. పిల్లికి ఆ సంగతి బాగా తెలుసు. ఆ విద్యలు చేతులో వుండడంవల్ల, ఆ మాయలవాడు, కోట అసలు యజమానులనూ, ఆ వంశంలో పుట్టిన పసిబిడ్డబాలాదినీ ఒక్క ప్రాణైనా మిగలకుండా కడతేర్చేసి, సమస్తమైన ఆ స్తిపాస్తులతో కోట ఆక్రమించుకొని తానే యజమానై, యథేచ్ఛగా ఏలుతున్నాడు. ఆవేళ సాయంత్రం కొందరు మిత్రుల్ని విందుకుపిల్చి, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయిస్తున్నాడు.

ఆ సమయంలో దర్జాగా ఆ కోటలో ప్రవేశించింది, పిల్లి. మంత్రసిద్ధుణ్ని మాటలలోకి దించింది.

"తమరు సప్తకోటి మహామంత్రాధికార్లనీ, అష్టసిద్ధులూ—నవనిధులూ తమవశంలో ఉన్నవనీ, లోకులు చెప్పుకుంటూరు. కామరూపి సిద్ధులు కూడానట! కాదూ? కోరిన తక్షణం తమరు సింహం, పెద్దపులి, అడవిపంది, వరదు, ఏజంతువు అంటే ఆ జంతువు కాగలరని కూడా అన్నారు."

"ఆ—ఆశక్తులు మాకు ఉన్నై. కావలిస్తే సింహంగా మారివస్తాను; చూస్తూఉండు," అని సింహంరూపం ధరించి వచ్చాడు.

సింహాన్ని చూడగానే పిల్లికి భయంవేసింది. కాని ఆ భయం పైకి కనవర్చకుండా, ఏదీ ఇప్పుడు ఒక చిన్న ఎలుకగా మారండి నిజళక్తి చూదాం" అన్నది.

మాయలవాడు ఎలకగా మారేడు. చటుక్కున ఎలకనునోట కరచుకొని ఇష్టేచంపేసింది. చీలి!

మంత్రసిద్ధుడి కోట యావత్తూ-అందులోగల సమస్తవస్తువులతో - మన గడుసు పిల్లివశం అయినది.

అప్పటికి మహారాజావారి బగ్గీ - మంత్రగాడి కోటచుట్టూవున్న అగడ్తమీది వంతెన దాటింది. ఈకోట యెవరిదో యేమిటో చూదాం అని సింహద్వారంవద్దకి వారు వచ్చారు. వారికి సవినయంగా నమస్కారంచేసి "స్వాగతం! దయచెయ్యండి! మహాప్రభో! మరువాడ రాజావారి కోటలోకి!" అంటూ కోటలోకి దారితీసింది పిల్లి.

"మరువాడ జమీందారుగారు" రాజకుమారికవు చెయ్యి ఊతయిచ్చి, బగ్గీలోంచి

మార్జాల జాలం

తింపించి, మేడమెట్లు యెక్కించారు. అక్కడ పెద్ద హాలు ఉన్నది. ఆ సాయంకాలం ఆ హాలులో భరద్వాజ విందువంటి గొప్ప విందు జరిపించడానికి - మంత్రసిద్ధుడు అంతా సిద్ధంగా అమర్చివుంచి ఎలకరూపు పొందాడు. పిల్లికి ఆహారమై ప్రాణములు గోల్పోయాడు. ఎవరినీ ఒక్క దెబ్బయినా కొట్టవలసిన అక్కరలేకుండా, అవలీలగా, సునాయాసంగా - కోట మన 'మరువాడ జమీందారు' గారి వశమైపోయింది.

కాబోయే అల్లుడిగారి బీటిభూములూ - పంటభూములూ - సమస్త సౌకర్యాలతో ముద్దులు మూటగట్టే కోటా - ఇవన్నీ చూచుకొని - బ్రహ్మానందభరితులై మహారాజా గారు తమ కుమార్తెను మరువాడ మహారాజాగారికిచ్చి, సమస్త వేడుకలతో చక్కగా పెళ్లి చేశారు. భర్త సౌందర్యమూ, వారికోట దర్జా, మెరక పల్లంభూముల సారమూ చూచుకొని మురిసిపోయినది పెళ్లికూతురు!

పూటకు గతిలేని బక్కవానికి ధైర్యం చెప్పి, వానిని ఆస్తిపరుని చేసి, మహారాజా వారి జామాతగా చేయగలిగిన పిల్లి తెలివితేటలూ, యుక్తీ, సమయస్ఫూర్తి చక్కగా వినియోగించగలిగింది. కార్యం కష్టసాధ్యంగా కనబడినా - అంతటితో అధైర్యపడి - మాకేమి దారి? అని కాళ్ళు పారజాచుకొని ఏడుస్తూ కూచోక - బుద్ధి ఉపయోగించి పనులు సాధించుకుంటూవస్తే - సాధించలేనిదేమీ ఉండదు. "ఉద్ధరేదాత్మనాత్మానం - ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి" అని కదా గీత ఉపదేశం! ★

నెత్తురు చిమ్మె కళ్ళు

(44-వ పేజీ తరువాయి)

'ఆగు! పిల్లీ-ఒక్కమాట-ఎక్కడకు వెడుతున్నావు?' అనడిగింది కుక్క.

'ఈ రోడ్డు ఎక్కడకు తీసుకుపోతుందోనని వెడుతున్నాను. నేను వయసులో వున్నప్పుడు, నా యజమాని యింటవుండి ఎలుకలను పట్టుకుంటూవుండేదానిని. తీరా ఇప్పుడు వార్ధక్యం వచ్చాక, ఓపిక పూర్తిగా నశించింది. బలం తరిగిపోయింది. అందుకని యజమాని కూడు పడవేయడంకూడా ఆపేసి తన్ని తగిలేశాడు. దిక్కుమాలినదాన్నై ఇట్లా ప్రపంచంలో పడ్డాను.'

కుక్క ఇలా అంది:

'అయితే, నాదగ్గిరసారా. పిల్లి అన్నా, నేను నీకు మస్తుగా భోజనం పెడతాను.' కుక్కకూడా తనను తోడేలు చేసినవిధంగానే, ఈ పిల్లిని చేదామని తీర్మానించుకుంది.

కుక్క పిల్లి కలిసి ప్రయాణం సాగించాయి. దారినే గొర్రెలమంద కనిపించింది. 'పిల్లీ వెళ్ళి అవేమిటో చూచిరా.' పిల్లి పరుగెత్తుకుంటూ వెళ్ళి తిరిగివచ్చింది. 'గొర్రెలమంద!'

'వాటిసిగ కోసిరి! వాటిని తింటే నోటినిండా ఉన్నేగాని కడుపులోకేమీ పోదు. పద ముందుకుపోదాం.'

ఇంకాస్తదూరం నడిచారు; దూరాన బాతుల గుంపు అగుపించింది.

'పరుగెత్తుకువెళ్ళి అవేమిటో చూచిరా పిల్లీ.'

పిల్లి వెళ్ళివచ్చి 'బాతులు' అని చెప్పింది.

'ఛీ-వాటిపేరు చెబితేనే డోకు!' అంది కుక్క.

ఇద్దరూ ఇంకా ముందుకు నడిచారు. కొంతదూరం పోయాక గడ్డి మేస్తున్న గుఱ్ఱం కనిపించింది.

'అదేమిటో చూచిరా పిల్లీ.'

పిల్లి పరుగున తిరిగివచ్చింది. 'అది గుఱ్ఱం-'

'సరే! పద-దాన్ని చంపి మనం కడుపారా తిందాం!'

కుక్క నేలను గీకింది; పళ్ళు బిగించింది; రౌద్రస్వరూపం తెచ్చుకుందుకు ప్రయత్నించింది. పిల్లితో అంది: 'నా తోక కదులుతోందా-చూచి చెప్పు-'

'లేదు. కదలడంలేదు' అంది పిల్లి.

కుక్క యింకా పట్టుదలగా నేల గీకింది; కోపంగా కనిపించడానికి ప్రయత్నిస్తో అంది: 'ఇప్పుడయినా నాతోక కదలటంలేదా! బాగా చూచి చెప్పు, అవునని చెప్పు-'

పిల్లి మళ్లీ చూచింది.

'ఆ! యిప్పుడు కొద్దిగా కదుల్తోంది.'

'ఆ! బాగాచూడు. మనిద్దరం యీ గుఱ్ఱాన్ని మజాచేద్దాం' అంటూ కుక్క యింకా ఘాటుగా నేల గీకసాగింది.

'నాకళ్లుచూడు. నెత్తురు చిమ్ముతున్నాయి కదూ?' అంది కాసేపాగి.

'లేదు.' అంది పిల్లి.

'అబద్ధం! సరిగ్గాచూచి అవునని చెప్పు—'

'సరే! నీయిష్టప్రకారమే అవి నెత్తురు చిమ్ముతున్నా యంటాను. మధ్య నాసొమ్మేం పోయింది' అంది పిల్లి.

ఆ తరువాత కుక్క మరింత భీకరంగా తయారయి, అమాంతం గుఱ్ఱంమీదకు లంఘించింది. కాని గుఱ్ఱం తన వెనక కాళ్ళతో కుక్కను ఒక్క తన్ను తన్నింది. దెబ్బతో కుక్క నేలమీదకు ఒరిగింది. దాని కనుగుడ్లు ముందుకు పొడుచుకు వచ్చాయి. పిల్లి పరుగెత్తుకువెళ్ళి దగ్గరిగా చూచింది: 'అన్నా! యిప్పుడు నిజంగా నీకళ్లు నెత్తురు చిమ్ముతున్నాయి' అంది. ★

సినిమా

సినిమా సిబ్బందికి సదుపాయాలు

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సాలుకు 25 కోట్లరూపాయల వ్యాపారం జరుగుతోంది. యాభై అరవై స్టుడియోలున్నాయి. అక్కడ దాదాపు మూడువందల చిత్రాలు తయారవుతున్నాయి. వాటిని ప్రదర్శించడానికి 3600 సినిమాలున్నాయి. ఇంతటి ఈ పరిశ్రమలో లక్ష మందిజనం పనిచేస్తున్నారు. వీరు నటీనటుల వలెకాక, జీతభత్యాలపై, చిత్రనిర్మాణ ప్రదర్శనాదిశాఖల కార్యకలాపాలు నిర్వహించే ఉద్యోగులు. ఈనాడిది పెద్దపరిశ్రమలలో ఒకటి కాబట్టి, స్థిరపడినది కాబట్టి, ఇందులోని పనివారి మంచిచెడ్డలు, కష్టసుఖాలు పరిశీలించి కట్టుదిట్టాలు చేయవలసిన అవసరం ఏర్పడింది.

ఈ ఉద్యోగులందరికీ ప్రావిడెంట్ ఫండ్ సదుపాయం కలిగించాలని ప్రభుత్వం ఆలోచించి అందులో సాధకబాధకాలు పరిశీలిస్తున్నది.

ఈ విషయాన్ని భారతప్రభుత్వ కార్మికశాఖవారు ఫిలిం ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ హరిపాద చటర్జీకి తెలియచేశారు.

శ్రీ చటర్జీ మే మొదటివారంలో ఢిల్లీ వెళ్ళి కార్మికశాఖ అధికారులతో ఈ విషయాలు మాట్లాడారు.

“ఈ పరిశ్రమలో చిత్రనిర్మాతలకు, తదితర వ్యాపారస్థులకు పుష్కలంగా లాభాలు వస్తున్నాయి. కాగా నటీనటులు తమ ప్రతిభ, ప్రతిష్ఠలను బట్టి డబ్బు సంపాదించుకొని జాగ్రత్తపడుతున్నారు. అటు ప్రభుత్వానికి కూడా చలనచిత్రాల పేరిట పన్నెండు కోట్ల రూపాయిలవరకూ పన్నులు వసూలు అవుతున్నాయి.

“ఎటొచ్చి, పుష్కలమైన రాబడిమాట అలా ఉండగా, కనీస సదుపాయాలుకూడా లేకుండా అవస్థపడుతున్నది ఈ పనివారే” అని చటర్జీ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. వినోదపుపన్నులో కనీసం నాలుగోవంతు వాటాని ఈ ఉద్యోగుల, కార్మికుల శ్రేయస్సుకోసం కేటాయించి ప్రావిడెంట్ నిధి సదుపాయం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

స్టుడియోలలో సిబ్బంది అనేకరకాల “లైట్ బాయ్” దగ్గరనుండి, సెట్స్ నిర్మించేశాఖ పనివారు, లెబొరేటరీపనివారూ, ఛాయాగ్రహణ, శబ్దగ్రహణశాఖల పనివారు, వాటిలో టెక్నీషియన్లు, స్టూడియో నిర్వహణ కార్యక్రమాలు చూచే గుమాస్తాలూ, తదితర ఉద్యోగులు మొదలైన వారెందరో ఉన్నారు. ప్రావిడెంట్ నిధి ఏర్పాటు చేసినపుడు ఉద్యోగ నియామకం తరువాత నుండి ఖాయం చేయడానికి యిన్ని మాసాలు తీసుకోతగు వ్యవధి మొదలైనవి నిర్ధారణ చేయడం జరుగుతుంది. వాటితో

(55-వ పేజీ చూడండి)



సాధనావారి “సంకల్పం” లో ఎన్. టి. రామారావు, రాజసులోచన.



చిత్రసమీక్ష:



"అభిమాన్"



ఫిలింస్తాన్‌వారి కొత్తచిత్రం "అభిమాన్" మద్రాసు స్టార్ టాకీస్‌లో మే 8 న విడుదల అయింది. మహేష్‌కౌల్ దర్శకత్వాన తయారైన ఈచిత్రంలో అమిత, శేఖర్ చాంద్ ఉస్మానీ, మహముద్ అనే కొత్త నటుడు, యాకూబ్ ప్రభృతులు పాల్గొన్నారు. సంగీత దర్శకుడు అనిల్ బిశ్వాస్.

కథ: ఇద్దరమ్మాయిలు బి.ఎ. పట్టా పుచ్చుకున్నారు. ఒకమ్మాయి పట్టాతోపాటు, బోలెడు పెడసరం, స్త్రీస్వాతంత్ర్యంగురించిన సమకాలిక దురభిప్రాయాలుకూడా సంపాదించుకుంది. రెండో అమ్మాయికి విద్య యొసగెను వినయంబు. ఇద్దరికీ వాళ్ళనాన్న పెళ్ళిళ్లు చేశాడు. ఇద్దరిలోను బంగారుతల్లికి దొరికిన భర్త "నైట్ క్లబ్ వాలా" జాతీయుడు. అలాగే పెంకెఘటం అయిన రెండోపిల్ల మొగుడు బంగారు తండ్రి. అందుకని దాంపత్యాలు సాగవు. దానికితోడు మిసర్ క్లబ్ వాలా, మరదలును పెడదారిన పెట్ట ప్రయత్నిస్తాడు. చివరికి అతగాడి భార్య, అత్తగారి ప్రోత్సాహంతో .యుక్తి పన్ని, భర్తకి తనమీద అపోహకలిగే పరిస్థితి కల్పిస్తుంది. ఏక్షణంలోనైనా నలుగురి జీవితాలు ధ్వంసం కాగల విధంగా కథ నడుస్తుంది. ఆక్షణం, వచ్చేలోగా దర్శకుడు అపోహాలు సర్దేసి, చెడ్డవాళ్ళచేత క్షమాపణ చెప్పించి, చెంపలేయించి కథను ముగించాడు.

నీతి: భారతీయసతికి భర్తతోడిదే లోకం— బి. ఏ. ప్యాసైనా సరే.

రీతి: సాంఘిక ప్రయోజనం, చెప్పవలసిన అవసరం, ఉన్న ఈ సంగతిని దర్శకుడు తెరమీద చెప్పినవిధం పదమూడు వేల అడుగుల పొడుగ్గా ఉంది. దారిలో, బాగు లేని పాటలు, (మూడే) దాటుకోం కష్టమనిపించే నృత్యాలూ ఉన్నాయి. ఉన్న వాటిలో జానపదం ఫక్కీలో ఉన్న పాట ఒకటి బాగుంది అందుకు పరిహారంగా ఆ పాటను చిత్రించిన విధం, వికారంగా ఉంది. ముఖ్యమైన రెండు జంటల కథలకూ మధ్యే మార్గంగా మరో పాతకాలపు భార్యాభర్తల కథనుకూడా జోడించడంతో కొంత భాగం చక్కని నూరంకెల సాంఘిక నాటకంలా తయారైంది. ఉత్తరార్థంలో కథ మటుకు రక్తికట్టే చక్కగా నడిచింది. చిన్న చిన్న హన్నివేశాలు కొన్నిటిని దర్శకుడు మనోహరంగా చిత్రించాడు.

ఈ చిత్రానికి నటన ప్రధానాకర్షణ. బంగారు తల్లిగా చాంద్ ఉస్మానీ, ఆమె భర్తగా మహమూద్, పెంకిపిల్లగా అమిత, ఆమె ప్రాణేశ్వరుడుగా శేఖర్, పెళ్ళిళ్ళ పేరయ్య (కమిషన్ లేదు) గా యాకూబ్ మంచి నటన ప్రదర్శించారు. యాకూబ్ ఇందులో, నిస్వార్థసేవాపరాయణుడుగా నటించాడు. అతని సూత్రం ఒకటే. "కర్ భలా; హో భలా." (నువ్వు మంచి పని చెయ్యి; నీకు మేలు జరుగు.)

ఈ చిత్రనిర్మాతలు కొంచెం దూరం ఆలోచించి ఈ చిత్రాన్ని కొంచెం సర్ది, ఇంకొంచెం దిద్ది, కొద్దిగా పొట్టిచేస్తే ఈ చిత్రం మరింత ఉభయతారకంగా ఉండేది. కర్ భలా; హో భలా. ★



శోభనాచలవారి "అక్కాచెల్లెళ్లు" చిత్రంలో అమర్‌నాథ్, కృష్ణకుమారి.



శ్రీ పిక్చర్స్ వారి ‘బంది’ చిత్రంలో కిషోర్, బేబీ నందా.

సినిమా వార్తలు

భరణీవారి కొత్త హాస్యచిత్రం “వరుడు కావాలి” నిర్మాణం పూర్తి అయింది. రెండు భాషలలో తయారైన ఈ చిత్రం తమిళ ప్రతిని “మన్ మగన్ తేవై” పేరిట ఈ నెల 17 న తమిళనాడులో విడుదల చేస్తున్నారు. తెలుగుచిత్రం జూన్ మొదటివారం వరకూ విడుదలకాదని తెలుస్తున్నది.

పి. రామకృష్ణ దర్శకత్వాన తయారైన ఈ చిత్రంలో భానుమతి, ప్రమీల, రాగిణి అమర్‌నాథ్, జగ్గయ్య, రామన్న పంతులు మొదలగువారు పాల్గొన్నారు. రిపబ్లిక్ (అమెరికా) పిక్చర్స్‌వారి “ఫాబ్యులస్ సెన్నొరీటా” ఆధారంగా రూపొందిన ఈ చిత్రానికి మాటలూ పాటలూ రావూరి సత్యనారాయణ వ్రాశారు, సంగీత దర్శకుడు జి. రామనాథన్. నృత్యాలు వెంపటి సత్యం. ఛాయాగ్రహణ దర్శకుడు వెంకట్.

* * *

“వద్దంటే పెళ్లి”

విఠల్ ప్రొడక్షన్స్‌వారి “వద్దంటే పెళ్ళి” చిత్రం నిర్మాణంకూడా పూర్తికావస్తున్నది. వీరు మొన్న వాహినీలో ఐదు పాటలు రికార్డు చేశారు. రాజన్, నాగేంద్రన్ సంగీతం సమకూర్చారు. రచన జి. కె. మూర్తి, రామచంద్.

ఈ చిత్రంలో కృష్ణకుమారి, గిరిజ, రమాదేవి, చలం, అమర్‌నాథ్, రమణారెడ్డి సి. ఎస్. ఆర్., పేకేటి, బాలకృష్ణ నటిస్తున్నారు. దర్శకుడు విఠలాచార్య.

“జయభేరి”

శారదా ప్రొడక్షన్స్‌వారి తొలి కానుక “జయభేరి”, పి. పుల్లయ్య దర్శకత్వాన రేవతీ స్టూడియోలో తయారవుతోంది. ఈ చిత్రాన్ని తమిళంలోకూడా నిర్మిస్తున్నారు.

అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, నాగయ్య, గుమ్మడి, రమణారెడ్డి, చదలవాడ కుటుంబరావు మొదలగువారు నటిస్తున్నారు.

మాటలు ఆత్రేయ, పాటలు మల్లాది రామకృష్ణశాస్త్రి, కొసరాజు వ్రాస్తున్నారు. సంగీతం పెండ్యాల నాగేశ్వరరావు సమకూర్పుతున్నారు. ఛాయాగ్రహణ దర్శకుడు పి. ఎల్. రాయ్. కళాదర్శకులు కృష్ణారావు, సుబ్బారావు.

“చిదంబర రహస్యం”

పి. పుల్లయ్య దర్శకత్వాన నిర్మించబడుతున్న మరో చిత్రం సాహిణీ (“అమరసందేశం”, “పెంకిపెళ్లాం”) ప్రొడక్షన్స్‌వారి “చిదంబర రహస్యం”. అంజలి, రామారావు, రంగారావు, రేలంగి ప్రభృతులు పాల్గొంటున్నారు.

“అప్పుచేసి పప్పుకూడు”

విజయవారి కొత్త చిత్రం “అప్పుచేసి పప్పుకూడు” అప్పుడే రెండు రీళ్లు తయారైంది. ఇందులో ఎస్. వి. రంగారావు మళ్లీ, “పెళ్లిచేసి చూడు” “మిస్సమ్మ” చిత్రాలను మించాడనిపించేటంతటి మంచి భూమికను నిర్వహిస్తున్నాడు. నాయికానాయకులు సావిత్రి, రామారావు. దర్శకుడు ఎల్. వి. ప్రసాద్. సంగీతదర్శకుడు సాలూరి రాజేశ్వరరావు. కథ, రచనా సదాశివబ్రహ్మం, చక్రపాణి.

దర్శకుడు ప్రసాద్ మొన్న పదవ తేదీన బొంబాయినుండి వచ్చారు. ఈ నెలాఖరు వరకూ ఇక్కడి పని కొనసాగించి, తిరిగి బొంబాయి వెళ్తారు.

శతదినోత్సవాలు జరుపుకున్న “ఇలవేలుపు” చిత్రాన్ని ప్రసాద్ హిందీలో “శారద” పేరిట పునర్నిర్మిస్తున్న విషయం పాఠకులకు విదితమే. అందులో రాజ్‌కపూర్, మీనాకుమారి తొలిసారిగా కలసి నటిస్తున్నారు. సంగీత దర్శకుడు సి. రామచంద్ర.



(ఒకటి నకిలీ)

666

అపురూపమైనది' అని చెప్పక మురిసిపోతగ్గ చిత్రంఇది" అన్నా డొక చలనచిత్రకారుడు "ముసాఫిర్" అనే హిందీ చిత్రం చూచి.


ఆ చిత్రం చూచినవారికీ, ఈ మాట విచిత్రంగా, ఏమంత పెద్ద అతిశయోక్తిగా కనిపించదు. బొంబాయినుండి కూడా అప్పుడప్పుడు మంచి చిత్రాలు వస్తాయన్న లోకోక్తి నిజమేననిపిస్తుంది. ఇంతకుముందు ఈ పద్ధతిలో ఈ శిల్పంతో మలచిన చిత్రాలు రాలేదు కాబట్టి "అపూర్వం" అని కూడా అనిపిస్తుంది.

ముత్యాలవంటి మూడుకథలను ఇందులో మెచ్చతగ్గ చాకచక్యంలో కలిపారు. ఎటొచ్చి మూడోది నకిలీ ముత్యం. అది పక్కన ఉండడంవల్లనే మిగతా రెండింటి విలువ మరింత కొట్టొచ్చినట్టు కనబడింది. ఆ కథలలోని సౌందర్యం అక్షరాలా మనోహరంగా భాసించింది. దర్శక నిర్మాత (ఫిలింగ్రూప్) హృషీకేశ్ ముఖర్జీ అందమైన ఆ కథలు రెండింటినీ (మొదటి రెండూ). అంత మనోహరంగా చలనచిత్రకళకి చెప్పకోతగ్గ అర్థనిర్వచనం'. అనిపించేటంత చక్కగా, రూపొందించారు అంత మంచిపని చేసినందుకు "పాపపరిహారార్థం" అన్నట్టుగా మూడోకథని(అద్రేప్రధానమైనది) వాటికి జోడించారనిపిస్తుంది. ఈ "ఘనత" దర్శకుడు పూర్తిగా స్వీకరించాలా అందులో పాల్గొన్న ప్రముఖనటుడికి భాగం ఇవ్వాలా అన్నది వాళ్లు తేల్చుకోవలసిన సమస్య.

మూడింటికీ కథాస్థలం ఒకటే—ఒక చిన్న అద్దెకొంప. కష్టాల కడలినుండి సుఖతీరాలకు వెళ్లే దారిన పోయే వారికది మజిలీ.

మూఢ విశ్వాసం అంటే అనవచ్చు. కాని కారణం ఏమైనా పుట్టెడు కష్టాలతో ఆ యింటికి వచ్చిన కుటుంబాలు ఇట్టే గట్టెక్కి ఆనందంగా మరో యింటికి వెళ్లాయి...కవిత్వపు పరిభాషలో చెప్పకోవాలంటే నిరాశాభరిత హృదయాలలో ఆశాజ్యోతి ఉదయించి దుఃఖతిమిరాన్ని పటాపంచలుచేసి వేస్తుంది. జీవితం బాగుందన్న సంతోషం, బాగుంటుందన్న ఉత్సాహం, ఉండాలన్న ప్రగాఢ ఆశాభావం కలుగుతాయి. ఉసూరున వచ్చిన వాళ్ళు ఝూంమని నవ్వుతూ పేలుతూ వెళ్లారు.

మొదటికథలో బంతిపూల రథమారే



1957లో ఉత్తమ చిత్రాలకు మే 28వ ఢిల్లీలో బహుమతి ప్రదానం జరిగింది. ఆ సందర్భంలో రాష్ట్రపతి కళాకారు లందరికీ విందు చేశారు. కేంద్రసమాచార మంత్రి డా॥ బి. వి. కేస్కర్ తో ఇష్టాగోష్ఠి నెరపుతున్న తెలుగు కళాకారులు: శ్రీమతి జానకి, శ్రీ సుమ్మడి వెంకటేశ్వరరావు, (చలనచిత్ర పరిశ్రమ ప్రముఖుడు ఎ. రామయ్య; డా॥ కేస్కర్, ఆయన ఎదురుగా శ్రీ ఎస్. బాలచందర్ ('ఏదినిజం?' దర్శకుడు), నిర్మాత శ్రీ ఘంటసాల కృష్ణమూర్తి.

నిండుగా, కాంతివంతంగా ఉన్న ఓ అమ్మడినీ, ఆమెను మనసిచ్చి పుచ్చుకున్న ప్రాణేశ్వరుడూ ఆ యింట అద్దెకు దిగుతారు. అతగాడు పుచ్చుకోనివల్లా పెళ్ళికి వాళ్ళ నాన్నగారి అనుమతి ఒక్కటే. ఆయన ఓ పద్దాన పెళ్ళి మంజూరు చెయ్యకున్న నమ్మకంకొద్దీ, ఈ అమ్మాయినే పెళ్ళాడా లన్న పట్టుదలకొద్దీ అతగాడు, ఎవరికీ చెప్ప కుండా ఆమెను తీసుకుని బస్తీ వచ్చాడు. కీడెంచి మేలెంచాలని, ఆ అబ్బాయి ఓపురో హితుణ్ణి తీసుకువచ్చి, బాజా భజంత్రీలు లేకపోయినా, అగ్ని సాక్షిగా, శాస్త్రోక్త ముగా ఆమె మెడలో పుస్తెకట్టేసి ఆ వైనం తండ్రికిరాస్తాడు—ఇంక వైనా వచ్చి ఆశీర్వ దించమని.

తండ్రి మండిపడి జవాబు రాయకుండా చక్కా వస్తాడు పుత్రుణ్ణి లాంగతీయా లన్న పట్టుదలతో. ఆయన భార్యకూడా వస్తుంది. కోడల్ని ఇంటికి తీసుకెళ్ళాలన్న సంకల్పం, ఆవిడకూడా వస్తుంది. భార్యా భర్తలూ, భిన్న సంకల్పాలూ కలసి ఆ యింటికి వచ్చి తలుపుతట్టిన వేళ, అవృద్ధుల్ని ముగ్ధుల్ని చేసేటంత తీయనిపాట వినబడు తుంది. (సంగీత దర్శకుడు సలీల్ చౌదరి ఆ పాట కట్టాడు. లతామంగేష్కర్ పాడింది) కొద్దినిముషాల తరవాత గృహలక్ష్మి వచ్చి తలుపుతీసి ఎదురుగుండా ఉన్న పార్వతీ పరమేశ్వరుల్ని చూచి, ఇంటాయనా, ఆయన భార్యా పలకరించి అద్దె పుచ్చుకు వెళ్ళడానికి వచ్చారనుకుంటుంది. భర్త బజారు వెళ్ళాడని చెప్పి, లోపల కూర్చోబెట్టి మర్యాద చేస్తుంది. ఆ రోజునే తను గృహలక్ష్మిగా తన యింట వంట మొదలుపెట్టినందువల్ల వచ్చిన అతిథులిద్దరినీ భోజనానికుండమం టుంది. మామగారు మండిపడబోతాడు గాని, కలకంఠి కంట కన్నీరొలకడం చూచి చల్లారి పోతాడు. ఇంకాసేపు అయేసరికి, ఆమె వినయం వందనం, రూపురేఖా, తీరుతెన్నూ చూసి సంతోషపడతాడు. ఆమె పెట్టిన కమ్మని వంటకాలు తిని సుష్టైపోతాడు.

ఇంత మంచి కోడలు ఎంత పుణ్యంచేస్తే దొరుకుతుందన్న భావంతో అతని మనసు నిండిపోతుంది.

ఇంకో నిముషం తరవాత, పుత్రుడు బజారునించి వచ్చి, వంటింట్లో సాక్షాత్తు తండ్రి ఉండటం చూచి గుండె గుభేలుమని కొయ్యబారిపోతాడు.

అతన్ని చూడగానే తండ్రి గట్టిగా చివాట్లేస్తాడు. అయితే, అవి, అంతకు ముందు ఆయన సంకల్పించిన ప్రకారం, కొడుకు ఈ పిల్లని పెళ్ళాడినందుకు కాదు; ఇంతచక్కని కోడల్ని, ఇంటికి మా లక్ష్మిని తీసుకువచ్చి, ఇలాటి పాడు కొం



విషాదగాథ,
వింటే బాధ.

పలో చాప గుడ్డా మంచం ముక్కా, లేకుండా, చెంబూ తప్పెలా లేకుండా, నాకర్లూ చాకర్లూ లేకుండా ఇలాఉంచి కష్టపెడతావా గాడిదా అని కేకలేస్తాడు.

అంతా ఆనందంగా స్వగృహానికి వెళ్తారు. పెద్ద సంఘటనలూ, సంఘర్షణలూ, కృత్రిమ మైన పతాక సన్నివేశాలూ, వాటితోక సన్ని వేశాలూ లేని ఈకథని, మరపురాని మధుర ఘట్టమనిపించేరీతిన దర్శకుడు చిత్రించాడు. కోడలుగా సుచిత్రాసేన్, కుమారుడుగా శేఖర్, అతనితలితండ్రులుగా దుర్గాఖోటే, నజీర్ హుసేన్, కథకూ, దాన్ని చిత్రించిన శిల్పానికీతగ స్థాయిలో నటించారు.

రెండో కథలో పదికాలాలపాటు జ్ఞాపకం ఉండే తరహా నిశిత విమర్శ ఉంది. అందరికీ తెలిసిన నిరుద్యోగ సమస్య స్వరూపాన్ని, అది చెప్పగల (ఇందులో చెప్ప లేదు.) విషాదగాథల రూపాన్ని లీలగా చూపించారు.

ఇందులో తండ్రిగా నజీర్ హుసేన్, కోడలుగా నిరూపారాయ్, చిన్న కుమారుడుగా కిశోర్ కుమార్ నటించారు. కిశోర్‌కుమార్ నటన చాలామందికి 'అతి'గా కనిపిస్తుంది కాని, ఒక్కక్షణం ఆలోచిస్తే అలా అనిపించదు.

పై రెండు కథలలోనూ శిల్పం చూస్తే, కథకచక్రవర్తి ఓ. (ఆరిన్) హెన్రీ జ్ఞాపకం వస్తాడు.

మూడో కథని చూశాకమటుకు, "లాస్ట్ లీఫ్" అనే పేరిట నేను రాసిన కథకీ దీనికీ పోలిక లేవు" అని చెబుతాడనిపి స్తుంది.

ఇందులో దిలీప్‌కుమార్, ఉషాకిరణ్, డెయిసీఇరానీ నటించారు.

అసలు ఇది కథ కాదు; తెరల వెనకనించీ, కిటికీ కటకటాల అవతలనించీ దిగులుగా చూస్తూ దిలీప్ కుమార్ ప్రదర్శింప ప్రయ త్నించే '[illegible] వ్యథ.'

మొత్తంమీద దిలీప్‌కుమార్, అతని నటన, వేషభాషలూ, ఇది చిత్రించిన విధమూ, మూఢ గా మనకి బోధపడని ఊహలేమో తొలు తున్నాయి అనిపిస్తుంది. ఉంటే గింటే, కూడా ఊహలు మంచివే కాని, మనవి కాదనికూడా అనిపిస్తుంది. కాగా ఈ చిత్రం పొడుగునా విలక్షణమైన వయొలిన్ సంగీతం వినిపిస్తుంది. సంగీతం, భాషా జాతిభేదాలకు అతీతమైతే కావచ్చుగాని, 'మన' కథ చెప్ప కుంటున్నపుడు ఇంగ్లీషులో బాధపడడం, మరోభాషలో కొప్పడడం ఏమంత అఖం డంగా రాణించదు. మన ఇంట్లో ఎలా ఉన్నా ఫరవాలేదు కాని, కళ, పేరిట 'పబ్లికున' అలాటిపనిచేస్తే అది ఘనత అని పించుకోదు.

ఇందులో భగ్న ప్రేమికుడి హృదయ బాధని సంగీతంలో కి తర్జుమా చేసిన సలీల్ చౌదరి, సింఫనీనా బెవన్స్ దగ్గిర్నించి, (రాక్ అండ్ రోల్ మినహా) రకరకాల ట్యూన్లు ఎరువు పట్టుకొచ్చి, వాటిని హిందుస్థానీ రాగాల్లో మిళాయించేశాడు. ఎదటి మనిషి హృదయాన్ని కదలించవలసిన ఘట్టాలలో, ఆ హృదయానికి సన్నిహిత మైన సంప్రదాయం సంగతి, తరతరాలుగా వంటబట్టిన దేశీయస్వరార్ణవం సంగతి గుర్తుం చుకొని వ్యవహరిస్తే లక్ష్యం సిద్ధిస్తుంది. లేకపోతే, ఆశించిన ఫలితం లభించడానికి బదులు, ఆ ప్రయత్నం యావత్తు క్షణంలో సగంలో హాస్యాస్పదం అయిపోయే ప్రమాదం ఉంది.

దీనికి తోడు దిలీప్‌కుమార్, విలక్షణమైన తరహాలో ప్రవేశించడం, ఎవరో తనకి అన్యాయం చేశారన్నట్లు (కథ ప్రకారం అతనే నాయకికి అన్యాయం చేశాడు) లోకాన్ని ఒక తరహాలో చూడడం, కట కటాల వెనకనించి తప్ప కనబడకపోవడం,

మూడు ముత్యాలు

మాటలు అస్పష్టంగా తప్ప అనకపోవడం మొదలైనవన్నీ చూస్తే "దళివాళీ ఆర్సన్ వెల్స్" బిరుదు గడించాలన్న ఊహ ఉన్నట్లనిపిస్తుంది. (అది ఘనత అయినట్లు) ఈ ఎరువు శిల్పానికి, బరువు మాటలు జోడించడంతో ఈ పద్ధతిలో అర్థం సామాన్యులకు బోధపడదనిపిస్తుంది.

"నా నవికతను" పోషించాలన్న ప్రయత్నం దిలీప్ కుమార్ నటనలో ఆద్యంతం కనబడుతుంది.

దానికి పొసగని విధంగా, ధ్వనిగర్భితమైన సంభాషణలు—పుస్తకాల్లో రాసుకు చదువుకునేవి—అతడు వల్లిస్తూంటే, ఆ నటనకూ ఈ భావకూ పొసగక, ఫలితం కృత్రిమంగా తయారైంది.

"ముసాఫిర్" చిత్రంలోని ఈ మూడవ కథలో పక్షపాతంవల్ల కాళ్లు పడిపోయిన ఒక చిన్న పిల్లవాడికి, ఆ శక్తి రావడం ముఖ్యాంశం.

ఈ చిత్రం ద్వారా ఇవ్వదలచిన సందేశాన్ని ఈ కథ ద్వారానే దర్శకుడు బట్వాడా చేయ ప్రయత్నించారు:

కిటికీ పక్కనున్న చెట్టుకి పువ్వులుపూయగానే, నడక వచ్చేస్తుంది అని దిలీప్ కుమార్ ఆపిల్లవాడిని నమ్మిస్తాడు. ఆప్రకారం ఓరోజు పొద్దున్నే అతడు లేచేసరికి చెట్టుకి పువ్వులుంటాయి. వెంటనే ఆ కుర్రవాడు లేచి నడిచేస్తాడు. (ఇది సినిమా సైకాలజిస్టుల చికిత్స).

దీనికి ఆధారం భూతం అయిన ఓ. హెన్రీ కథ "లాస్ట్‌లీఫ్"లో సంగతి ఇందుకు భిన్నమైనది. అందులో అమ్మాయి, పెరట్లో చెట్టునించి రోజూ రాలిపోయే ఆకులు చూస్తూ, అవన్నీ రాలిపోయేసరికి తన ప్రాణాలూ పోతాయన్న దురభిప్రాయంతో, పిచ్చి నమ్మకంతో దిగులు పడుతుంది. ఆసంగతి తెలిసిన చిత్రకారుడు రాత్రిపూట చెట్టుపక్క గోడమీద ఆకు బొమ్మ చిత్రిస్తాడు. మర్నాడు ఉదయానికి చెట్టుమీది ఆఖరి ఆకు నిజంగా రాలిపోయినా, గదిలోంచి చూచిన అమ్మాయికి మటుకు గోడమీది బొమ్మ, ఆకురాలలేదన్న అభిప్రాయం, తద్వారా ధైర్యం,ఆశాభావం కలిగిస్తుంది. ఆమె కోలుకుంటుంది.

నిజంగా అటువంటి ఏర్పాటు లేకపోతే ఆ అమ్మాయి ప్రాణాలు పోవడం ఖరారని ఆ కథను అర్థంచేసుకున్న వారెవరూ అనరు; కానిదాన్ని తిరగేసి, ఈకథలో పై విధంగా వాడుకున్న వారన్నారు. లేదా ఒకటే: ఆ ఊహ మంచిదైనా మనదికాదు; ఈ ఊహ "మనది" అయినా మంచిదికాదు.

"ముసాఫిర్ చిత్రాన్ని మే 2న మద్రాస్ అశోక్ టాకీస్‌లో పత్రికలవారికి చూపించారు.



సినిమా సిబ్బంది

(49-వ పేజీ తరువాయి)

పాటుగానే పనివేళలు, సెలవులు మొదలైన వాటికి సంబంధించిన విషయాలు కూడా ఆలోచించి నిర్ణయాలు చేయడం వాంఛనీయం. ఈ పరిశ్రమ స్వభావాన్ని బట్టి, దీనికి సంబంధించిన పద్ధతులు కూడా, మామూలు పరిశ్రమల తరహాకు భిన్నంగా ఉండవచ్చును. బొంబాయి సంగతి ఎలా ఉన్నా, మద్రాసులో మటుకు రాత్రివేళల కూడా చిత్ర నిర్మాణం సాగడం, అనేక కారణాలవల్ల తప్పని సరిగానే ఉంటోంది. ఉన్న రద్దీవల్ల, కొన్ని శాఖలపనివారు, కొన్ని విధాల ఇబ్బందులకు గురిఅవుతున్నారు.

అవసరమైన సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్న ఈ సమయంలోనే, ఈ ఇబ్బందులను తొలగించడానికి కూడా ఫిలిం ఫెడరేషన్‌వారు మార్గాలు ఆలోచించడం వాంఛనీయం.

* * *

మే 3 వ తేదీన మద్రాసు కాసినో థియేటర్ లో ఫిలింస్ డివిజన్ వారి డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శనం ఒకటి జరిగింది. మద్రాసు ముఖ్య మంత్రి శ్రీ కె. కామరాజ్ అధ్యక్షత వహించారు. రాష్ట్రమంత్రులూ, శాసనసభ్యులూ, అధికార ప్రముఖులూ హాజరయ్యారు.

రెండు గంటలసేపు జరిగిన ఈ ప్రదర్శనంలో మొత్తం ఎనిమిది చిత్రాలు చూపించారు. దివంగత భవానీదాసు నిర్మాణ కృషి చిత్రించే "భూమి—నీరు", హరిజనోద్ధరణ కార్యక్రమం పై తీసిన చిత్రం ఒకటి, మైసూరు అడవులలో ఏనుగుల వేటను చూపే "ఆపరేషన్ ఖెడా", తమిళ దేశంలో శిల్ప వైభవాన్ని చిత్రించిన "తంజావూరు", "నాయక రాజులనాటి మధుర", మొదలైన ఈ చిత్రాలు అన్నీ ఇతఃపూర్వం విడుదల అయినవే. అన్నిటినీ ఒకేసారి చూస్తే డాక్యుమెంటరీ చిత్రనిర్మాణ కళలో మన దేశం మంచి అభివృద్ధి సాధించిందన్న సంతృప్తి, సంతోషం కలుగుతాయి. ★

(11-వ పేజీ తరువాయి)

బయలుదేరి వెళ్ళిపోయే వేళ సమీపించిందనీ ఇక ఆ మహాపురుషుడు తమ నగరంలో ఒక్క క్షణమైనా నిలవడనీ ఆయన కిక తమ మీద దయతప్పిందనీ అందరు భయపడ్డారు!

అంతలో సుప్రియ తన చిన్ని జోలె ఆ కరుణామూర్తి ముందుంచి జాలితొణికిన లాటే గద్గదస్వరంతో విన్నవించింది:

"మహాప్రభూ! మీలాంటి అన్నార్తులందరినీ ఇలాగ వదలి వెళ్లిపోవడం తమకు ధర్మం కాదు! ఒక్క క్షణం ఆగండి!

"ఇక్కడ కూర్చున్న వారందరు ఇంతో అంతో ఉన్నవారే! నాకొక్క తైకుమాత్రం ఏమీ లేదు! కాని ఈ చిన్న జోలె, ఈపని వాళ్లు చల్లగా ఉంటే నేనీ అన్నం లేనివారి నందరినీ ఎన్నాళ్లయినా పోషించగలను!"

కొందరామె మాటలు విని నిర్ఘాంతపోయారు! మరికొందరామెకు మతిభ్రమణమే కలిగిందని అనుకొన్నారు. అంతలో సుప్రియ మళ్ళీ విన్నవించింది.

"మీ దయ ఉంటే వీళ్లందరి ధాన్యాగారాలలోని ధాన్యము నాదన్నమాటే! నేను జోలె చేతబుచ్చుకుని బయలుదేరితే నాకందరు తలో దోసెడు బియ్యం పెట్టకపోరని గట్టి ధైర్యమే ఉంది. మీ చల్లని చూపు కొంచెం నామీద పడితే నేనెంతమందినయినా ఎన్నాళ్ళయినా పోషించగలను! మామీద తమకెంత దయకలిగితే ఈ కరువు కాటకాలోకలెక్క!"

కరుణార్ద్రమయిన సుప్రియ అమృతవాణి విన్న సదస్యులందరి శిరస్సులు ఒక్కమారుగా కిందికి వంగిపోయాయి.

ఆనందాశ్చర్య విస్ఫారితమైన గౌతమముని దృష్టి లీలగా సుప్రియమీదికి ప్రసరించింది.

"తల్లీ! నీ వింతటి భాగ్యశాలినివని అనుకోలేదు సుమా! నీ వంటివారొక్కరుంటే చాలు! ఈ శ్రావస్తి కేమిలోటు?

"రా! నేనుకూడా నీవెంట వస్తున్నాను! రా!"

గౌతమబుద్ధుడు లేచి నిలుచుని ఎంతో ఆప్యాయంగా ఆమె శిరస్సు నిమిరాడు. నగరవాసు లాక్షణంనించీ తమ ఇళ్ళలో దాచుకొన్న ధాన్యరాసులన్నీ సుప్రియ కెదురుగా కుప్పలుగా పోశారు.

ఆనాటి శ్రావస్తీ నగరంలోను, నగర పరిసరాలలోను ముందుగా శాక్యసింహుని అపార కరుణామృత వృష్టి కురిసింది.

ఆ పైన తొలకరి నీలమేఘా లొక్కుమ్మడిగా కుంభవృష్టి కురిపించాయి! ★

మారిసలోకం

[34 వ పేజీ తరువాయి]

తున్నాడు. వెనకటి స్నేహితులలో కొంతమందిని మళ్ళీ గుర్తుపట్టాడు. కాని, వాళ్ళలో కాలం చాలా మార్పులు తెచ్చింది. అందువల్ల అంతకన్న కొత్తతరంవాళ్ళే మేలని కొందరు కొత్తస్నేహితుల్ని సంపాదించాడు. ఈముఠాకంతటికీ రిప్ గురువు, మార్గదర్శకుడు.

ఇంటిదగ్గర చేసేందుకు పని ఏమీ లేకపోవడం వల్లను, సోమరితనం దోషం కాని సుఖమయిన వయస్సు పైబడినందువల్లను, ఈతడవ నిశ్చింతగా, మళ్ళీ కొత్త సత్రవు అరుగుమీద చేరాడు. ఆ గ్రామస్థులంతా రిప్‌ని ఆ గ్రామ పితామహుల్లో ఒకడుగా గౌరవిస్తున్నారు. యుద్ధానికి పూర్వపు రోజుల్లో సంగతులు వినడానికి పనీపాట్లూ లేనివాళ్లంతా ఆయనచుట్టూ చేరేవాళ్లు. రిప్ తన నిద్రాయుగంలో జరిగిన విచిత్ర సంఘటనలన్నీ క్రమంగా విని గ్రహించి, ఆనాటి మానవులలో ఒకడుగా చెలామణీ అవడానికి అవసరమైన పరిజ్ఞానం రిప్‌కి అటుతరువాత కొంతకాలానికిగాని అలవడలేదు. కొద్దిపాటి విప్లవంగా ప్రారంభమైన ఆయుద్ధం క్రమంగా ఎలా పెద్దదయినదీ, దాని ఫలితంగా దేశానికి పాత ఇంగ్లండు దేశీయుల పరిపాలన ఎలా తప్పిపోయిందీ, తాను వెనకటిలాగ జార్జి చక్రవర్తి ప్రజలలో ఒకడు కాదనీ, అమెరికా సంయుక్తరాష్ట్ర స్వతంత్ర పౌరుడుగా మారినసంగతీ క్రమంగా అన్నీ గ్రహించాడు. పాపం రిప్ రాజకీయవేత్త కాదు. అందువల్ల రాజ్యాలు, సామ్రాజ్యాలు తారుమారైనా అతనిలో వచ్చిన మార్పేమీ లేదు. అయితే, అధికార దౌర్జన్యాన్ని మాత్రం అతడు సహించలేడు. స్వగృహములో అధికార దౌర్జన్యం అంటే ఆయనకు మరీ గిట్టదు. అదృష్టవశాత్తు ఆకాలం గతించిపోయింది. పులిమేకల సంసారపు అగచాట్లు తప్పిపోయి ఇప్పుడు గృహిణీ ప్రళయతాండవభయం లేకుండా స్వేచ్ఛగా, స్వతంత్ర పౌరుడుగా బ్రతుకుతున్నాడు. ఆమె పేరు విన్నప్పుడు మాత్రం ఇప్పటికీ కొంచెం ఉలిక్కిపడి బుజాలు కుంచించుకుని, తలఊపి కొంతసేపు అలాగే పైకిచూస్తూ ఉండిపోతాడు; మరి అది తన విధిని తలచుకొని విచారపడడమో, జీవితంలో తనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అలవడినందుకు ఆనందించడమో తెలియదు.

డూలిటిల్ హోటలు దగ్గిరికివచ్చిన కొత్తవాళ్లందరికీ తన కథ మొదటినుంచీ పూసగుచ్చినట్టు చెప్పేవాడు. మొదట్లో కొత్తగా కథ చెప్పినప్పుడల్లా కొద్దికొద్ది మార్పులు ఉండేవి. చిరకాలం నిద్రపోయి లేచిన కొత్తలు అవడమే బహుశః ఆ మైమరపుకి కారణం అయివుండాలి. ఆవిధంగా ఆకథ క్రమంగా రూపొంది, చివరకు ఇప్పుడు మనం చెప్పుకుంటూన్న రూపంలో స్థిరపడిపోయింది. ఆ చుట్టుప్రక్కల ఆబాలగోపాలానికీ ఈకథ కంఠస్థంఅయిపోయింది. ఇదంతా వాస్తవంగా జరిగిందా అనీ, రిప్‌కి బహుశ, మతిభ్రమణం గలిగి ఉండవచ్చుననీ, అదే బహుశః రిప్ వెర్రిబాగులవాడులాగ తిరుగుతూ ఉండడానికి కారణం కావచ్చుననీ భావించే సంశయాత్ములుకూడా కొందరు లేకపోలేదు. ప్రాచీనపు డచ్ వలసదారులుమాత్రం ఈ కథంతా పూర్తిగా విశ్వసించేవారు. ఇప్పటికీ వారు ఎప్పుడు ఉరుము వినిపించినా, కాట్‌స్కిల్ పర్వతాల్లో హెండ్రిక్ హడ్సనూ, అతని పరివారం 'నైన్‌పిన్స్' బంతి ఆడుతున్నారని చెప్పుకుంటూ ఉంటారు. ఆ ప్రాంతంలోని గయ్యాళి భార్యలతో బాధపడే భర్తలంతా మనస్సుకి మరీ కష్టం తోచినప్పుడు రిప్‌వాన్ వింకల్ తాగిన డచ్ సారా గ్లాసెడుదొరికితే బాగుండును అనుకుంటూండటం పరిపాటి అయింది.

(వాషింగ్టన్ ఇర్వింగ్ రచనకు అనుసరణ) ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము

1893 నుంచి లక్షలాది ప్రజలు అమృతాంజనం వాడి, ఎంత అమోఘమైన శక్తి కలదో తెలుసుకొనుచున్నారు. అమృతాంజనంలో వాడే ఔషధాలన్నీ అతి శీఘ్రంగా బాధను పశమింప చేయుటయేగాక చాలా హాయిని కూడా కలిగిస్తాయి. హాని కలిగించే పదార్థాలేమీ లేవు కూడా. దగ్గు, జలుబు మొదలైనవి కూడా శీఘ్రంగా ఉపశమిస్తవి. అమృతాంజనం దగ్గర ఉంటే మీ రెటువంటి బాధనైనా జయించవచ్చు!

